ప్రజాశక్తి

Vol. 1, no. 29

(Dec. 30, 1942)

బెజవాడ, 1942

Prajāśakti

Vol. 1, no. 29

(Dec. 30, 1942)

Bejavāḍa, 1942

Record no. 683

10 పేజీలు : 0-1-6

PRAJA SAKTI

Regd. No. M. 4486.

సంపాదక వర్గం :
మద్దుకూరి చంద్రశేఖరరావు
(సంపాదకుడు)
కంభంపాటి సత్యనారాయణ
పుచ్చలపల్లి సుందరయ్య
తుమ్మల వెంకటరామయ్య
చలసాని వాసుదేవరావు

ప్రజాశక్తి

అంతర్జాతీయ పార్టీశాఖ
భారత కమ్యూనిస్టుపార్టీ
ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 1 | బుధవారం 30-12-42 బెజవాడ | సంచిక 29

మన రాజకీయాలు

★ జపాన్ బాంబుల ఉద్దేశం ఏమిటి ?

కామ్రేడ్
కంభంపాటి సత్యనారాయణ

జపాన్ బాంబులు వరుసగా నాలుగు రాత్రులు కలకత్తా ప్రజల రక్తాన్ని త్రాగాయి. 28 వ తేదీ ఉదయం కలకత్తామీద, తూర్పు బెంగాల్‌లో ఒక ప్రదేశంమీద, మళ్ళీ బాంబులు వేయబడ్డాయి. బాంబులలో అనేక రకాలున్నాయి. కాని కేవలం ప్రజల ప్రాణాలకు నష్టం కలిగించే "అంటీ పెర్సనల్" బాంబులు మాత్రమే కలకత్తా దాడులలో ప్రయోగించబడ్డాయి. నిరాయుధులైన సామాన్యప్రజలపై వీటిని ఉపయోగించి, వారి మనోధైర్యాన్ని నాశనంచేస్తే, సులభంగా వారందరు భీతిచెంది, లొంగిపోతారనే ఉద్దేశంతోనే యీ దాడులు చేయబడుతున్నాయి. 'జపాన్ బ్రిటిష్ వారికే శత్రువు; భారతీయులకుకాదు. బ్రిటిష్ మిలిటరీ కేంద్రాలపై మాత్రమే జపాన్ బాంబులు పడతాయి; భారతీయులపై పడవు', అంటూ ప్రచారం సాగిస్తూవచ్చిన పంచమాంగదళం వారు యిప్పుడు ప్లేటు మారుస్తున్నారు. బ్రిటిష్‌వారు దాడులు చేస్తే, జపాన్ విమానాలు ఊరుకుంటాయా ? అని ఆ పెద్దమనుష్యులే యిప్పుడు వాదిస్తున్నారు. కాని, మొదట పెరల్ హార్బర్‌పై విరుచుకుపడి, కయ్యానికి కాలు దువ్విన వాడెవడు ? బ్రిటన్- అమెరికాలపై యుద్ధం ప్రకటించినది యెవరు ? మలయా- సింగపూర్‌లను గుటకాయస్వాహా చేసిన పుణ్యాత్ముడెవడు ? బర్మాను కాజేసిన మహోపకారి యెవడు ? అని అడిగితే, ఈ దేశద్రోహులేమి జవాబు చెబుతారో ! అబద్ధాల పంచాంగానికి అరవై ఘడియలు త్యాజ్యమన్నాడు !

ప్రభుత్వ ప్రకటనలు

ఈ దాడుల్నిగురించి ప్రభుత్వ ప్రకటనలేవిధంగావున్నాయో చూదాం. వీటివల్ల నష్టం బహుస్వల్పమేననీ, మొదటి మూడు దాడులలో "యింతవరకు వచ్చిన రిపోర్టుల్నిబట్టి" 25 గురు మాత్రమే చచ్చిపోయారనీ, 100 మందికి తక్కువ గాయపడ్డారనీ, అధికార ప్రకటనలు తెలియజేస్తున్నాయి. ప్రజల మనోధైర్యం చెడకుండా, చక్కగా ఉన్నదట. ఎ. ఆర్. పి., సివిల్ డిఫెన్సు అధికారులు, అమోఘంగా తమ కర్తవ్యాలను నెరవేర్చారట. నగర రక్షణలు అభేద్యంగా వున్నాయట. బ్రిటిష్ ఫైటర్ విమానాలు, విమాన విధ్వంసక శతఘ్నులు, బహుచురుకుగా పనిచేశాయట. చైనా-రష్యా-బ్రిటన్ ప్రజలతో పోల్చుకొనగల మనోధైర్యాన్ని కలకత్తా పౌరులు ప్రదర్శించారని అజీజుల్‌హక్ (లండన్‌లో ఇండియా హైకమీషనర్) ప్రకటనలు గావిస్తున్నాడు. కాని, ఈ ప్రకటనలన్నీ పూర్తిగా యదార్థ పరిస్థితుల్ని తెలియజేయవు. పత్రికలలో వచ్చిన కొన్ని వివరాలవల్ల కొన్ని సంగతులు బోధపడతాయి. "దురదృష్టవశాత్తు, గోరంతలు కొండంతలుగాచేసి చెప్పుకునే లక్షణం కలకత్తాలో కనపడుతూంది. ఇది సహజం. మొత్తంమీద ప్రజల మనోధైర్యం చక్కగానే వుంది." అని సైనికాధికారుల ప్రకటనలో వుంది. నగరంలో పాకీపని వారి సంఖ్య చాలదు కాబట్టి యువకులందరూ ముందుకువచ్చి, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచవలసిందని కలకత్తా మేయరు విజ్ఞప్తిగావించాడు. రైల్వే టిక్కెట్ల అమ్మకానికి పరిమితి యేర్పరచబడింది. ఈ వివరాల్నిబట్టి చూస్తే, కలకత్తా పౌరుల మనోధైర్యం చైనా- రష్యా ప్రజలతో పోల్చుకోవలసినంత లేదని స్పష్టంకాగలదు. ప్రజల సహకారం పొందని ప్రభుత్వం ఏవిధంగా ప్రజల్ని యుద్ధోన్ముఖులుగా చేయగలదు ? పంచమాంగదళానికి మాత్రం ఈ పరిస్థితులెంతో అనుకూలంగా వున్నాయి. ఊళ్ళు విడిచిపెట్టి పారిపోతే, జపాన్ బాంబులవల్ల ప్రమాదం ఉండదనీ, బ్రిటిషు వాళ్ళకే ప్రమాదం జరుగుతుందనీ, ఈ దేశద్రోహులు ప్రజలలో పిరికిమందు మరింత పోస్తున్నారు.

అడకత్తెరలో పోక

ఇక సామ్రాజ్యవాదులు అవలంబించే విధానం చూదామా అంటే, దేశంలో సామాన్య ప్రజలకు కావలసిన ఆహారపదార్థాలు సరిగా సప్లయిచేసే ప్లాను యేదీలేదు. "అన్నమో రామచంద్రా" అని దేశంఅంతా అట్టుడికినట్లుడికిపోతోంది. ఇండియాగవర్నమెంటు కార్యాలయంలో పనిచేసే 300మంది గుమాస్తాలుకలిసి, ప్రభుత్వసభ్యు వద్దకు రాయబారం వెళ్ళారంటే, పరిస్థితు లెంత విషమిస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. బాధ్యతగల ఇండియా ప్రభుత్వ సభ్యుడు, ఎన్. ఆర్. సర్కార్, అలహాబాద్‌లో ఉపన్యసిస్తూ ఇలా చెప్పాడు. "దొంగ వ్యాపారాన్ని నివారించుటకు కఠిన చర్య యేదీ ప్రభుత్వం తీసుకొనేస్థితిలో లేదు. రాష్ట్రప్రభుత్వాలు ఇందుకు అంగీకరించడం లేదు. కారణాలు రాజకీయమైనవి." చిల్లర కరువు కూడా బీదప్రజల్ని కాల్చుకుతింటూంది. పూనా, బెనారస్, బందరు మొదలైనచోట్ల సోదాలు జరిగి, చిల్లర స్వాధీనం చేసుకొనబడినా, అనేకచోట్ల యీ సమస్య తీవ్రరూపం దాలుస్తోంది. ఒకవైపు జపాన్ బాంబులు, మరొకవైపు ఆహారపదార్థాల కరువు! నేడు మనదేశీయుల స్థితి అడకత్తెరలో పోకవలె వుంది.

గొర్రెలకు తోడేలు కాపలా

బ్రిటిష్ సార్వభౌముడిచ్చిన క్రిస్టమస్ సందేశంలో బ్రిటిష్ సామ్రాజ్యంయొక్క ప్రాముఖ్యతను ప్రశంసిస్తూ, ధర్మాన్ని రక్షించుతూ యుద్ధంచేసే సైనికుల్ని స్తుతించాడు. స్మట్సు సేనాని ఒక అమెరికన్ పత్రికలో వ్యాసం వ్రాస్తూ, పాతబ్రిటిష్‌సామ్రాజ్యం 19 వ శతాబ్దాంతములోనే అంతరించినదనీ, యిపుడున్న బ్రిటిషుసామ్రాజ్యంలో మానవచరిత్రలో యెన్నడూలేనంతటి స్వేచ్ఛ విరాజిల్లుతోందనీ, వర్ణిండాడు. వలసదేశాలకూ, మాతృదేశానికీ, మధ్యనేడు గల పరిపాలనావిధానాన్ని మార్చడం మంచిదికాదని అతడు వ్రాశాడు. యుద్ధానంతరం సామ్రాజ్యాల పునర్నిర్మాణానికి రాజ్యాంగవేత్తలు కొత్తప్లానులువేస్తున్నారు. మ్యాండేటరీ పద్ధతికి బదులు రీజియనల్ కౌన్సిళ్ళ పద్ధతి వస్తుందనీ, వలసదేశాలపై పెత్తనం, లేదా ప్రయోజనం, వున్న ప్రతిరాజ్యానికి యీ కౌన్సిళ్ళలో సభ్యత్వం ఉంటుందనీ, వలసదేశాల ప్రజలకు విద్యాభివృద్ధి, వ్యవసాయం, ఇత్యాది విషయాలకు సంబంధించే సాంఘిక జీవనమంతా యీ కౌన్సిళ్ళ అజమాయిషీక్రింద వుంటాయనీ, లార్డ్ హెయిలీ అమెరికాలో ఉపన్యసించాడు. జీతం, బత్తెం లేకుండా తోడేలు గొర్రెలకు కాపలా వుంటానందంట ! అలావుంది, యీ రాజ్యాంగవేత్తల ధర్మపన్నాలన్నీ. తదనుగుణ్యంగానే, ఇండియాలో నిరంకుశ విధానం చెలరేగుతోంది. అహమ్మదాబాద్ నడియాద్, మొదలయినచోట్ల ప్రజలపై తుపాకులు కాలుస్తున్నారు. వండుకోవడానికి బియ్యం దొరక్క యేడుస్తూంటే వండుకునే కుండ-చుల్ల సాముదాయిక జరిమానాలకు లాక్కుంటున్నారు. ప్రభుత్వం వార్తాపత్రికలపై విధించిన కఠిన నిబంధనలకు నిరసనచూపుతూ, ఇక అధికార ప్రకటనలేవీ ప్రచురించ కూడదనీ, ఒకరోజున యావద్భారతదేశంలో వున్న పత్రికలు మూయబడాలనీ, అ.భా. పత్రికా సంపాదకుల సభ తీర్మానించిందంటే, ఆ నిబంధనలెంత కఠినమైనవో తెలుస్తుంది. సర్ జోగేంద్రసింగ్ (ఇండియాప్రభుత్వ సభ్యుడు) యిటీవల ట్రివాండ్రంలో ఉపన్యసిస్తూ, బూజుపట్టిపోయిన ఫెడరల్‌రాజ్యాంగాన్ని ఇండియాలో నేడు స్థాపించాలనీ, అప్పుడే వైస్రాయి "ఇండియాయొక్క ఐక్యత"కై గావించేకృషి సఫలమవుతుందనీ, చెప్పాడు. కేంద్ర ప్రభుత్వానికి సర్వాధికారాలు ఉంటూ, ఇండియా ఒక ఏకఖండంగా వున్నప్పుడే దేశం సరిగా పరిపాలించబడుతుందని సర్. సి. పి. ప్రకటించాడు. ఈవిధంగా, ప్రభుత్వజోహుకుం రాయుళ్ళంతా వైస్రాయి పాడుతున్న కొత్తపాటకు "తందాన-తాన" అంటున్నారు.

వెండెల్‌విల్కీ

కాని, సామ్రాజ్యవాద పద్ధతికి ప్రపంచంలో బలం క్రమంగా క్షీణిస్తోంది. "టైమ్సు" పత్రికలో (లండన్) వెండెల్‌విల్కీ యీవిధంగా వ్రాశాడు: "దూరప్రాచ్య, సమీపప్రాచ్య, మధ్యప్రాచ్య (తూర్పుదేశాల) ప్రజలతో మనంన్యాయమైనట్టి, సమానహోదా గలిగిట్టి, పరిష్కారం చేసుకున్నప్పుడే మనక్షేమం శాంతి, సౌభాగ్యం నిలుస్తాయి." మిత్రరాజ్యాలన్నింటి తరఫున ఒక విచారణసంఘం ఇండియాకు పంపబడాలనీ, ఆ సంఘం భారతదేశ వివిధపార్టీల నాయకులతో సంప్రతింపులు జరపాలనీ, బెర్ట్రాండ్ రస్సెల్ అను ప్రపంచ విఖ్యాత రచయిత వ్రాశాడు. వైస్రాయి వివిధ రాజకీయపార్టీలతో సంప్రతింపులు జరిపి, సమస్యాపరిష్కారం చేయవలసిందని నేషనల్ పీస్‌కౌన్సిల్ (జాతీయ శాంతిసంఘం, లండన్) సభ్యులుతంతినిచ్చారు. అమెరికాలో నీగ్రోపత్రికలన్నీ యీ విషయమై బ్రిటిషు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి.

ఐక్యతకై భారతీయులవాంఛ

ఒకవైపు జపాన్ బాంబులు, మరొకవైపు సామ్రాజ్యవాదుల మొండిపద్ధతులు, దేశాన్ని ఎదుర్కొంటున్న ప్రమాదాన్ని తెలియజేస్తూంటే, ఐక్యతకై భారతీయనాయకులవాంఛ నానాటికి బలపడుతోంది వైస్రాయియొక్క ఉపన్యాసం సామ్రాజ్యవాదులవైపు ఆశలు చాచుకొని కూర్చునే కొందరు ముస్లింలీగ్ నాయకులకళ్లు తెరిచింది. ఇండియాను శాశ్వతంగా విభజించియుంచుకోవాలను పన్నాగం అందులోవున్నదని, బొంబాయి రాష్ట్రీ ముస్లింలీగ్ తీవ్రంగా ఖండించింది. అఖిలభారత ముస్లింలీగ్ వర్కింగ్‌కమిటీలో సభ్యుడైన నజీముద్దీన్ కూడా వైస్రాయి ఉపన్యాసాన్ని ఖండిస్తూ, ఉభయపార్టీలమధ్య ఒడంబడిక అత్యవసరమని ఉపన్యసించాడు. వెంటనే జాతీయప్రభుత్వ నిర్మాణం, అందుకవసరమైన కాంగ్రెస్-ముస్లింలీగు ఒడంబడిక, అవసరమని రాజాజీ, డాక్టరు సుబ్బరాయన్, వంటి కాంగ్రెసు నాయకులు ప్రకటిస్తున్నారు. ఏ పార్టీకి చెందని సర్ విజయ (ఆంధ్రమహాసభాధ్యక్షుడు) చర్చిల్ ప్రధానికి తంతిపంపుతూ, కాంగ్రెసు నాయకుల్ని విడుదలచేసి ఈ ప్రతిష్టంభనను అంతమొందించాలని కోరాడు.

హిందూమహాసభ నాయకులు

అయితే, హిందూ మహాసభ నాయకులు కొందరు ప్రకటించే అభిప్రాయాలు జాతీయైక్యతకెంతో హానికరం. భారతదేశం అంతా ఏకఖండంగా వుండాలని వైస్రాయిపాడుతూన్న కొత్తపాట "ఆహా ! ఎంత బాగుంది !" అని హిందూ మహాసభాధ్యక్షుడైన సావర్కారు ప్రశంసించాడు. సకాలంలో ఇండియాయొక్క ఐక్యతను వైస్రాయి గుర్తించినందుకు వానిని మెచ్చుకుంటూ వరదరాజులు నాయుడు (తమిళనాడ్ హిందూమహాసభాధ్యక్షుడు) ప్రకటించాడు. అటు జిన్నా యిప్పుడైనా కార్యరంగంలో ప్రవేశించి ఒడంబడికకు పనిచేయకుండా, 'పాకిస్థాన్' మంత్రం జపిస్తూ సంతృప్తి పడుతున్నాడు. ఈ రెండు పంథాలు ఆత్మవినాశనానికి దారితీస్తాయి. సామ్రాజ్యవాదుల పెత్తనాన్ని బలపరుస్తాయి. ప్రజాసామాన్యమే ముందుకువచ్చి, కాంగ్రెసు-లీగు ఒడంబడికకై తీవ్రంగా ఆందోళన చేయవలసియుంది.

—జాతీయ ప్రభుత్వంకై
—జాతీయ రక్షణకై
—జాతీయైక్యత అవసరం.

ప్రజాశక్తి

30-12-42 బుధవారం

మద్రాస్, కార్మిక తగాదాల బిల్లు

ప్రభుత్వం యిదివరకే ఇండియా రక్షణచట్టం 82 (1 వ) సెక్షన్ క్రింద, యుద్ధకృషి కుంటుపడుతుంది కాబట్టి కార్మికులు సమ్మెచేయరాదని నిషేధించుతూ, ముఖ్య సప్లైలను అనువర్తింపజేసే శాసనాన్ని చేసింది. దీని ప్రకారం కార్మికులకు యజమానులనుండి ఎంత అన్యాయం జరిగినా, కార్మికుల న్యాయమైన హక్కులను ప్రభుత్వం, యజమానులు కూడా పెడచెవిని బెట్టినాసరే, పరిష్కారం కొరకు పిటీషను పెట్టుకోవాలేగాని, సమ్మె చేయరాదు. అనగా యుద్ధం జరుగుచున్నంతకాలం కార్మికులకున్న ఒకే ఒక ఆయుధమైన సమ్మెహక్కు ఆచరణలో నిషేధించబడింది.

మద్రాసు ప్రభుత్వంచే యీమధ్య ప్రకటించబడిన కార్మిక తగాదాల పరిష్కార బిల్లు, ఇప్పుడు ఇండియా రక్షణచట్టం 82 సెక్షనుక్రింద కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎల్లకాలం కొనసాగేటట్లు చేస్తుంది. అందుచే కార్మికులంతా యీ బిల్లు ప్రస్తుతరూపంలో శాసనం కాకుండా ఆందోళన చేయవలసివుంది. కార్మికుల న్యాయమైన సమ్మెహక్కును కాపాడుకొనవలసి వుంది. బిల్లులో యీ క్రింది సవరణలు చేయాలని ప్రభుత్వాన్ని ఒత్తిడిచేయాలి. అందుకొరకు కార్మికులందరూ సంపూర్ణ ఐకమత్యంతో కృషిచేయాలి.

(1) లేబరు కమీషనరును కార్మిక తగాదాలలో పరిష్కారకర్తగా నియమించరాదు. అతనికి, సమ్మెలు శాసనవిరుద్ధమని ప్రకటించే అధికార ముండరాదు.

(2) ఈ బిల్లు ప్రకారం, మొత్తం కార్మికులలో నూటికి 30 మంది సభ్యులుగా వున్న కార్మికసంఘాలకు మాత్రమే యజమానులు నోటీసు యివ్వాలని వుంది. కార్మికోద్యమం బాగా వృద్ధిపొందిన దేశాలలోసైతం నూటికి 30 మంది కార్మిక సంఘాలలో సభ్యులుగాలేరు. సంఘటిత కార్మికోద్యమం ప్రారంభదశలో వున్న భారత దేశంలో యీ షరతుపెట్టడం అన్యాయం. అందుచే నూటికి 15 మంది సభ్యులున్న కార్మికసంఘాలన్నిటిని యజమానులు గుర్తించాలనీ, వాటికి కార్మికుల తరపున ప్రాతినిధ్యం వహించడానికి అవకాశమివ్వాలనీ బిల్లులో మార్పుచేయాలి.

(3) ఈ దేశంలో యజమానులు కార్మికసంఘాలను గుర్తించకపోవడం పరిపాటి. కాబట్టి, నూటికి 15 మందిని సభ్యులుగా కలిగివున్న కార్మికసంఘాలను యజమానులు గుర్తించి తీరాలని బిల్లులో చేర్చాలి. అపుడే కార్మిక తగాదాల పరిష్కారం సులభసాధ్య మవుతుంది.

(4) రెండు పార్టీలచేతను అంగీకరించబడిన పరిష్కారాన్ని వెంటనే అమలుజరపాలి. వాటిని అమలుజరిపించుకోడానికి లా కోర్టులకు వెళ్ళాలసిన అవసరం వుండకూడదు.

(5) స్టాండింగ్ ఆర్డరులనుమార్చాలని కోరేయజమాని, 15 రోజుల నోటీసు యిచ్చేముందు, కార్మికసంఘాలతో సంప్రదించాలని నియమం వుండాలి.

(6) తగాదాపరిష్కారాన్ని కోరుతూ పిటీషన్ పెట్టేహక్కు 500 మంది పైగా కార్మికులు పనిచేసే సంస్థలకే వుంటుందని బిల్లులో చెప్పబడింది. పనిజేసే కార్మికుల సంఖ్యతో నిమిత్తంలేకుండా అన్నిసంస్థలకు యిట్టిహక్కు వుండాలి.

(7) పరిష్కారకోర్టుకు నియమించబడే అసెసర్లు ఆ కార్మికసంఘంచే అంగీకరించబడిన వారుగా వుండాలి. కార్మికసంఘం అవిశ్వాసం ప్రకటించిన వారిని తొలగించాలి.

(8) పరిష్కారకోర్టు నిర్ణయం కార్మికులు అంగీకరించి తీరాలని యీ బిల్లు 14, 15 సెక్షన్లలో చెప్పబడింది. ఇది కార్మికుల సమ్మెహక్కును రద్దుచేయడమే అవుతుంది. కోర్టునిర్ణయం న్యాయంగా లేనిచో, దానిని నిరాకరించడానికి కార్మికులకు స్వాతంత్ర్యం వుండాలి. అంతేగాక ప్రభుత్వ ప్రతినిధులు, నామినేటు చేయబడిన సభ్యులు మాత్రమే కల్గిన కోర్టుల నిర్ణయాన్ని కార్మికులు ఒప్పుకు తీరాలనడంలో అర్థంలేదు. ఏ నాగరికదేశంలోనూ కార్మికులు తమ హక్కును వదలుకోలేరు. ఈ హక్కును రద్దుచేయడం ఫాసిస్టు పద్ధతులను అనుకరించడమే అవుతుంది. అందుచే కోర్టునిర్ణయం తమ కిష్టంలేనిచో, నిరాకరించే హక్కు కార్మికులకు వుండితీరాలి.

(9) కోర్టు నిర్ణయాన్ని మార్చాలని కోరడానికి 1 సంవత్సరం గడువు, రాజీ పరిష్కారాన్ని మార్చడానికి 6 నెలలు గడువు వుండాలని 23 వ సెక్షనులో వుంది. రోజురోజు పరిస్థితులు ఎంతో మార్పుచెందుతూ, కార్మికుని జీవితవ్యయం ఉరకలెత్తుతూ మారుచున్న యుద్ధసంక్షోభంలో యీ గడువు పెట్టడం కార్మికులకు చాల ప్రమాదకరం. రోజురోజు జీవితావసరాల ఖరీదులు పెరుగుతూవుంటే, ఒకసారి కోర్టు నిర్ణయించింది కాబట్టి ఏడాది నో [illegible] మార్పోచ్చనమంటే, పొడుగూ పస్తులుండమ న్నమాట. అందుచే యీ 23 సెక్షనును పూర్తిగా తొలగించాలి.

ప్రజల చావు బ్రతుకులు
ప్రభుత్వవైఖరి

మన దేశంలో ప్రజల చావు, బ్రతుకు లంటే ప్రభుత్వం అంతకంతకు అమానుషమైన నిర్లక్ష్యభావాన్ని కనబరుస్తూవుంది ప్రజలంటే ప్రభుత్వం ఎంత బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తూవుందో రోజు రోజుకూ ఎక్కువ స్పష్టమవుతూవుంది.

ఇంతవరకు అధిక ధరలు, ఆహారపదార్థాల కరవు ప్రజా సామాన్యాన్ని అరాటపెడుతూవచ్చాయి. ఈ సమస్య పరిష్కారమయే జాడలు ఇప్పటికింకా కనబడటంలేదు. సాంఘిక జీవనమే ఒక దుస్సాధ్యమవుతుందేమో అని కొంతమంది ఆందోళన పడుతున్నారు.

ఇంతలోనే మరొక భయంకర సమస్య- మందుల కరువు. మనదేశంలో సర్వసాధారణమైన వ్యాధి మలేరియాజ్వరం. కలరా, మసూచి ఇటువంటివికూడ చాల తరుచుగా సంభవిస్తుంటాయి. ప్లేగు అప్పుడప్పుడు తనవంతు హాజా నెరవేర్చుకొంటుంటుంది. ఈవ్యాధులను నివారించగల మందులు ఎక్కువగా విదేశాలనుంచే దిగుమతి అవుతూవచ్చాయి. ఈ మందులకు కావలసిన మూలికలు, ఇతర ముడిసరకులు మన దేశంలో విరివిగా ఉన్నప్పటికీ - విదేశ సంస్థల పేటెంట్లను భంగపరచకూడదనే శ్రీరంగనీతులను చెబుతూ, ప్రభుత్వం వీటి నేమాత్రం వినియోగించలేదు. ఇప్పుడు యుద్ధం వచ్చింది; వ్యాపార సౌకర్యాలకు కరవు వచ్చింది. మందులు తెప్పించండి అంటే, మమ్మల్నేమి చేయమంటారు? యుద్ధంవచ్చింది, ఓడల రాకపోకలకు ఆటకం కలిగింది, అని ప్రభుత్వం జవాబు.

ఈ యుద్ధం తలవనితలంపుగా వచ్చిపడిందంటే పసిపాపకూడా నమ్మదు. యుద్ధం కోసం ఎవరుమట్టుకువారు విపరీతంగా సన్నాహాలు చేసుకొన్నారు. యుద్ధంవల్ల ఎలాంటి విషమ పరిస్థితులేర్పడతాయో తెలుసు. ఆలాటప్పుడు, సంఘ జీవనానికి, జాతి అభివృద్ధికి ముఖ్యమైన ప్రజారోగ్యంపట్ల ప్రభుత్వం ఇంత అశ్రద్ధచేయడంలో అర్థమేమిటి? ఇది నాగరిక ప్రవర్తన అనిపించుకొంటుందా?

మందుల విషయంలో తగుజాగ్రత్తలు అవసరం అనే విషయం ప్రభుత్వం బుద్ధికి తట్టకపోయినా, ఆ అవసరాన్ని ముందుగానే గుర్తించిన వైద్యులు, వైద్యసంఘాలు ఎన్నోసార్లు ఇచ్చిన హెచ్చరిక లయినా వారిని మేల్కొలపవలసింది కదా? అదీజరుగలేదు. ఈ యుద్ధ పరిస్థితులలోనే కాదు - ఇంతకుముందే ఎంతో కాలంనుంచీ మన వైద్యులు, వైద్య సంస్థలు నెత్తినోరూ కొట్టుకుంటున్నారు - ఇండియాకు అత్యవసరములయిన మందులు పైనుంచి రానవసరం లేదు, వాటిని తయారు చేయడానికి కావలసిన వస్తువన్నీ మనదేశంలోనే వున్నాయని. కాని, ఈ సలహాలను విని, వాటిని ఆచరణలోపెడితే ఇంగ్లండులోని మందుల ఫ్యాక్టరీలకు బేరాలు పడిపోతాయి. అంత ద్రోహానికి ఒడికట్టడమా అనుకుంది, ఇండియాలోని బ్రిటిషు ప్రభుత్వ ప్రతినిధి వర్గం ఉదాహరణకు గుంటెజబ్బులకు పనికివచ్చే ఒకమంచి మందు వుంది. 1914 నాటి యుద్ధం రోజుల్లో ఈ మందుకు కరువువచ్చింది. కర్నల్ చోప్రా అనే వైద్యుడు ఎంతో కృషిచేసి ఇండియాలోనే ఈ మందు తయారుచేసే ఏర్పాటు చేశాడు. అతడు తయారు చేసిన శాంపిలుని, లండను వైద్యసంస్థ, ఇంగ్లండులో తయారయేమందుకన్నా ఎంతో శ్రేష్ఠమైనదని ఆమోదించింది. కాని ఇండియా ప్రభుత్వం ఈ ఉద్యమాన్ని సాగనివ్వలేదు చోప్రాగారు ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీని కూడా మూసివేశారు. దీనికి కారణం వేరేచెప్పనక్కరలేదు.

మలేరియాకు చక్కగా పనిచేసేమందు ఒక్క క్వినైనే. దీని విషయంలో కూడా ప్రభుత్వవైఖరి ఇలాగేవుంది. 1939 లోయుద్ధం ఆరంభం కావడం చూచి, అధికలాభాలనే జీవితాశయంగా పెట్టుకొన్న వర్తకులు, మార్కెట్టులో వున్న మందులనన్నిటినీ కొని నిలవ చేయడం మొదలెట్టారు. దీనినరికట్టి మందుల సప్లయిని సక్రమంగా ఏర్పాటు చేయడానికి బొంబాయిలో కాంగ్రెసు మంత్రివర్గం అధికారం కోరింది. కాని ఇండియా ప్రభుత్వం ఈ అధికారం ఇవ్వనిరాకరించింది. ఈ నాడు ఎంత అవసరంగా వున్నా, క్వినైన్ దొరకడం లేదు పోనీ ఇప్పుడయినా ఈ మందు విరివిగా సప్లయి అయే ఏర్పాటేదయినా జరుగుతున్నదంటే అదీలేదు ఇదివరకు పౌను రూ 20 లువుండిన క్వినైన్ ధర ఇప్పుడు పౌను రూ 250 లు. అలాగైనా దొరకడంలేదు. మలేరియాకు అటెబ్రిన్ అనే మందు ఇంకొకటుంది. దీనిని విదేశాల్లోకన్నా ఇండియాలో ఎంతో చవుకగా తయారు చేయడానికి అవకాశాలున్నాయని పరిశోధకులు ప్రభుత్వానికి తెలిపారు. అదంతా పనికిరాదన్నారు, ప్రభుత్వంవారు. ఇలాచెప్పాలంటే నిదర్శనాలు ఎన్నైనా వున్నాయి. మందులు లేక పోవడం అంటే నిలువునా వేలకొలది ప్రాణాలెగిరి పోవడమే అన్నవిషయం ప్రభుత్వానికి తెలియకపోదు

యుద్ధం ప్రారంభమయిన రోజుల్లో బ్రిటిష్ వారు తమ చేతికి చిక్కిన శత్రు సైనికులచేత రేడియోలో మాట్లాడించేవారు - తమ సవైద్య సదుపాయాలు మొదలయిన అన్ని సౌకర్యాలు చక్కగా జరుగుతున్నాయని. శత్రురాజ్యాల్లో మందులులేక ప్రజలు నరకయాతననుభవిస్తున్నారని ప్రచారం చేసేవారు, బ్రిటిష్‌వారు. శత్రురాజ్యాల నిలా ఎత్తిపొడిచిన బ్రిటిష్ ప్రభుత్వం చేతిక్రిందవున్న ఇండియాలో నేడు లక్షలకొలది ప్రజలు, తగిన వైద్య సౌకర్యాలు లేక ప్రాణాలు పోగొట్టుకోవలసిన పరిస్థితులేర్పడ్డాయి వీటికోసం ఏంచేస్తుంది ప్రభుత్వం?

క్వినైన్ మనదేశంలో తయారుచేయడానికి కావలసిన సరకులు తెప్పించాలంటే ఎంతకాలో అంచనా వేయమని ఈమధ్య ప్రభుత్వం వారన్నారు. ఏడు టన్నుల సరకుతెప్పిస్తే ఏడాదికిసరిపోయే మందు తయారవుతుందని లెఖ్ఖ తేలింది.

"అయ్యబాబో; ఏడుటన్నుల సరుకు తెప్పించాలంటే ఓడల్లో ఎంతోస్థలం కావాలి; ఈ రోజుల్లో ఇది అసాధ్యం" అన్నారు ప్రభుత్వం వారు. కాని ఈ ప్రభుత్వమే ప్రతివీమా వేలు టన్నుల బీరు (సారాలాటివి) ఓడల్లోరాడానికి ఏలాంటి అభ్యంతరం చెప్పడంలేదు. జాతీయ, విజాతీయ ప్రభుత్వాలకు గల తారతమ్యాలను నిరూపించడానికి ఇంతకన్నా నిదర్శనం కావాలా?

మిత్రరాజ్యవిజయాలు ఎవరికి సాయంచేస్తాం ★

సామ్రాజ్యవాదులకా? ప్రజలకా?



కామ్రేడ్ పి. సి. జోషీ

భారతీయులతో యిక రాజీ అనవసరం; విజయాలమీద విజయాలు మనకు లభిస్తున్నాయి. అంటూ సామ్రాజ్యవాదులు తాము పట్టిన కుందేటికి మూడేకాళ్ళని భీష్మించుకొని కూర్చున్నారు. జాతీయ ప్రభుత్వం యికరాదు; బ్రిటిషువారికి విజయాలమీద విజయాలు లభిస్తున్నాయి. అంటూ మన దేశభక్తులు వాపిస్తున్నారు. సామ్రాజ్యవాదులు, దేశభక్తులు, ఎన్నడూ ఒకవిధంగా ఆలోచించరు. అయినప్పటికీ, ఉభయులమధ్య ఏకీభావం కనపడుతోంది; ఇప్పుడు మనం చూచే విజయాలన్నీ నిజంగా సామ్రాజ్యవాదులవేనా? వాటివల్ల యెవరికి లాభం? నష్టమెవరికి?

స్టాలిన్‌గ్రాడ్ రక్షణ

యుద్ధగతిని నేడు తలక్రిందులు చేసినదెవరు? స్టాలిన్‌గ్రాడ్ నగరాన్ని రక్షిస్తూన్న సోవియటు వీరులని అంగీకరించాలి. అయితే, స్టాలిన్‌గ్రాడ్ రక్షణ మన భారతీయులకేవిధంగా లాభమో చూద్దాం.

రెడ్‌ఆర్మీ (ఎర్రసైన్యం) స్టాలిన్‌గ్రాడ్‌ను జయప్రదంగా రక్షించి-యుండకపోతే, హిట్లరుయొక్క సేనలు ఈపాటికి కాకేసస్ పర్వత పంక్తిమీదుగా ఇరాన్‌ను దాటి, ఇండియాపై విరుచుకుపడి యుండేవి. కాబట్టి సోవియట్ వీరులు ఒకవైపు తమ దేశాన్ని రక్షించుకుంటూ, మరొకవైపు మన మాతృభూమిని కూడా రక్షించగలిగారు.

మరో విషయం: స్టాలిన్‌గ్రాడ్ రక్షణవల్లనే ఉత్తర ఆఫ్రికాలో యితర మిత్రరాజ్యాలకు విజయాలు సాధ్యమయాయి. ఈజిప్టుమీదుగా ఇరాన్ ప్రవేశించి, అక్కడనుంచి ఇండియాపై పడ్డానికి జర్మన్ సేనలు గావించిన ప్రయత్నాలు విఫలమయాయి

మూడోలాభం: హిట్లరుసేనలు స్టాలిన్‌గ్రాడ్‌ను నాశనంచేసి, ఇరాన్ మీదుగా ముందుకు వస్తే, జపాను సేనలు తూర్పుదిశగా తోసుకు వచ్చి, ఇండియాలో చేతులు కలపాలని ఉవ్విళ్లూరుతూ ఉండేది. కాని, స్టాలిన్‌గ్రాడ్ రక్షణ ఎప్పుడైతే విజయవంతమయిందో, అప్పుడు జపాను ఆశలు అడియాసలయాయి.

దేశభక్తులడిగే ప్రశ్న

అయితే మాత్రం, ప్రత్యక్షంగా మనదేశానికి కలిగిన లాభం ఏమిటి? చాలాకాలం నుంచి మనం బ్రిటిషువారి పెత్తనం క్రింద ఉన్నాం. ఇప్పుడుకూడా ఉంటున్నాం! అని మనోధైర్యాన్నిగోల్పోయిన కొందరుభారతీయ దేశభక్తులు హ్రస్వదృష్టితో వాదిస్తున్నారు.

ప్రపంచాధిపత్యమే పరమావధిగా పెట్టుకున్న ఫాసిస్టు నరహంతకులు మనదేశంమీద పడకుండా, వెనక్కు తరుమబడటం మనకు ప్రత్యక్షంగా లాభంకాదా? అదీకాకుండా, సామ్రాజ్యవాదులు తమ సామ్రాజ్యాన్ని శాశ్వతంగా నిలబెట్టుకోవాలను ఆశ ఎంతవరకు నెరవేరుతుందో, చూదాం.

ప్రపంచ ప్రజలు ఫాసిస్టు హంతకుల్ని ఓడించి తద్వారా స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొన గల్గుతామనే యథార్థాన్నిగ్రహించి, సోవియటు నాయకత్వంక్రింద పోరుసల్పుచున్నారు. ప్రజాస్వాతంత్ర్యమే ప్రపంచ ప్రజల యుద్ధవ్యూహం. కాని, సామ్రాజ్యవాదుల పంథా వేరు. ఎప్పుడో ఒకప్పుడు సోవియటు యూనియన్ ఓడిపోక తప్పదని వారినమ్మకం. ఈ వ్యవధిలో తాము తమ తమ దేశాలను రక్షించుకొన గల్గుతామనీ, వలసరాజ్యాలపై పెత్తనం చెలాయించవచ్చుననీ, సామ్రాజ్యవాదుల ఆశ.

కాని ఈ 19 నెలల యుద్ధంలో సామ్రాజ్యవాదుల పంథాకు వరుసగా అనేక పరాజయాలు కలుగుతున్నాయి.

మొదటి పరాజయం

1941 అక్టోబరు నాటికి సోవియట్ వీరుల ప్రతి ఘటన ప్రపంచ ప్రజల్ని ముగ్ధుల్ని చేసింది దెబ్బ కాచుకుంటూ, శత్రువు చేతులలో ముందడుగు వేసే అవకాశాన్ని వొప్పగించడం యెంత ప్రమాదకరమో బ్రిటిషు ప్రజలు సోవియట్ ప్రజలవద్ద నేర్చుకున్నారు. నేర్చుకొని, తమ ప్రభుత్వంపై తీవ్రమైన ఒత్తిడి తీసుకొచ్చారు. తత్ఫలితంగా మూర్, బ్రెబజాన్, మార్గెసన్‌వంటి ఫాసిస్టు అనుకూలమురా ప్రభుత్వంనుంచి తొలగించబడి మరొక క్రొత్త మంత్రివర్గం అధికారానికి వచ్చింది. మాస్కోలో జరిగిన సంయుక్త సమావేశంవల్ల, రష్యా, బ్రిటన్, అమెరికాల మధ్య పూర్వంకంటె యెక్కువ సహకారం యేర్పడడానికి అవకాశం లభించింది.

రెండవ పరాజయం

డిశంబరు 7 నాటికి రెడ్‌ఆర్మీ మాస్కోను జయప్రదంగా రక్షించి, నాజీలను వెనక్కు తరుమ గలిగింది. అయినప్పటికీ సామ్రాజ్య ప్రభుత్వాలు యూరపులో రెండవ రంగాన్ని నిర్మించకుండా, కేవలం దెబ్బకు కాచుకొందామనే పంథాను అవలంబించడంవల్ల హిట్లరుకు పూర్తి పరాజయం కలుగలేదు. సామ్రాజ్యవాదుల యీ బలహీనతను హిట్లరు అర్థంచేసుకొని, చొరవతో ముందడుగు వేశాడు బ్రిటిష్, అమెరికా వలస దేశాలపై జపాను యుద్ధం ప్రకటించేటట్లు చేశాడు. ఇటు ఈజిప్టుకో రోమెల్ దండయాత్ర ప్రారంభించాడు. ఈ విధంగా సామ్రాజ్యవాదులు రెండవరంగాన్ని తెరువకపోవడంవల్ల తమమీదే రెండవ రంగం వచ్చిపడింది. వలస దేశాలపై పెత్తనం చెలాయించ గలమనే ఆశ అసాధ్యమవుతోంది. వాటిని శత్రువుకైనా వదలాలి; లేదా ఆయా దేశాల ప్రజలకైనా వదలాలి. ముందుయ్యి వెనక గొయ్యి; బ్రిటిషు ప్రజలు వెంటనే మేల్కొని, యీ క్రింది మూడు నినాదాలతో తమ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చారు.

— యూరపులో రెండవరంగం తెరవాలి.

— అందు కవసరమైన యుద్ధ సామగ్రిని విరివిగా తయారు చేయాలి.

— ఇండియాకు, యితర వలస దేశాలకు స్వాతంత్ర్యాన్ని యివ్వాలి.

మూడవ పరాజయం

సోవియటు సైన్యం వేసవిలో ప్రారంభించిన తిరుగుదాడి ఫలితంగా, సామ్రాజ్యవాదుల వ్యూహం ఇంకా దెబ్బలు తింది. మే 1941 లో రష్యా, అమెరికా, బ్రిటన్ దేశాలమధ్య పరస్పర సహాయ ఒడంబడిక జరిగింది. అంతవరకూ రెండవరంగాన్ని నిరాకరిస్తూ వచ్చిన బ్రిటిషు, అమెరికన్ ప్రభుత్వాలు రెండవ రంగం తెరుస్తానని వాగ్దానం చేయవలసి వచ్చింది. దీన్నిగురించి స్టాలిన్‌కు, బ్రిటిషు ప్రజలకు గల న్యాయమైన అనుమానాలను గించడానికి చర్చిల్ మాస్కోకు పోక తప్పింది కాదు

నాల్గవ పరాజయం

అయితే, బ్రిటిషు ప్రభుత్వం ఎందుకు రెండవ రంగాన్ని తెరవదు? ఎందువల్లనంటే, యూరపులో ప్రజా విప్లవాలు బయల్దేరి ప్రజా ప్రభుత్వాలు స్థాపించబడతాయి. సామ్రాజ్యవాదులకివి యిష్టంలేదు. యూరపులో నాజీల పెత్తనంపోయి, తమ పెత్తనం యేర్పడాలని వారి ఆశ. కాని పాపం తమ ఆశ ఫలించడంలేదు. తమపై ప్రజల ఒత్తిడి ఎంత యెక్కువయి దంటే, రెండవ రంగం అనేపేరుతో ఉత్తర ఆఫ్రికా దండయాత్రను ప్రారంభించవలసివచ్చింది. అనగా కేవలం దెబ్బకు కాచుకుంటూ కూర్చునే పంథాను విడిచిపెట్టి, దెబ్బకు రెండు దెబ్బలు తీయాలనే యుద్ధనీతిని చేబట్టక తప్పిందికాదు.

అయిదో పరాజయం

ఉత్తరాఫ్రికా దండయాత్రవల్ల సామ్రాజ్యవాదుల ఆశ ఎంతవరకు ఫలించుతున్నాయో చూదాం. రోమెల్‌యొక్క సేనలు, ముసోలినీ సేనలు, కాలికి బుద్ధి చెప్పాయి ప్రక్కనున్న మహమ్మదీయ రాజ్యాలకు, యిండియాకు, యిది లాభం కాదా? ఇక రాజకీయ ఫలితాలు చూదా; వలస దేశాల ప్రజలకు స్వాతంత్ర్యమీయ నవసరం లేకుండా, విచీ (ఫ్రెంచి) ప్రభుత్వాన్ని ఉత్తర ఆఫ్రికాలో దిగుమతి చేదామని బ్రిటిషు, అమెరికా ప్రభుత్వాలు పన్నాగాలు పన్నాయి. కాని డార్లాన్ మాత్రమే తమకు లభించాడు. తక్షణమే యీ ద్రోహిని తొలగించాలంటూ ఫ్రెంచిప్రజలు (స్వతంత్ర,) బ్రిటిషు — అమెరికన్ ప్రజలు, ఆందోళన ప్రారంభించారు. తత్ఫలితంగా. రహస్యంగా పార్లమెంటును సమావేశపరచవలసి వచ్చింది. అదివరకు తాను ఫ్రెంచి సామ్రాజ్యానికి అధిపతినని గావించిన ప్రకటనను డార్లాను ఉపసంహరించుకోవలసి వచ్చింది. ఆఫ్రికాలో సామ్రాజ్యవాదుల పెత్తనం నిర్మూలించబడాలని బ్రిటిషు — అమెరికన్ ప్రజలొక పెద్ద తుఫాను లేవదీశారు. నిర్మూలించ గలిగేటంత యెక్కువ ఆందోళనగా యిది వృద్ధిచెందనిమాట వాస్తవమే. కాని సామ్రాజ్యాల కొరకు యికముందు అయా ప్రజలు పోరాడుతారనే నె వట్టికల్ల. శిథిలమవుతూన్న అమెరికా సామ్రాజ్యవాదానికి డార్లాన్, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి లిన్‌లిత్‌గో (వైస్రాయి), చిహ్నాలుగా వున్నారు.

మన దేశానికే విధంగా లాభం?

ప్రపంచంలో జరిగే- పై ఘటనలు మన దేశానికే విధంగా లాభమో చూదాం.

(1) మిత్రరాజ్యాలకు నేడు లభిస్తూన్న విజయాలన్నీ సోవియట్ యూనియన్ విజయాలు. సోవియట్ వీరులు అనేక రంగాలలో పొందే విజయ పరంపరలవల్ల యితర మిత్రరాజ్యాలు శత్రువుపై దెబ్బకు రెండు దెబ్బలు తీయాలనుపంథా అవలంబిస్తున్నాయి. ప్రపంచ ప్రజల విముక్తికి గల అవకాశాలు గూడ యిందువల్ల యెక్కువౌతున్నాయి అనగా ప్రపంచప్రజలకు సామ్రాజ్యవాదులు కాకుండా సోవియట్ యూనియన్ నాయకత్వం వహించి పోరు సల్పుతోందన్నమాట.

(2) ప్రపంచాధిపత్యంకొరకు ఉవ్విళ్ళూరే ఫాసిస్టు పిశాచాలకు రష్యా రంగంలో సమాధులు కట్టబడుతున్నాయి, ఇండియా వరకు రావడం అసాధ్య మౌతోంది.

(3) బ్రిటిషు సామ్రాజ్యవాదుల యుద్ధవ్యూహం, రాజకీయ గాను, మిలిటరీ గాను దెబ్బ తింటూంది.

అన్నింటికంటె ముఖ్యం యేమంటే, సోవియట్ విజయాలవల్ల భారతీయులకు నేటివరకు ప్రమాదం తప్పడమే గాకుండా మన భవిష్యత్తును నిర్ణయించుకోవడానికి విరామం లభించింది.

కాని, కాంగ్రెసు- లీగ్ ఒడంబడికలేదు

గత శీతాకాలంలో మాస్కో విజయం ద్వారా మనకు కొంత వ్యవధి దొరికింది. బ్రిటిషు సామ్రాజ్యవాదులు క్రిప్సు రాయబారాల ద్వారా ఒక కొత్త పన్నాగం పన్నారు. కాంగ్రెసు— ముస్లిం లీగులమధ్య ఒడంబడిక జరిగి, ఐక్యకంఠంతో "జాతీయ ప్రభుత్వం ద్వారా జాతీయ రక్షణ" అనే నినాదంపై జాతీయైక్యత ఏర్పడియుంటే, వారి పన్నాగాన్ని అప్పుడే భగ్నం గావించి విజయాన్ని సాధించియుండేవారం. అది జరగలేదు. అందువల్ల భారతీయులలోగల బేధాభిప్రాయాలకు సామ్రాజ్యవాదులు ప్రాధాన్యతనిచ్చి, దేశరక్షణను వారి చేతులలో పెట్టడం ప్రమాదకరమంటూ దుష్ప్రచారం ప్రారంభించారు. అది వట్టి బూటకమనుమాట నిజమే. అయినప్పటికీ, ప్రపంచ ప్రజల్ని వామపంచడానికి అవకాశం కలిగింది. దరిమిలాను జరిగిన ఘటనలన్నీ పాఠకులకు విశదమే. కాంగ్రెసు— లీగ్ ఒడంబడికద్వారా జాతీయైక్యతనునిర్మించి, బ్రిటిషు నిరంకుశాధికారవర్గంనుండి జాతీయ ప్రభుత్వాన్ని, బలవంతంగా లాగుకొనడానికి బదులు, ముందంజవేసే అవకాశాన్ని సామ్రాజ్యవాదులకే విడిచిపెట్టాం. అందువల్ల మన జాతీయ సంస్థపై వారు దాడిచేశారు. ప్రజలలో వెల్లివిరిసిన ద్వేషాగ్ని, అరాజకచర్యలరూపాన్ని దాల్చింది. విధ్వంసకార్యాలకు సహితంపూనుకొనిన దేశభక్తుల చేతులలో భారతదేశ రక్షణను వదలి పెట్టడమెంత ప్రమాదకరం! అంటూ సామ్రాజ్యవాదులు రంకెలువేస్తున్నారు.

రెండవ అవకాశం

నేడు స్టాలిన్‌గ్రాడ్ విజయంవల్ల మనకు మరొక చక్కని అవకాశం వచ్చింది. మన భవిష్యత్తును నిర్ణయించుకోడానికి మరికొంత వ్యవధి లభించింది. దీన్ని మనం యిప్పుడైనా సక్రమంగా వినియోగించుకోవాలి క్రియాశూన్యతలో నిమగ్నులమై, నిస్పృహతో కృంగిపోతే, జపాన్ హంతకుల చేతులలో మన మాతృభూమిని పెట్టినవాళ్ళమవుతాం. సామ్రాజ్యవాదులవలె మనంకూడా ఆత్మసంతృప్తితో కూర్చోకూడదు. ఇప్పుడైనా, కాంగ్రెసు—లీగ్ ఒడంబడిక ఎంత అవసరమో, దాని ద్వారా సర్వతోముఖమైన జాతీయైక్యత ఎంత ప్రధానమో, మనం తెలుసుకోవాలి. అప్పుడే జాతీయ ప్రభుత్వం, జయప్రదమైన జాతీయ రక్షణ, సాధ్యమవుతాయి.

(మిగతా 6 వ పేజీలో)

సోవియట్ వీరవనిత

★ అన్నా షుబ్యేనాక్

కామ్రేడ్ ★ మల్లిపెద్ది రామకృష్ణ ★ అనువాదం

అని యుద్ధం ప్రకటింపబడ్డ తొలిదినాలు. "కమ్యూనిస్టు యువజనసంఘ జిల్లాకమిటీ కార్యాలయంలో యువకులు ఉపయుం వనకు ఆలోచనలు జరుపుతున్నారు. ఒకమూల బల్ల మీద యువతులు వారిన సంచులున్నవి. దొంగలవలె మాతృభూమిపైకి నీచంగా లంఘించిన ఫాసిస్టు జర్మనుల దునుమాడుటకు యువకులు, యుద్ధభూమికి పోతున్నారు. వారి నేత్రాలలో ద్వేషం గర్వం ఉట్టిపడుతున్నది. తమమాతృభూమికి శతృవులు—మానవసంఘానికి శతృవులైన నాజీల పట్ల ప్రతి స్త్రీ పురుషునకు అసహ్యత హెచ్చింది. సౌఖ్యం, స్వాతంత్ర్యాన్ని రక్షించుకొనుటకు, నాజీలకు బుద్ధిచెప్పుటకు చివరవరకు ప్రతి సోవియట్ యువకుడు యుద్ధ రంగానికి పోవలసిన ఘడియ వచ్చింది. ఇంతవరకు ఇటువంటి పవిత్రయుద్ధాలను గూర్చి పుస్తకాల్లో చదివేవారు. అంతయుద్ధమునాటి తాతలు, తండ్రులు చెప్పే కథలనుండిమాత్రమే తెలిసికొన్నారు.

ఇట్టసమయంలో క. యు సం. జిల్లాకమిటీ సెక్రటరీ అన్నా షుబ్యేనాక్ చుట్టూమూగారు యువకులు. ఆమెచెయ్యి నొప్పిపుట్టేంతగా కరస్పర్శ చేశారు. అభివందనాలర్పించారు.

"పోయివస్తాము అన్నా"

"అభివందనాలు—కామ్రేడ్ షుబ్యేనాక్"

"సెలవు అన్నా."

"షుబ్యేనాక్! మాకు సెలవీయి."

ఉద్రిక్తమైన అన్నా షుబ్యేనాక్ చాచియున్న వారి కరముల స్పృశించింది.

"కామ్రేడ్స్ మరల మనం కలిసికొందాము. మీకు తుదిసందేశ మేలాయివ్వను. నీచుడైన హిట్లరుకు బుద్ధిచెప్పుదాం. ఆతర్వాత మరల కలసి పనిచేదాం. చదువుకుందాం. నిర్మిద్దాం... ఈ జంతువుల నాశనం చేయండి. వాడికిలాగు బుద్ధిచెప్పండి."

ఉద్రేకముతో ఆమె ముఖం రక్తవర్ణమైంది. యూనిఫారమ్ ధరించి, భుజములగుండా సంచిని ధరించి ఫాసిస్టుల పరిమార్చుటకు పోయినట్లయితే, ఎంత సౌఖ్యాన్ని పొందుతుంది! ఉంగరాలవలె తిరిగిన వెండ్రుకలు గల ఆ యువతి హృదయంలో "నేనెందుకు బాలికనై పుట్టితినని" ఎంతగా విచారించింది! యుద్ధరంగానికి పిలువబడిన ఆ కమ్యూనిస్టు యువకుల అడుగుల ధ్వని దూరమవుతుంటే,

"ముందునడూ వేగనడూ
మృత్యుభీతివదలవోయ్"

అన్నపాట గాలిలో కలిసిపోతోంది. అన్నా షుబ్యేనాక్ కనుబొమలు చిట్లించి కూర్చున్న యువతుల, వెనుక దిగడిపోయిన యువకుల వద్దకుపోయి "కామ్రేడ్స్ ఎందుకు ఇలా నెమ్మదిగా కూర్చున్నారు వెనుకభాగమంతా పోరాటరంగంగా మారుద్దాం! మనం యిప్పుడే పని ప్రారంభిద్దాం."

కమ్యూనిస్టుబాలురు, బాలికలతో కలసి అన్నా షుబ్యేనాక్ వంతెనలు, రోడ్లు, బావులు, జిల్లాలోని పొలాలు కాపాడుతున్నారు. క. యు. సం. జిల్లా కమిటీ కార్యాలయములో ఏక్షణమైనా మిలిటరీ కార్యాలయమునుండిగాని, యుద్ధ కార్యాలయమునుండిగాని వచ్చిన టెలిఫోను పిలుపులకు సమాధానం వెంటనే ఫోనుందేవి.

"షుబ్యేనాక్! ....!"

"ఔను! నేనే"

"ఒకగంట తాలింతర్వాత నాకు 50 మంది కమ్యూనిస్టు యువకుల పంపగలవా?"

"తప్పకుండా, అయితే ఎటువంటి పనిమీద"

"కందకములు త్రవ్వుటకు — ఎప్పుడు పంపగలవు షుబ్యేనాక్"

"ఒక గంటైంతర్వాత, యుద్ధరంగం జిల్లాను సమీపించింది. మొదటగా దెబ్బలు తిన్న సైనికులు పట్నానికి కొని రాబడ్డారు. దాదులుగా హాస్పిటలుకు యువతులు పోయారు. అన్నాగూడా అక్కడే పనిచేస్తున్నది. విశ్రాంతి సమయమందు వారికి ఉపచారంచేస్తూంది.

బందిపోటు క్రూరఫాసిస్టులు సమీపించారు. పట్టణాన్ని సమీపించారు. ఫిరంగగుండ్లు దగ్గరలో వినవస్తున్నాయి. కాందిశీకులు దగ్గరనున్న గ్రామాలనుండి వచ్చారు అలసటచెంది, నెత్తురుతోనిండి, ఏడుస్తూ, ద్వేషాన్ని, పగను తీర్చుకొనేట్లు గుప్పిటలు బిగించి, వెళ్లేటిన హిట్లరు కున కాలు ఆచరించే ఘోర హత్యాకాండల వర్ణిస్తుంటే శరీరం జలదరిస్తుంది.

ముసలివారిని బ్రతికిఉండగనే పూడ్చిపెట్టేరు. తల్లుల సమక్షంలో యువతుల చెఱచారు. గర్భిణీస్త్రీల గర్భములందు బయొనెట్లతో పొడిచారు. బతికిపొయ్యే పిల్లల బావులలో విసిరారు——అన్నాముఖం గంభీరత, తీక్ష్ణత పొందిది.

మామూలుగా అన్నాను యువకులుచుట్టూ ముట్టారు.

"అన్నా! ఏమిజరుగబోతున్నది. జర్మనులు దగ్గరకువస్తున్నారు"

"కామ్రేడ్స్! ఔను! దగ్గరకేవచ్చారు. చొచ్చుకురాగల్గాలు. అన్నింటికీ మనంసిద్ధంగా ఉండాలి, యుద్ధమంటే....యుద్ధమేగా."

అన్నా అటు నిటు పచారుచేసింది ఉద్రేకంతో తెల్లబడిన మొఖంతో అన్నా "స్వదేశంలో ఉండి జర్మను పాదాక్రాంతులై ఉండేకన్న మరణం మంచిది. రక్తపిపాసులైన ఫాసిస్టు ఘాతుకకృత్యాలకు మనం పగతీర్చుకోవాలి." అంది,

"అలానైతే మనం గెరిల్లాలుగ్గా చేరాలి." ఒక నాలిక అంది.

"కామ్రేడ్స్! మనం గెరిల్లాలలో చేరాలి"

అన్నా, క. యు. సం. సభ్యులు ప్రతియింటికి బయలుదేరారు గృహస్థులను ఇండ్లు, పొలాలు వదలి ఫాసిస్టుల చీకాకుపరచుటకు గెరిల్లాదళాల చేయునిమిత్తం అడవులకు పోవలసిందిగా చెప్పారు

అన్నా ఉద్రేకంతో ఇలాచెప్పేది. "అత్యాసగల జర్మను కుకాలను మాతృభూమి నుండి త్రోలండి. మనం ఈ భూమిని సాగుచేసేది వారికోసంకాదు మన పిల్లలను వారికోసమేనా పెంచేది? సమీపగ్రామాలలో వారు చేస్తున్న ఘోరహత్యాకాండాలు మీకుతెలియవా?"అన్నా ఆ క్రూరగాథలు చెప్పింది. ముసలివారు యువకులు, యువతులు శ్రద్ధగా విన్నారు.

"ఏమిచెయ్యాలి? మేం చెయ్యవలసిందేమిటి?" అని గుసగుసలాడారు.

"పగ తీర్చుకొనండి. భూమిని కొల్లగొట్టినందుకు పగ సాధించండి. బైలోరష్యాయువతులమీద గావించిన అత్యాచారాలకు సమాధానమివ్వండి. నీచులను ప్రతి అడుగునా చీకాకుపరచండి. సోవియట్ స్త్రీలు, పురుషులు ఈ జర్మన్ కుక్కలక్రింద జీవించేబదులు మాతృభూమికై ప్రాణాలర్పించెదమని తెలియజేయండి. మనం పగ సాధించాలి. అడవులలోకి పోదాం. గెరిల్లాల కలుద్దాం."

"మన ఇల్లు, పంటసంగతేమిటి పిల్లా! ఈసారి మనకు ఎంత మంచిపంట పండింది!" క్రోధ తో సణిగింది ఒక స్త్రీ.

"ఇండ్లు, ధాన్యం, కిరసనాయిలు అన్ని తగలెట్టండి. ఈ జర్మనుపందులు ఇందువల్ల ఏర్పడ్డ పొగలో ఉక్కిరిబిక్కిరి అవనీండి. మన ప్రియమైన వస్తువును దేనినీ ఈ దురాశపరులకు చేజిక్కనివ్వవద్దు వారిని ఆకలితో చావనీయండి. మన ఆహారాన్నితిని మత్తెక్కిన బలంతో మన ఇతరసోవియట్ పల్లెలమీద పడుటకు ఆశపడుతున్నారు. ఇది జరుగనీయకండి!"

ప్రతి స్త్రీహృదయం చలించింది.

"ఇది జరుగరాదు. జర్మను కుకాలు అనుభవించే దానికన్న మన ధాన్యాలను తగులెట్టుదాం" అని స్త్రీలు నిశ్చయించుకున్నారు.

"కామ్రేడ్స్! మరల మనం క్రొత్త గృహాలు, నిర్మించే, పైరులు పండించే కాలం వస్తుంది. ఈ జర్మనుపందుల కిప్పుడు చిక్కులు పెట్టుదాం వారు మన భూమిని పాలించలేనట్లుగా చేయుటేమన కర్తవ్యం."

స్త్రీలు అన్నా చుట్టూ మూగారు. కోపంతో వారిలా పలికారు.

"జర్మను ఫాసిస్టులు మన యజమానులు కాకూడదు, బరిసెలతో వారినిచంపుదాం, చిన్న గొడ్డళ్ళతో ముక్కలుముక్కలు చేదాం. అమ్మాయీ నాయకత్వం వహించు. మేమెక్కడకు పోవాలో ఏమిచెయ్యాలో చెప్పు."

ఆజిల్లాలో చాలమంది ధాన్యం, వంటచెరకు తగలెట్టి అడవులకుపోయారు. అన్నాను బైలోరష్యా యువతులు, యువకులు వెంబడించారు. వారినందరిని గెరిల్లాదళాలల్లో చేర్చుటకు తీసుకపోయింది.

"కామ్రేడ్ షుబ్యేనాక్! అభివందనాలు, అంటూ దళనాయకుడు అంగీకారాన్ని సూచించాడు. భయమెరుగని ఆ పిల్ల నవ్వుతూ, తన రైఫిల్‌ను పరీక్షించుతూ "అంత పొగడ్తకు నేను తగను" అంది.

షుబ్యేనాక్ 'యం' అనే గ్రామంవద్ద కాల్పులరుచి చూపించింది. ఈ యుద్ధంలో చాలమంది ఫాసిస్టులు కాల్చబడ్డారు. ఆ అడవిలో క. యు సం. సభ జరిగింది. గెరిల్లాదళానికి నాయకుని ఎన్నుకోవాలి. అంతా చలిమంట చుట్టూ కూర్చున్నారు.

"అన్నిదిక్కులనుండి" అన్నాషుబ్యేనాక్‌ను ఎన్నుకొనండి." అన్నమాట వినపడింది.

"సరే" నంది నిశ్చలంగా అన్నా. ఆ అడవిలో, నిర్మలమైన ఆకాశంక్రింద. "తమ సోవియట్ బైలోరష్యా రక్షణార్థం తన ఆఖరు రక్తపుబొట్టు వరకు పోరాడుతానంది." పట్టుదల, అమిత ధైర్యముగల ఈ పిల్ల శతృఆక్రమిత ప్రదేశానికి పోయి ముఖ్యమైన మిలిటరీ లక్ష్యాలను నాశనంచేసింది. చచ్చేటట్లు ఆలసటచెందింది. శరీరమంతా ముండ్లు గ్రుచ్చుకొన్నాయి. అయినా సంతోషంతో వచ్చింది.

"నా కర్తవ్యాన్ని నెరవేర్చాను" అంటూ సేనానాయకునితో రిపోర్టిచ్చింది.

గెరిల్లాయువతి అన్నా పేరు అనేకగ్రామాలకు పట్టణాలకు ప్రాకింది. చిత్తడినేల, కారడవుల దారబడి, రెడ్ఆర్మీకి ముఖ్యమైన సందేశాలను ఎవరు ఇచ్చి రాగలరు? షుబ్యేనాక్ మాత్రమే అంత ధైర్యం చెయ్యగలదు. జర్మన్ కుక్కల కోసం వీధులవెంట, కూడలి స్థలములందు పొంచియుండి గురిగా కాల్చగల దెవరు? వీర వనిత అన్నాయే సోవియట్ మాతృభూమి కొరకు యువకులను యువతులను యుద్ధం చేయించగల దెవరు? క. యు. సంఘ గెరిల్లా దళ సెక్రటరీ అన్నా షుబ్యేనాక్!

ఎన్నో పాటలు ఆమెను గూర్చి వ్రాయబడ్డవి. ప్రభుత్వం ఈవీరనారిమణి "ధైర్యానికి" బహుమతి నిచ్చింది.

అన్నాతో అనేకమంది యువతులు మాతృదేశ సంరక్షణార్థం ముందుకొచ్చారు. ఫిక్లూషగుల్యేంకో, నాద్యేఝకోవ్స్కయా, కాట్యాను మకోవ్స్కయా అనే (మిగతా 7 వ పేజీలో)

కదనమునకు కదలరా

(మార్చింగ్ సాంగ్)

కామ్రేడ్ మహీధర రామమోహన్

కదనముకు కదలరా -
భారతీయ యువకుడా -
కదనమునకు కదలరా॥
మాతృదేశ బంధముక్తి - సలుపదినము వచ్చెరా।
ఫాసిజమను పెనుపిశాచి - పాలపెట్టవద్దురా॥ భారతీయ॥
సమయమిదియె - వేగరా. పరాకు ప్రాణహానియే।
అల్లరు లావేశాలూ - ఎపుడు స్వేచ్ఛ నొసగవోయ్॥ భారతీయ॥
బానిసత్వమందు మగ్గు - కన్న స్వేచ్ఛ నొందగా।
చావడమే మేలురా - భయము వదలి కదలరా॥ భారతీయ॥
మనదు నాళములలో రక్త - మొక్కబిందువుండగా।
యువకు డొకని గొంతులోన - ఊపిరాడుచుండగా।
ఫాసిజాన్ని మనదుభూమి - నడుగుపెట్ట నిత్తుమా॥ భారతీయ॥
ఆయుధాల ఝణఝణలతో - వీరహూంకారాలతో।
పరతంత్రపు బ్రతుకున కం - తిమసందేశమ్ము నొసగి।
మన స్వతంత్ర జీవిక - తొలిపలుకు పలకరా॥ భారతీయ॥

మనదేశం, ప్రజ జీవించాలంటే —

ఆహారసమస్య పరిష్కారం కావాలి!!

కొన్ని నెలలనుంచి మన దేశములో బయలుదేరిన రాజకీయ సంక్షోభ తోపాటు ఆర్థిక సంక్షోభం గూడా బయలుదేరింది ఎక్కడచూచినా ఆహార పదార్థాలకు కరువే! వైస్రాయి మొదలుకొని ప్రభుత్వోద్యోగులందరూ భీషణ రూపం దాలుస్తున్న యీ కరువు దేశ మంతటా ప్రాకుతోందనే విషయాన్ని ఒప్పుకొనక తప్పడంలేదు.

ఆహార అధికోత్పత్తిసంగతి అలావుంచండి. దేశంలో ఉత్పత్తి అయే ఆహార పదార్థాలనే ప్రజలకు అందుబాటులో లేకుండా తిండిదొంగలు రహస్యంగా దాచేస్తుంటే, కరువు నివారణకు పూనుకుంటున్నామని చెప్పే ప్రభుత్వం, యెందుకని ముఖావందాల్చి ఊరుకొంటూంది? ఈ ప్రశ్న ప్రతివాణ్ణి ఆందోళన పరుస్తోంది.

అనేకచోట్ల యీ కరువు, దోపిడీలకు కారణ మవుతోంది: దోపిడీ వార్తలు ప్రతిరోజూ యెక్కువగుతున్నాయి; ఆకలి ముందర శాసనాలు యేం చేస్తాయి? అకలిని ఆపటానికి ప్రభుత్వానికి తెలిసిన మార్గం ఒకటిమాత్రం వుంది. ఆకలిబాధ పడలేక యెక్కడన్నా దోపిడీ జరిగితే ప్రజలను చావగొట్టి జైళ్ళల్లో వెయ్యటం ఒకటే ప్రభుత్వానికి తెలిసిన నివారణ మార్గం!

రాజకీయ రంగంలో నిర్బంధ విధానం, ఆర్థిక సమస్యలను యెదుర్కొనుటకు గూడా నిర్బంధ విధానమే — ఇది ప్రభుత్వ పాలసీ: నిర్బంధ విధానం రాజకీయ సమస్యను పరిష్కరించటానికి మార్గంకాదు; ఆర్థిక సంక్షోభాన్ని యెదుర్కోటానికి గూడ నిర్బంధ విధానం తోడ్పడజాలదు.

పైగా యుద్ధ పరిస్థితులున్నంతకాలం తృప్తికరంగా యీ కరువు సమస్యను పరిష్కరించడం కష్టమనీ, మన దేశంలో యేర్పడిన రాజకీయ పరిస్థితులే యీ కరువుకు కారణమనీ, అంటాడు వాణిజ్యశాఖ మంత్రి అయిన నలినీరంజన్ సర్కార్. కరువుకంతా కారణము గాంధియే అంటాడు దూధర్ పర్దు! యీ కరువుమూలంగా ఆహార పదార్థాలను కొనలేని మామూలు ప్రజాసామాన్యము అంతా తమ దబ్బుతో యుద్ధ బాండ్లను కొంటే దేశ రక్షణ యింకా బాగా చేయవచ్చునంటాడు వైస్రాయి. ప్రభుత్వోద్యోగుల బుర్రలన్నీ యీ విధంగా పనిచేస్తున్నాయి.

ఒక మూలనుంచి జపాన్ హంతకులుమన పట్టణాలమీద బాంబులవర్షం కురిపిస్తుంటే, దేశరక్షణకు పూనుకొనవలసిన ప్రజలకు తిండిగూడా దూరమైతే, దేశరక్షణ ఎలా సాధ్యపడుతుంది? దేశరక్షణ కొరకై, కరువు సమస్యను వెంటనే ప్రజలందరికి తిండి దొరికేటట్లు పరిష్కారంచేయవలసియున్న సమయం ఇది. దేశరక్షణ, ఆహారపదార్థాల కరువు- ఈ రెండూ నిజానికి వేరువేరుసమస్యలుకావు.

కరువు సమస్యను పరిష్కరించాలంటే, దానికి కారణాలు తెలుసుకోవాలి. తరువాత నివారణోపాయాలను గురించి చూద్దాం.

ప్రభుత్వంచెప్పే కారణాలు

ప్రభుత్వ వాణిజ్యశాఖా సభ్యుడైన నలినీరంజన సర్కార్ సెప్టెంబరు 7 వ తేదీన ధరల కంట్రోల్ కాన్ఫరెన్సులో ఉపన్యసిస్తూ, దేశంలో ఆహారపదార్థాలకు డిమాండు (గిరాకి) ఎక్కువయిందనీ, అందుచేతనే కొరతఏర్పడి కరువు బయట దేరుతుందనీ, అన్నాడు. డిమాండు ఎక్కువగుటకు ఆయన కొన్ని కారణాలను గూడా చెప్పాడు. మిలిటరీ అవసరాలకై సరుకులను అధికంగా కొంటున్నారనీ; సిలోన్ మొదలైన ఇతరదేశములకుగూడా సప్లయిచేయవలసి వస్తుందనీ; ప్రభుత్వం స్టాక్ చేయవలసి వస్తోందనీ; కంట్రోల్ లేక పోవుటవల్లగాని, కంట్రోల్ సరిగా పనిచేయకపోవుటవల్లగాని, వర్తకులు నిలవజేస్తువుండటంవల్ల డిమాండు ఎక్కువైందని ఆయన తెల్పాడు నిజానికి ఈయనచెప్పే కారణాలు సరియైనవికావు.

సైన్యంలో చేరినవారందరూ పూర్వంకూడా ఆహారపదార్థాలు కావలసినవారే. వారికై మొత్తంమీద హెచ్చే డిమాండు ఏమీలేదు. పరాయిసైన్యాలుగూడా జనాభామొత్తంలోచెప్పుకోదగ్గ సంఖ్యకాదు. పూర్వం ఇతర దేశములకు ఎగుమతి అవుతూ ఇప్పుడు కాకుండా నిల్చిపోయిన ఆహారపదార్థాలమొత్తం ఈ అదనపు పరాయి సైన్యాలకు సరిపోతుంది ఇక చలామణి అవుతున్న డబ్బు ఎక్కువైన దనే కారణంగూడా సహేతుకమైనదికాదు చలామణిలో ఉన్న డబ్బు ఎక్కువైంది నిజమేగాని, దానితోబాటు కార్మికుని కూలి విలువ తగ్గింది హెచ్చిన కూలిరేటుకంటె ధరలు విపరీతంగా పెరిగిపోయినయి. యుద్ధానికి పూర్వం 1-0-0 కు 8 సేర్ల బియ్యం వస్తే, ఇప్పుడు 1—0—0 కు 4 సేర్లు బియ్యమే వస్తుంది. అందువల్ల మామూలు ప్రజలయొక్క ఆదాయం రూపాయలు, అణాలలో హెచ్చినా, వారి కొనుగోలు శక్తి ఏమీ హెచ్చలేదు. అందుచే ఈ కారణం వల్ల డిమాండు, హెచ్చిందనుట తప్పు.

ఇక నిజమైన కారణాలేమిటో చూద్దాం.

అధికార అసమర్థత; నిర్లక్ష్యత

దేశంలో ఆహారపదార్థాల కరువు ఏర్పడుటకు పూర్తిగా ప్రభుత్వంయొక్క ఆర్థికవిధానం, కంట్రోల్ విధానములే కారణాలు. ఈ సత్యాన్ని ప్రభుత్వాధికారులే కొంతవరకు అంగీకరించారు. సర్కార్‌గారే సెంట్రల్ ఎసెంబ్లీలో మాట్లాడుతూ, మద్రాసు రాష్ట్రంలో ఈ సంవత్సరం 5 లక్షల టన్నులు ఎక్కువ పండినప్పటికీ, ఇంకా $4\frac{1}{2}$ లక్షల టన్నుల వడ్లు తక్కువ అవుతుందని చెప్పాడు. అయినప్పటికీ, ప్రభుత్వం సుమారు 30 వేల టన్నులధాన్యాన్ని సిలోనుకు ఎగుమతిచేయటానికి జంకలేదు! ఇంకా ఎగుమతిచేయుటకు సిగ్గు పడుటలేదు! బారన్ జయతిలకా, సిలోన్ అసెంబ్లీలో మాట్లాడుతూ, తమకు కావలసిన ధాన్యాన్ని, కొంత మద్రాసుప్రభుత్వం పంపుటకు అంగీకరించిందని తెలియజేశాడు. నవంబరు 10 వ తేదీన మద్రాసు ప్రభుత్వం, సిలోనుకు పంపుటకు రాయలసీమనుండి ధాన్యాన్ని పోగుజేయుట లేదని తెల్పిందిగాని, ఇతర జిల్లాల విషయం ఎత్తుకోలేదు.

కాని ఇదే సమయంలో రాయలసీమలో (కర్నూలు, కడప, చిత్తూరు, అనంతపుర, బళ్ళారి) భయంకర క్షామంబయలు దేరింది. ప్రభుత్వమే ఈ విషయాన్ని గుర్తించి కొన్ని చోట్ల పబ్లిక్ వర్క్సు ప్రారంభించింది. కూలి డబ్బులు ముట్టినా, ఆహారపదార్థాలేవి? పైగా, దేశంలోని ప్రజల అవసరాలను గుర్తించిన పిమ్మటనే సిలోనుకు ధాన్యం ఎగుమతి చేయబడుతున్నదని ప్రభుత్వం యొక్క వాదం! కరువుచే కుమిలిపోతున్న రాయలసీమ ప్రజలకు ఎంత చల్లని కబురు!

రవాణాసౌకర్యాలు

దేశంలోని ప్రజల అవసరాలను గుర్తించక పోవడమేకాదు, ఉన్న స్టాకులను గూడా ఒకచోటు నుంచి మరొకచోటుకు రవాణాచేయలేకపోతోంది ప్రభుత్వం. సరకులరవాణాఇబ్బంది తొలగించుటకై రైలు ప్రయాణీకులందరికీ, ప్రయాణాలను తగ్గించమని హెచ్చరించే నోటీసులు ప్రతి రైల్వేస్టేషన్‌లో తగిలించబడ్డయి కాని, ఏమి ప్రయోజనం? తన అసమర్థతను తనే ప్రకటించు కుంటోంది ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వం నవంబరు 11 వ తేదీన ఈ విధంగా ఒక ప్రకటన చేసింది, "రవాణాసౌకర్యాలు ఎల్లప్పుడూ తగినంతగా చేయబడలేవు కాబట్టి కొన్నికొన్ని ప్రాంతాలలో (పంచదార విషయంలో) కొరతఏర్పడవచ్చును." ప్రత్యక్షంగా యుద్ధంలో చిక్కుకొనక పూర్వమే రవాణా పద్ధతులు యిలా వుంటే, యుద్ధ పరిస్థితులలో రవాణా సమస్య యెంత భీకర సమస్యగా మారుతుందో, దానివల్ల కరువు సమస్య ఎంత తీవ్రమవుతుందో, ఊహించుకొనవచ్చును.

జూలైలో ఢిల్లీనుండి వచ్చిన వార్త పత్రికారము, "సరియైన రవాణా సౌకర్యాలుంటే పంచదార కొరత యేర్పడనే యేర్పడదు" సౌకర్యాలు సరిగా లేవంటే, బాధ్యత ప్రభుత్వానిదే!

ఇంకొక విషయ గూడా వుంది; దేశంలోని రహదార్లు, రైల్వేలు, కాలువలు అన్నీ శాంతి సమయానికి ఉపయోగపడేటట్లు నిర్మించబడినాయి. యుద్ధావసరాలకు యీ నిర్మాణం ఉపకరించుట లేదు. కొన్ని రైల్వేలు (గ్రాండు ట్రంక్ ఎక్స్‌ప్రెస్) సైన్యావసరాలకు, కొన్ని (జి; ఐ; పి; ఇ; ఐ; ఆర్;) విదేశములకు యెగుమతి, దిగుమతులకు గాను ఉద్దేశించి నిర్మించబడినాయి అన్ని రైల్వేలు, వాణిజ్య పంటలు (Commercial crops) పండు స్థలాలనుండి యెగుమతి రేవులైన బొంబాయి, కరాచీ, కలకత్తాలకు లేక, పారిశ్రామిక కేంద్రాలైన కాన్పూరు, ఢిల్లీ మొదలైన ప్రాంతాలకు నిర్మించబడ్డయి. వీటి ప్రధానాశయం ప్రత్తి, జనుము మొదలైన పరిశ్రమలకు ఉపయోగించే పంటలను విదేశములకు చేర్చుట. విదేశాలనుండి దిగుమతి అయ్యే సరుకులను వాణిజ్య కేంద్రాలకు చేర్చుట మాత్రమే. పారిశ్రామికంగాగాని, వ్యావసాయికంగాగాని, వెనుకబడియున్న రాయలసీమ వంటిప్రదేశాలు రైల్వేరోడ్లనిర్మాణంలో వెనుకబడిఉన్నాయి.

దోపిడీ వ్యాపారం

వర్తకులు, స్పెక్యులేటర్లు (వాయిదాబేరగాళ్లు) అమ్మటం, లాభాలుతీయటం, సహజంగా అధిక ధరలకు కనపడినా, దానివల్ల అరాజకం ఏర్పడే పరిస్థితులలో లాభాలను కూడా అరికట్టవలసి వస్తున్నది. కాని ప్రభుత్వమే దోపిడీవ్యాపారానికి దిగి, లాభాలు తీయుట కర్తవ్యంకాదు

బొంబాయిలో ప్రభుత్వానికి జొన్నలు పుట్టి 1 కి రు 38-0-0 చొ॥ దొరికేవి. కాని, ప్రభుత్వం పెట్టిన దుకాణాలలో పుట్టి 1 కి 57-0-0 చొప్పున టోకున, పైగా 1 కి 0-9-0 చొ॥ చిల్లరున అమ్మారు. అంటే చిల్లరన పుట్టి 1 కి రు 60-0-0 ల చొ॥ అమ్మారు. దీనివల్ల చిల్లరబేరంలో నూటికి 58-0-0 రూపాయలు, టోకుబేరంలో నూటికి రు 50/ చొప్పున లాభం తీస్తున్నారన్నమాట. కొన్ని రోజులకు ఈ చిల్లరబేరం ధర 0-0-0 నుంచి 0-5-3 కి తగ్గించారు. అంటే నూటికి 42 చొ॥ తగ్గించారన్నమాట. ఇదీ ప్రభుత్వం ఆహారపదార్థాలను పరిష్కరించే విధానం!

బెజవాడలో స్థానిక అధికారులు మరొక చిత్రమైన మార్గాన్ని అవలంబించారు. ప్రజాసామాన్యం యొక్క ఆందోళనవల్ల చవుకధరలకు దుకాణాలను తెరవవలసివచ్చింది. అందుకై షాహుకార్లను వత్తిడిచేసి 4 చౌక బియ్యపు దుకాణాలను తెరిపించింది. ఈ దుకాణాలకు పెట్టుబడి ఎక్కడిది? షాహుకార్ల నుంచిగాని, ప్రభుత్వంనుంచిగాని ఈ పెట్టుబడి రాలేదు. ప్రజలనుంచే దీన్ని వసూలుచేశారు! ప్రజలవద్ద నూటికి 0—1—0 వసూలుచేసి, ఆ డబ్బుతో దుకాణాలను తెరవాలన్నారు కాని ఇందులోగూడా షాహుకార్లు లాభసాటి వ్యాపారాన్నే చేశారు. రు 1 కి 0—0—3 చొప్పున నెలకు రు 16000/—లకు పైగా వసూలుచేసి, కొంత స్వాహాచేసి, కొంతమొత్తాన్ని మాత్రం దుకాణాలను నడపటానికి ఉపయోగిస్తున్నారు. సబ్‌కలెక్టరు, సేల్సుటాక్సు ఆఫీసరుగార్లుగూడా ఈ చౌక డిపోలను నడిపించేవారిలో ఉన్నారని మరిచిపోగూడదు. ఈ దుకాణాలలో గూడా బియ్యం దొరకక కార్మికులు పడే బాధలను చెప్పటానికి వీలులేదు

తిండి దొంగలు

ప్రభుత్వంయొక్క అసమర్థత, రవాణా సౌకర్యాలు లేకపోవుట- ఇవే కారణమైతే పంటలు పండని ప్రదేశాలు బాధపడవలెనుగాని, పాడిపంటలకు నిలయమైన సర్కారులుగూడా ఆహారపదార్థాల కరువుకు ఎందుకు లోనగుతున్నాయి? దీనికి కారణం తిండి దొంగలే. ఎక్కడచూచినా "దొంగలున్నారు జాగ్రత్త" అనే హెచ్చరికలేగాని, బహిరంగంగా పట్టణాలలో, పల్లెలలోగూడా పెద్దమనుష్యులవలె తిరుగుతున్న ఈ తిండిదొంగలనుగూర్చి ప్రభుత్వం ఏమీ జోక్యం కలిగించుకోకుండా ఉండుటయే, మన జిల్లాలలో కరువుకు కారణం.

12—12—42 తేదీన మహారాష్ట్ర వాణిజ్య మండలి ముందు మాట్లాడుతూ, నలినీరంజన్ సర్కారు (ప్రభుత్వ వాణిజ్యశాఖ సభ్యుడు), దేశంలో దొంగవ్యాపారం అధికమవుతోందని తెలియజేశాడు

వరిపంటకు ప్రసిద్ధికెక్కిన కృష్ణా, గోదావరి జిల్లాలలోనే ప్రజలకు చాలినంత ధాన్యం లభించడంలేదు మామూలుగా జొన్నలు, రాగులు సమృద్ధిగాఉండే కర్నూలుబజారులలో 10—12—42 నుండి మచ్చుకైనా ఈ ధాన్యాలు దొరకటంలేదు.

ఈ విధంగా మాయమైన సరుకంతా తిండి దొంగలైన వ్యాపారస్థులచే నిల్వచేయబడింది. ఈమధ్య అక్కడక్కడా దాడి చేసిన ఆఫీసర్లు, నిల్వచేయబడ్డ ఈ సరుకులను బలవంతంగా స్వాధీనం చేసుకొనుటగూడా వింటున్నాం. బెజవాడలో 5000 టన్నులధాన్యాన్ని (10 లక్షల రూపాయల ఖరీదు కలవి), తాడేపల్లిగూడెం, పెంటపాడు గ్రామాలలో 15000 టన్నుల ధాన్యాన్ని, 5—12—42 తేదీన దక్కామ్యునిసిపల్ కమీషనరుగారిచే నిల్వచేయబడ్డ 30 బస్తాల పంచదారను, రహస్యంగా దాటవేసిన తరువాతగూడా (మిగతా 6 వ పేజీలో)

—కామ్రేడ్—
కంభంపాటి సత్యనారాయణ
—జూనియర్—

పరిష్కారబాధ్యత ప్రజలదే

అన్నిచోట్ల సప్లయికమిటీలు అవసరం

(5 పేజీ తరువాయి) 1000 మందికి సరిపోయే కిరసనాయిలు నూనెను కూచిపూడిలోనూ స్వాధీనంచేసుకోబడ్డయి.

ప్రభుత్వము : ప్రజలు

ప్రభుత్వం యీ విషయాన్ని గుర్తించక పోలేదు. 9—11—42 తేదీన రెవెన్యూబోర్డు ప్రెస్ నోటులో యీ విధంగా చెప్పబడింది:- "తంజావూరు, తిరుచునాపల్లి జిల్లాలలో ప్రభుత్వం ధాన్యాన్ని కొంటుంది అన్న గాలికబురుపై, షాహుకార్లు పెద్ద మొత్తం ధాన్యాన్నికొని నిల్వ చేసినట్లు తెలుస్తున్నది అందుచే ధరలు "పెరిగినాయి". కేంద్ర ప్రభుత్వంవారు ఒక ప్రకటనలో, "ఆహార పదార్థాలను లాభాల కొరకై పెట్టుబడిగా ఉపయోగించుటవల్లగూడ కొరత యేర్పడ్డది" అని తెలియజేశారు.

సరుకు దాచే షాహుకార్లు పట్టణాన్నంతా దొంగ మార్కెట్టుగా తయారుచేశారు. రెట్టింపు ధరలు యిస్తేనే సరుకు వున్న దంటారు లేకపోతే సరుకులేదంటారు. ఈ తిండిదొంగల వల్లనే కొరత యేర్పడుతోంది దళారులు, లోకు వ్యాపారస్తులు దీనికితోడై, సమయాన్ని కనిపెట్టి ప్రజల రక్తాన్నైనా పిండి, లాభాలపై లాభాలు సంపాదించ చూస్తున్నారు.

తిండి దొంగలను ప్రభుత్వం యెందుకు పట్టుకోలేకపోతోంది? ఏ విషయంలోనైనా సరే, ప్రజల కనుకూలమయే ప్లాను ప్రకారం యే పనినైనా విదేశ ప్రభుత్వం నిర్వహించ లేదు. ఉత్పత్తిలోనైనా సరే, పంపకంలోనైనా సరే, ప్రజలు, ప్రభుత్వ లెక్కలోకి రారు. అందుకనే ప్రభుత్వం తిండి దొంగలమీదనే ఆధారపడవలసి వస్తుంది. ఈ సంగతి యీ దొంగలకుతెలుసు అందుకనే, దొంగ వ్యాపారం యెన్ని క్రొత్త శాసనాలు చేసినా, రోజు రోజుకూ అధికమౌతోంది.

అవక తవక కంట్రోలు విధానం

జీవితావసరమైన వస్తువులకు యీ విధంగా కృత్రిమంగా కరువు ఏర్పడుతుంటే, ప్రభుత్వం నిర్లక్ష్యభావాన్ని వహిస్తోంది దొంగవ్యాపారాన్ని అరికట్టుటకు గాని, ఆహారపదార్థాలనుకంట్రోలు ధరలకు అమ్ముటకుగాని, ఆహారపదార్థాలను అధికంగా ఉత్పత్తి చేయుటకు గాని, ప్రభుత్వం సరియైన మార్గాలను అనుసరించడం లేదు

రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సరుకులకు (కిరసనాయిలు, కాగితం, నిప్పుపెట్టె, పంచదార) కంట్రోలు పెట్టింది. స్థానికంగా మరికొన్ని వస్తువుల ధరలు అక్కడక్కడా స్థానికాధికారులు కంట్రోలు చేశారు. ఫలితం: కంట్రోలు చేయబడ్డ సరుకు మార్కెట్టునుండి అంతర్ధానమవుతోంది. కంట్రోలువల్ల బయలుదేరుతున్న ఈరహస్యవ్యాపారాన్ని యెందుకని ప్రభుత్వం అరికట్టలేదో యిదివరకే తెలుసుకున్నాం.

బెజవాడలో గోధుమల కంట్రోలు ధర రు 1కి 4 సేర్లయితే, ఇచ్చేది 2శేర్లే పంచదార వీశె 1 కి 0-8-6 అయితే 0-15-0 కి ఇస్తున్నారు. కిరసనాయిల్ 0-3-9 అయితే అమ్మకపుధర 0-4-3 (అదయినా దొరికితేనే). అగ్గిపెట్టెలు పూర్తిగా మాయమైనాయి కాగితం, 8 పౌనులవి దస్తా 1కి 0-3-9 కంట్రోలుధర. అమ్మకపు ధర 0-8-0. ప్రభుత్వం యొక్క కంట్రోలుదాడికి, షాహుకార్ల తిరుగుదాడిఇది!

కాని షాహుకార్లు, తమ పెద్దపెద్ద అధికారులకు, ఉద్యోగులకు కంట్రోలుధరలకే ఇస్తారు ఏ వస్తువునైనాసరే శిక్షలు తప్పించుకోటానికి అధికారులకిచ్చే లంచం యిది! వెలుగోటులో ఈమధ్య లైసెన్సులేకుండా రహస్యంగా కిరసనాయిలు అమ్ముతున్న ఒక సాహుకారువద్ద 21 డబ్బాలు దొరికినయి. కాని కేసులేదు, ఏమీలేదు!

ఇది కాక

కంట్రోల్ గూడా తనయిష్టంవచ్చిన పదార్థాలకే వర్తింపచేసింది ప్రభుత్వం. దానివల్ల కలిగిన ఫలితం చూశాం. ఇక కంట్రోలుచేయబడని ధాన్యం విషయం ఏమిటి?

ముఖ్యమైన బియ్యం, జొన్నలు, అపరాలు మొదలైన ధాన్యాలకు కంట్రోల్ లేకపోవుట వల్ల, వీటిధరలు విపరీతంగా పెరిగిపోయినయి. ఫలితం, రాయలసీమలో బియ్యం రు 1 కి $2\frac{1}{2}$ సేర్లుగూడా దొరుకుటలేదు. బెజవాడలోబియ్యం కాసులు 26—0—0 వరకూ పెరిగినయి మిర్చి మణుగు రు 4 నుంచి రు 11 వరకూ; జొన్నలు రు 1 కి 16 నుంచి 8 సేర్లకు వచ్చింది; కందులు బస్తా 1కి రు 12 నుంచి రు 23 కు పెరిగినయి. పప్పునూనె వీ 1 కి 0—10 0 నుంచి 1—4—0 కు, చింతపండు వీ 1 కి 0—3—0 నుంచి 0—8—0 కు బెల్లం 0—4—0 నుంచి 0—9—0 కు పెరిగినాయి. బట్టల విషయం చెప్పనక్కరలేదు. అందరికీ తెలిసినవిషయమే

సప్లయి డిపార్టుమెంటు జబర్దస్తీ

ఈ జబర్దస్తీ అనేకరకాలుగా జరుగుతోంది. ఆహారపదార్థాల సమస్యను ఎవర్నో సంతృప్తికరంగా పరిష్కరించాలంటే పంపకం; ధరల కంట్రోలు విధానాలు సరియైన పద్ధతులను నిర్ణయించుటయే గాక, సప్లయిలను ఎక్కువచేస్తూ, ఉన్న సప్లయిలను సరిగా పంపకమయే పద్ధతినిగూడా అమలు జరపాలి. సప్లయిలను అధికంచేయాలనే విషయాన్నితరువాత చూద్దాం. ఉన్న సప్లయిలను ప్రభుత్వం ఎలా పంపకం చేస్తున్నదో చూడండి.

1 రైల్వేలను, రవాణా సౌకర్యాల నన్నిటినీ ప్రభుత్వ స్టాకులను రవాణా చేయుటకే ఉపయోగిస్తోంది ప్రజలకు కరువు పరిస్థితులు ఏర్పడినా లెక్కచేయుటలేదు

2. ప్రత్యేకంగా మిలిటరీ అధికారులు సరుకులు కొనుట జరుగుతోంది. సైన్యం కొరకు ఎంత సరుకు కొనబడుతున్నదో గోప్యమైన విషయం. ఈ కొనేటప్పుడు స్థానికంగా నివసిస్తున్న ప్రజల అవసరాలను గురించి ఏ మాత్రమూ ఆలోచించుట లేదని, ప్రభుత్వ అనుకూల పత్రిక యైన "టైమ్సుఆఫ్ ఇండియా" పత్రికయే వ్రాస్తోంది. పైగా మిలిటరీ అధికారులు, ప్రభుత్వం అధికధరలకు సరుకులను కొనుటవల్ల, సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతాయి అనగా సివిల్, మిలిటరీ సప్లయిలకు మధ్య సహకారంలేకపోవుటయేగాక, సివిల్ అవసరాలే గుర్తింపబడుటలేదు ఫలితం ప్రజల పాలిట కరువే!

3. మనరాష్ట్రమ్నుంచి ధాన్యం బయటకు, లైసెన్సులు లేకుండా పంపగూడదని నిషేధించింది. బాగానేవుంది, కాని, సిలోనుకు, తిరువాన్కూరు, కొచ్చిన్ మొదలైన ప్రాంతాలకు ప్రభుత్వమే పంపుతోంది. ఈ పంపేముందు, వివిధ జిల్లాలలో ఉత్పత్తి అయ్యేధాన్యమెంతో, స్థానికంగాఆజిల్లాలోని ప్రజలకెంతఅవసరమో ఆలోచించకుండా, గుంటూరు, కృష్ణా, గోదావరి జిల్లాలనుండి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయుటకు కోటాలను నిర్ణయించి, ఈ సప్లయిలను నిర్వహించుటకు ఒక ధాన్యపుఆఫీసర్‌ను (Grain officer) నియమించింది ప్రభుత్వం.

ధాన్యంకొనే ఆఫీసరు

ఈ ధాన్యపు ఆఫీసరుగారిని గురించి ప్రతి రైతుకు తెలుసు. జిల్లా మొత్తపుఉత్పత్తిని గురించి గాని, ప్రజలకెంతఅవసరమో అనే విషయాన్ని గురించిగాని, ఒక ప్లాను లేకుండా ఇష్టాఇష్టాలమీద, ఇతర కారణాలమీద ఆధారపడి ఈ ఆఫీసరుగారు ప్రయారిటీ సర్టిఫికెట్లును ఇస్తూ సప్లయిలను చేస్తూవుంటారు ఒక ఉదాహరణను చూడండి:-

హొస్పెట్టు (రాయలసీమ) నుంచి బియ్యం సప్లయికై బెజవాడ ధాన్యపుఆఫీసరుగారివద్ద రు 7250/- లు హొస్పెట్టు కోఆపరేటివ్ స్టోర్సు తరఫున డిపాజిట్‌చేయబడి వి దీనికి కారణం రాయలసీమలో బయలుదేరిన కరువే డిపాజిట్ చేసింది 12-11-42 తేదీన. నెలరోజులు గడిచినా సప్లయి జరుగలేదు. దీనివిషయం కనుక్కొనుటకు ప్రత్యేకంగా ఒకవ్యక్తివచ్చినా తయారులో లేవు. 18-12-42 తేదీన ఏలాగయితేనేం 1000 మణుగుల బియ్యం కొనుటకు గుత్తపల్లెరుకు ప్రయారిటీ సర్టిఫికెట్ ఇవ్వబడింది, అక్కడికి వెళ్తే ముక్కిపోయిన బియ్యం చూపబడ్డాయి. కావలసిన బియ్యం ఇంచిభోగాలు. మామూలు రేటుకు గాకుండా మణుగుకు 1 రూపాయి హెచ్చుఇస్తేనే ఆరకం బియ్య సప్లయి చేయబడుననీ, దానికి 1 వారం రోజులుపడుతుందనీజవాబు ఇలాఉంది ధాన్యపు ఆఫీసరుగారి సప్లయి. ఈ విషయాన్ని గురించి మాట్లాడుటకు కలెక్టరుగూడా నిరాకరించాడు. ఈలోపల రాయలసీమలో ప్రజలు మాడిపోతున్నా, సిలోనుకు మద్రాసు కావలసిన ధాన్యం కృష్ణాజిల్లానుంచి గూడా సప్లయిచేయబడుతోంది. ఇంతేగాక ధాన్యపు ఆఫీసరుగారి సప్లయి అంతా దళారీలమీద ఆధారపడి ఉందని చెప్పటానికి ఎన్నోకారణాలు ఉన్నాయి.

ఉత్పత్తి లోటు

పై కారణాలన్నీ గాక, కరువుకు, ఇంకో ముఖ్యకారణం ఉత్పత్తిలోని లోటు ఇంగ్లండులోని ఉత్పత్తి ఎక్కువగా జరుగుటకు, ప్లాను ప్రకారం సాగించుటకు 10 కోట్ల పౌనులు ప్రభుత్వమే సహాయం ఇస్తోంది. అలాంటిది ఇక్కడ లేదు. మామూలుగా జరిగే ఉత్పత్తియే ప్లాను ప్రకారం సాగుటలేదు. ఇక అధికంగా ఉత్పత్తి చేసేవిషయాన్ని గురించి చెప్పనక్కరలేదు అధికోత్పత్తికి సహాయం, సౌకర్యాలు అలాగుంచి, ప్రభుత్వోద్యోగులే అనేక కష్టాలను కలిగిస్తున్నారు.

పైకారణాలతోను, ప్రజాసంస్థలయొక్క సూచనలను ప్రభుత్వం నిరాకరించుట గూడా మరొక కారణం.

ప్రభుత్వ పాలసీ

ప్రభుత్వ పాలసీయొక్క సారాంశమంతా ఒక చిన్న సూత్రం మీద ఆధారపడియుంది. "ధరలు హెచ్చితే, డిమాండు తగ్గుతుంది - అప్పుడు సప్లయి డిమాండు సరిపుచ్చుకుంటయి —" ఇదే ఈ ప్రభుత్వం యొక్క ఆర్థిక సూత్రం. అందుకని ప్రభుత్వమే ఎక్కువ ధరలకు సరుకును కొనుట ప్రారంభించింది. దీనికి కావలసిన కరెన్సీ తయారు చేస్తోంది. ఫలితం ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతుంది గాని, డిమాండు సప్లయిలు సరిపుచ్చుకొనుటలేదు సప్లయిలు లేక ప్రతిచోట కరువు బయలు దేరుతోంది. ప్రజలను లెక్కలోకి తీసుకోకుండా పైవర్గాలవారి లాభాలను, ప్రభుత్వ అవసరాలను మాత్రం గుర్తించే బూర్జువా అర్థశాస్త్రవేత్తల సూత్రాలయొక్క ఫలితం— క్షామం, కరువు, సంక్షోభం, అరాజకం.

పరిష్కార మార్గం

ప్రభుత్వ ఆర్థిక విధానం, ధరల కంట్రోల్ పద్ధతులే కరువుకు ముఖ్యకారణమని తెలుసుకున్న తరువాత, ఆ ప్రభుత్వమే ఈసమస్యను పరిష్కరించలేదనే విషయం స్పష్టమే పైగా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రతిమార్గమూ పరిస్థితి ఇంకా విషమంచేస్తోంది

ఒక ఉదాహరణచూడండి : రవాణావిషయాలన్నీ లోగడ పూర్తిగా రైల్వే డిపార్టుమెంటుకే వదలినప్పుడు, బుకింగుకు సంబంధించిన ప్రియారిటీ మొదలైన విషయాల్లో ఉదిన లంచగొండి తనం మొదలైన అత్యాచారాలు ఇప్పుడు, రైల్వే అధికారులకు బదులు ఏర్పరచబడిన ధాన్యపు ఆఫీసర్లే చేస్తున్నారు. అధికారవర్గంలో ఎన్ని చేతులు మారినా, అన్యాయం అరికట్టబడలేదు. కనుక ఈ సమస్యను వెంటనే ప్రజలు, తమ చేతులలోకి తీసుకోవాలి ప్రతిగ్రామంలో, ప్రతి పట్టణంలో ఆహార సప్లయి కమిటీలను ప్రజలే ఏర్పరచి, ఉత్పత్తి పంపకమునకు సంబంధించిన అన్ని విషయాలను తనిఖీచేసూ పనిని ప్రారంభించాలి. అమ్మకం, కొనుగోలు, నిలవ రవాణా అన్ని సమస్యలనూ ఈ కమిటీలే పరిష్కరించినపుడు, కరువు నివారణ తప్పదు. నివారణకు ఇదిఒక్కటే సరియైనమార్గం.

మనదేశ , మన ప్రజలు జీవించాలంటే, దేశరక్షణ జయప్రదంగా జరగాలంటే ఆహార సమస్య పరిష్కారం కావాలి. ప్రజాబలం, ఐక్యత, చైతన్యం, ఆహార కమిటీలద్వారా అభివృద్ధి అయినకొలదీ, ఈ ప్రభుత్వమునే నిర్బంధించి, కరువును నివారింప వచ్చును అందుకె ఈ క్రింది కార్యక్రమానికి వెంటనే పూనుకోవాలి

కార్యక్రమం

1. ప్రతిగ్రామంలో, పట్టణాలలో ప్రతి వార్డులోనూ వెంటనే ప్రజల ఆహార సప్లయి కమిటీలను ఏర్పరచి, ఆహార పదార్థాలఉత్పత్తి పంపకం, మొదలైన అన్నిసమస్యలను పరిష్కరించుటకు పూనుకోవాలి.

2 ఆహారసప్లయి కమిటీలు పనిచేయుటకై, అవసరమైన ప్రజల వలంటీరుదళాలను గూడా ఏర్పరచవలెను.

3 స్థానికంగా అక్కడి ప్రజలకు ఆహార పదార్థాలు ఎంతకావాలో నిర్ణయించి, సరిపోయినది పోగా మిగిలినదాన్నే ఎగుమతులకు వదలాలి.

4 స్పెక్యులేషన్ వ్యాపారాన్ని, దళారీల నిల్వలను అరికట్టుటకు వెంటనే తీవ్రమైన, ఎవరుతెగినటువంటి ప్రజాందోళన ప్రారంభించి అట్టివారిపై చర్యతీసుకొనుటకు, రహస్యంగా నిల్వచేయబడ్డ స్టాకులను స్వాధీనపరుచుకొనుటకు ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలి.

5 ఒకేసారిగా ఉవ్వెత్తుగా పెరిగిపోయిన విపరీతపు ధరలను తగ్గించు ట్లు ప్రభుత్వాన్ని నిర్బంధించాలి

6 మ్యునిసిపాలిటీలచేతగాని, ప్రభుత్వం చే గాని చౌక డిపోలను విరివిగా ఏర్పాటుచేయించి, వాటివల్ల వచ్చే నష్టాన్ని ప్రభుత్వమే భరించేటు చేయాలి ప్రతివార్డుకు డిపోలను పెట్టి, రేషనింగ్ పద్ధతిమీద అవార్డు ప్రజలకు ఆహార పదార్థాలను సప్లయి చేయాలి

7 వ్యాపారస్థులు కొనే సరుకంతా బహిరంగంగా కొట్లలోగాని, ప్రభుత్వ గోదాన్సులోగాని నిలవ చేయునట్లు నిర్బంధించి ఆహార కమిటీలు తనిఖీచేయాలి.

8 మిలిటరీ అధికారులు సొంతంగాఇష్టం వచ్చిన ధరలకు కొనటం ఆపుచేయాలి. వారికిగూడా కంట్రోల్ రేట్లకే సరుకును సప్లయి చేస్తూ, సివిలియన్, మిలిటరీ అవసరాలను సమన్వయం చేయాలి.

9 రైల్వేరవాణాను, రహదారి సదుపాయాలను సరిగా అర్రేంజు చేయాలి రైల్వే బోర్డుకు, సివిల్ అధికారులకు మధ్య సహకారం ఉండాలి.

10 అధికఉత్పత్తికి నేడు ప్రభుత్వం అవలంభిస్తున్న విధానం నిరుపయోగం. అ. భా. రైతు సంఘ సూచనలను అంగీకరించి, అమలు జరిపేట్లు చేయాలి.

11. రాష్ట్రంలో నూతనప్రాజెక్టులు నిర్మించుటకు వెంటనే పూనుకోవాలి. ఉదాహరణకు తుంగభద్ర, భవానీ, సంగమేశ్వర ప్రాజెక్టులు రాయలసీమ ప్రాంతాల సమస్యను తీర్చగలవు.

పై కార్యక్రమాన్ని అనుసరిస్తూ, ప్రభుత్వ పాలసీని ఎదుర్కొని, అధికధరలకు వ్యతిరేకంగానూ, తిండి దొంగలను మాపుమాపుటకు, దళారీ, స్పెక్యులేటర్లకువ్యతిరేకంగానూ, ఆహార కమిటీలద్వారానూ వెన్నెపరాపోరాటాలు, అధికోత్పత్తికిచేసే ప్రయత్నాలు- (మిగతా 8వ పేజీలో)

★ ఇదీ మార్గం

వరికోతల కూలీ సమస్యా పరిష్కారం

కామ్రేడ్

చంద్ర రాజేశ్వరరావు

మంగళాపురం గ్రామంలో సుమారు 2500 యకరాల భూమి వుంది. 1000 మంది కూలీలు వున్నారు. కొంతమంది కూలీలు యితర గ్రామాలకు పోయి కోతలుకోయడం, యితర గ్రామాలనుండి కొంతమంది కూలీలు కూడ యిక్కడకు వచ్చి పనిజేయడం, అలవాటుగా వుండేది. పైగా కూలీలు 11 గంటలకు పనికి బయలుదేరడంవల్ల, యిక్కడనుండి బయటగ్రామాలకు వెళ్ళే కూలీలకన్నా ఇక్కడకు రైతులు చాల యెక్కువమంది కూలీలను తీసుకువచ్చేవారు. కూలి రేటు ఒక విధంగా వుండేదిగాదు. ప్రారంభములో పురుషునికి 0—4—0, స్త్రీకి 0—3—0; తరువాత 0—5—0, 0—4—0; చివరికి మరల 0—4—0, 0—3—0 ఇలావుండేది. ఇతరగ్రామాల కూలీలు తక్కువ కూలికిరావడం, ఉన్నభూమితోపోల్చితే కూలీల సంఖ్య యెక్కువగా ఉండటంవల్లనూ, కూలి రేటు తక్కువగా వుండేది.

పార్టీ సభ్యులు సానుభూతిపరులు, కూలి రేటు పెంచి యీ గ్రామ కూలీలు యితర గ్రామాలకు కూలికి పోకుండా చెయ్యాలని, ఇతర గ్రామాలనుండి కూలీలు వచ్చి పోటీ జేసి కూలి తగ్గించకుండా చూడాలని, కోతల సమయానికి 4 మాసాలపూర్వమే నిశ్చయించుకొన్నారు. అప్పటినుండి రైతుల్లోను, కూలీలలోను వ్యక్తిగతంగా తీవ్ర ప్రచారం జేశారు. కోతలసమయానికి కొద్ది రోజుల పూర్వం రైతులనుసమావేశపరిచారు. మన దేశానికి రానున్న జపానుదాడి ప్రమాదాన్ని గూర్చి, దేశాన్ని జపాను దాడినుండి రక్షించడానికి, జాతీయ ప్రభుత్వాన్ని సంపాదించడానికి జాతీయైక్యత సాధించాల్సిన అవసరాన్ని గూర్చి విపులంగా చెప్పారు. జాతీయైక్యతలో రైతుకూలీ సామరస్యం యెంత ప్రధానస్థానం వహిస్తుందో స్పష్టపరచారు. కూలి యెంత తక్కువగా వుందో నచ్చజెప్పి, కూలి యెక్కువ చెయ్యాలనీ, ఇక్కడ కూలీలే సరిపోతారనీ, యితర గ్రామ కూలీలను తీసుకురాకుండా యీ కూలీల చేతనే పని చేయించుకొమ్మని ఉద్బోధించారు. ఈ కూలీలు 11 గంటలకు పనిలోనికి బయలు దేరడంవల్ల కూలీలు చాలరనీ, అందుచేత బయటనుండి కూలీలను తీసుకురావలసి వస్తున్నదనీ రైతులు చెప్పారు కూలీలు 9 గంటలకే బయలుదేరేటట్లు చేస్తామని హామీ ఇచ్చాము. 9 గంటలకు ఇళ్ళవద్దనుండి బయలుదేరి 6 గంటలవరకు పనిచేయడానికి, మధ్య ఒక గంట విశ్రాంతికి యివ్వడానికి (అనగా 7 గంటల వికరమైనపని), పురుషులకు 0—10—0 స్త్రీకి 0—9—0 కూలి యివ్వడానికి పెద్ద రైతులతో సహా రైతు లందరూ యేకగ్రీవంగా అంగీకరించారు. పొయిలోనికి పుల్లలు యీ సంవత్సరం జాగ్రత్త చెయ్యలేదనీ, వచ్చే సంవత్సరంనుండి యిస్తామని వాగ్దానము చేశారు. 11 గంటలకు బయలుదేరేవారికి పురుషునికి 0—6—0, స్త్రీకి 0—5—0 నిర్ణయించబడినది.

ఈ నిర్ణయాన్ని గ్రామంలో వున్న 6 కూలి పేటల్లో మీటింగులుపెట్టి ప్రచారం చేశాం. ఒక్క మాలపేటలోవారు తప్ప మిగతా కూలీలందరూ సంతోషంగా అంగీకరించారు. వారు మాత్రం తాము వరిపన తెచ్చుకునే వారమనీ, 11 గంటలకే బయలుదేరుతామనీ చెప్పారు. తరువాత కొన్ని రోజులకు వీరిలో చాలమంది 0—10—0, 0—9—0 పద్ధతిని స్వీకరించారు. 9 గంటలకు కూలీలను బయలుదేరదీయడానికి 6 కూలీ పేటలను పంచుకున్నాము. రోజూ 8 గంటలకే బయలుదేరి కూలీలను బయలు దేరదీసేవారం అయిదారు రోజులు గడిచిన తరువాత యీ టైముకు కూలీలే అలవాటుపడి మా అవసరం లేకుండానే వారంతట వారే టైముకు వెళ్ళిపోయేవారు. కూలీలు యెవరు ఖాళీగా వున్నారో తెలుసుకొని అవసరమైన రైతులకు కుదిర్చేవారం. కార్తీక మాసంలో రైతులవద్దనుండి కూలీలు గింజలు అప్పుగా తెచ్చుకొనుటచే, ఆ మొగమోటమి వలన కూలీలు ఎవరికి అత్యవసరమైతే వారికి పంపడానికి చిక్కులు వస్తూవుండేవి. ఈ కూలి నిర్ణయాన్ని భగ్నపరచడానికి కొన్ని ప్రయత్నాలు జరగకపోలేదు. అయితే రాజకీయంగా పార్టీకి సానుభూతిని చూపే రైతుల సహాయం వలన, యీ నిర్ణయానికి బద్ధులయి వుండి కూలి సంఘ గౌరవాన్ని కాపాడుకొమ్మని యీ విచ్ఛిన్న ప్రయత్నాలకు లొంగిపోవద్దనీ కూలీలను ఉద్బోధించడంవలన, ఆ ఆటంకాలను దాటగలిగాం. కూలి యివ్వడంలో కొంతమంది రైతులు తెచ్చిన కొన్ని పేచీలను సర్దగలిగాం. కోతలపని చాలవరకు అయిపోయినది. కూలి నిర్ణయాన్ని దరిజేర్చాం. బయట గ్రామాలనుండి చాల కొద్దిమంది కూలీలు వచ్చారు. వారుగూడ యీ నిర్ణయాన్నే అనుసరించారు.

ఫలితాలు

1. కూలీలలో ఆత్మ విశ్వాసం, ఆత్మగౌరవము హెచ్చింది కూలీ సంఘం పార్టీమెడల విశ్వాసం అనేకరెట్లు యెక్కువ అయింది. 15 రోజులలోనే బలమైన కూలీ సంఘానికి పునాది యేర్పడింది. కూలీలలో వారిలోవారికి పోటీ చాలవరకు పోయింది.

చుట్టుపట్ల గ్రామాలలో కూలీలమీదగూడ ఈ ప్రభావం పడింది. వారుగూడ ఆయాగ్రామాలలో కూలీ హెచ్చించుకొన్నారు. చుట్టుపట్ల గ్రామాలలో ఈ నిర్ణయాన్ని మనపర్కర్లు ప్రచారం చేయడంవలన మాగ్రామ కూలీలతో వారు పోటీచేయడం మానుకున్నారు. ఇటువంటి ప్రజాసమస్యలు తీసుకున్నప్పుడు కొద్ది రోజులలోనే బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించగలమని రూఢిఅయింది.

2. రైతులలో పార్టీ సభ్యులయెడల విశ్వాసము గౌరవము ఇనుమడించింది. మీరు తీసుకున్న బాధ్యతను నిర్వహించగలరనే నమ్మకం కుదిరింది. ఈ విధంగా బలమైన రైతుసంఘమునకుగూడ పునాది ఏర్పడింది.

3. రైతుల కూలీల మధ్య ఇదివరకుండే అవిశ్వాసము స్పర్ధ చాలవరకు తగ్గి, సామరస్యం కొంతవరకు ఏర్పడింది.

4. పార్టీ సభ్యులలోనూ సానుభూతిపరులలోనూ సమస్యలను పరిష్కరించగలమనే ఆత్మవిశ్వాసం గట్టితనం ఎక్కువ అయినవి.

గుణపాఠాలు

1. పనిసమయాన హఠాపుడి పడకుండా, ముందునుండి ప్రచారంజేసి రైతుయువకులను సానుభూతిపరులైన రైతులను కూడగట్టితే, సమ్మెల అవసరం లేకుండానే కూలీసమస్యను పరిష్కరించవచ్చు.

2 కూలీలను అవసరమయిన వారికి సర్దడానికి వారి నందరినీ దగ్గరదగ్గరగా ఉండేవారిని కలిపి ముఠాలుగా ఏర్పరచాలి. ఆఫీసుపెట్టి కూలీలు అవసరమైన రైతులు అక్కడికి వచ్చి తెలియపరచేటట్లు చెయ్యాలి. ఇందుకు పార్టీయే వడ్లు ప్రోగుజేసి తమ బాధ్యతమీద కూలీలకు కార్తిక మాసంలో అప్పులిచ్చి, రైతులకు వ్యక్తిగత మొగమోటములు పోగొట్టాలి.

3. ఈ వర్తిడిలో వర్తకులు బియ్యము ఖరీదు విపరీతంగా పెంచారు. అందువలన ఈ రోజులలో బియ్యపు కొట్టు పెట్టడం అవసరం.

4. పార్టీ, బలమైన ప్రజాసంఘాలు నిర్మించడానికి అటువంటి ప్రజాసమస్యలను తీసుకొని పరిష్కరించాలి.

5. పార్టీ సభ్యులు ఆగ్రామములోని కూలీపేటలను విభజించుకొని, రోజూ ఆయా పేటలలోని కూలీలతో అవినాభావ సంబంధం ఏర్పరచుకొని, ప్రతి దినము వచ్చేసమస్యలను పరిష్కరిస్తూ, విచ్ఛిన్న ప్రయత్నాలను భగ్నం చెయ్యాలి.

6. ఒక గ్రామంలో కూలీసమస్య పరిష్కరించాలంటే ఆగ్రామ కూలీలను ఆర్గనైజుచేస్తే చాలదు, చుట్టుపట్ల గ్రామాల కూలీలతో ప్రచారంజేసి పోటీకి రాకుండా చెయ్యాలి

అన్నా షుబ్యేనాక్

(4 వ పేజీ తరువాయి)యువతులు, తండ్రుల, సోదరుల భుజాలుకలిపి గెరిల్లా దళాలలో పోరాడుతున్నారు. వారుబయొనట్లు, గ్రెనేట్లు, దేశపటములు. వర్తుల లేఖనిని ఉపయోగించుట నేర్చుకున్నారు. గెరిల్లాపురుషులతోబాటు వంతెనలు ధ్వంసంచేయుట, జర్మన్ సైనిక కార్యాలయముల తగులబెట్టుట శత్రుటాంకులమీద ప్రమాదకరమైన సీసాలు విసరుటయందు నేర్పరులయారు. వారు అడవులలో నివసిస్తారు. గాయపడ్డవారికి శుశ్రూషచేస్తారు. ఆహారం వండిపెడతారు. బట్ట లుతుకుతారు. సోవియట్ స్త్రీ చేయలేనిదేం?

మాస్కోనుంచి వచ్చే ప్రతిమాటను అతి శ్రద్ధతోవింటూ ఒక సాయంకాలం రేడియో సెట్టుముందు కూర్చున్నారు. అకస్మాత్తుగ అన్నా ముఖం వికసించింది. రేడియో ప్రచురణ కర్త ఇలా చెప్తున్నాడు

"సోవియట్ యూనియన్ వీరుడు, విమాన విధ్వంసకుడు, విక్టర్ తలాలిఖిన్, గెరిల్లా యువతి అన్నా షుబ్యేనాక్ కిచ్చే సందేశాన్ని వినండి"

"అన్నా ఇది నీకు చెప్ప బడుతున్నది. అన్నా........ "కామ్రేడ్సు అంతా గొల్లుమన్నారు. అయితే అన్నా ఇదివరకే ముందుకు ముందుకు జరిగి కూర్చుంది. నిశ్శబ్దంగాఉంది. చెట్ల ఆకుల కదలిక వినబడేంత నిశ్శబ్దం.

"ప్రియమైన కామ్రేడ్ ! అన్నా షుబ్యేనాక్! నేచెప్పేది వింటున్నావా ? విక్టర్ తలాలిఖిన్ మాట్లాడేది." తలవనితలంపుగా అన్నా "ఔను వింటున్నాను"అని గొణిగిందినెమ్మదిగా. ఆమె హృదయంవేగంగాకొట్టుకోవటంమొదలెట్టింది.

"నీవు నన్నెప్పుడు చూడలేదు నేనుకూడ నిన్ను చూడలేదు; యువక వైమానికుడను. నీవు గొరిల్లా యువతివి. మనిద్దరంబంధువులం. ఆయుధపాణులైన కామ్రేడ్స్‌ం. అన్నా! నీ కరస్పర్శ చేస్తున్నాను నా స్నేహితులందరి తరపున సోవియట్ వైమానికులతరపున నీకు ధన్యవాదాలు—" షుబ్యేనాక్ సిగ్గుచెందింది ఆమె హృదయం ఆనందంపొందింది ప్రజలు తనకు ధన్యవాదాలు చెప్తున్నారు. ఆమె ఎఱ్ఱ సైన్యమే కృతజ్ఞత తెల్పుతోంది!

"జర్మన్ ఫాసిస్టులను నాశనం చేయుటకు రెడ్ఆర్మీకి తోడ్పడే అందటి గెరిల్లాలకు, నీకు, ధన్యవాదాలు. గెరిల్లా యువతీయువకులారా! రెడ్ఆర్మీ సేనానాయకులం, యోధులం మీరు ధైర్యంగా పోరాడేయుద్ధగమనాన్ని తిలకిస్తున్నాం. ప్రతిసారి గెరిల్లాదళాలు ఫాసిస్టుల విమానాశ్రయాలను తగలబెట్టారనీ, సైనిక కార్యాలయాలను తగులబెట్టారనీ, పెద్ద పెద్ద గోతులలోకి హిట్లరు టాంకుల పడగొట్టారనీ, విని సంతసిస్తున్నాం. మీరంటే మాకుగర్వం. కాని ఇంకా మనం ఈకసాయివాళ్లపై గట్టి దెబ్బతియ్యాలి."

"అన్నా షుబ్యేనాక్! నీవు అనేకమంది ఫాసిస్టులను తుపాకిగుండ్లకెఱజేశావు. యువకులు, యువతులు నీ అడుగుజాడల ననుసరిస్తున్నారు. అందుకు నేను గర్వపడుతున్నాను. గెరిల్లాదళంచే నిర్ణయింపబడ్డ మిలిటరీ పనిమీద నీవు కాలిబాటను పోయినా, గుఱ్ఱము మీద పోయినా, అడవిలో పోతున్నా, బురదనేలను పోతున్నా, నేను నా దేగవిమానంతో నీతో వుంటానని జ్ఞాపకముంచుకో! మనిద్దరిమీద ఒకే తారలు ప్రకాశిస్తున్నాయి. అన్నా! మన మీద ఒకే సోవియట్ ఆకాశముంది. నే చెప్పునది వింటున్నావా? అన్నా!"

"నేను వింటున్నాను" అందిఈసారిపెద్దగా. అయితే అకస్మాత్తుగ కీచుమని ధ్వని, ఈల వినబడింది. ప్రకటనకర్త మాటలు ఏమీ వినబడుటలేదు ఏమిటిది? ఏమిజరిగింది? ఎటువంటి అమర్యాద? ప్రతిమాట ఎంత హృదయంగమంగా ఉంది? మరల వినబడుతున్నది.

"అభివందనాలు! అన్నా! యువకకమ్యూనిస్టు కాంగ్రెసుకుమనప్రియరాజధానిమాస్కోవద్ద మనిద్దరం కలుసుకొందామని గట్టిగ నమ్ముతున్నాను అప్పుడు మనిద్దరం కరస్పర్శ చేసుకుందాం. ఒకవేళ మనం ప్రియమైన మాతృభూమికొరకు, విశ్వ మానవ సౌఖ్యం కోసం చావవలసియుంటే మన కామ్రేడ్సు, సోవియట్ యువకులు, యువతులు మనల జ్ఞప్తికి తెచ్చుకున్నప్పుడు మనలగూర్చి యిలా అంటారు

"విక్టర్ తలాలిఖిన్ ఆకాశంమీద వృధాగా యెగురలేదు! అన్నా భూమిమీద తినుటకు గాదు పుట్టింది! గెరిల్లా కామ్రేడ్సు! ముందుకు నడవండి, శత్రువుమీద దుముకండి. యుద్ధం చేయండి."

అన్నా షుబ్యేనాక్ ఒక్క గంతువేసింది. ఆమె నేత్రాలు ఆనందంతో ప్రకాశించాయి.

"కామ్రేడ్స్! యువతుల్లారా! క. యు. సం. సభ్యులారా! ఈ ప్రపంచంలో జీవించడం యెంత సుఖం! నేను జీవించాలని కోరుతున్నాను. జీవించు........జీవించు........ నాకోసంమీమీద దయచూపరు నీచులు........" స్నేహితుల కరస్పర్శ చేస్తూ అంది.

"షుబ్యేనాక్! మనం సేనానాయకుని వద్దకు పోదాం!" "గస్తీకిపదండి" అని యెవరో అన్నారు. అన్నా షుబ్యేనాక్ పరుగుతీసింది.

— "సోవియట్ హిరాయిన్సు"నుండి

(5 పేజీ తరువాయి) 1000 మందికి సరిపోయే కిరసనాయలు నూనెను కూచిపూడిలోనూ స్వాధీనంచేసుకోబడ్డాయి.

ప్రభుత్వము : ప్రజలు

ప్రభుత్వం యీ విషయాన్ని గుర్తించక పోలేదు. 9—11—42 తేదీన రెవెన్యూబోర్డు ప్రెస్ నోటులో యీ విధంగా చెప్పబడింది:- "తంజావూరు, తిరుచునాపల్లి జిల్లాలలో ప్రభుత్వం ధాన్యాన్ని కొంటుంది అన్న గాలికబురు పై, షావుకార్లు పెద్ద మొత్తం ధాన్యాన్నికొని నిల్వ చేసినట్లు తెలుస్తున్నది అందుచే ధరలు పెరిగినాయి". కేంద్ర ప్రభుత్వంవారు ఒక ప్రకటనలో, "ఆహార పదార్థాలను లాభాల కొండ్రై పెట్టబడిగా ఉపయోగించుటవల్లగూడ కొరత యేర్పడ్డది" అని తెలియజేశారు.

సరుకు దాచే షావుకార్లు పట్టణాన్నంతా దొంగ మార్కెట్టుగా తయారుచేశారు. రెట్టింపు ధరలు యిస్తేనే సరుకు వున్నదంటారు లేకపోతే సరుకులేదంటారు. ఈ తిండిదొంగల వల్లనే కొరత యేర్పడుతోంది దళారులు, బోకు వ్యాపారస్తులు దీనికితోడై, సమయాన్ని కనిపెట్టి ప్రజల రక్తాన్నైనా పిండి, లాభాలపై లాభాలు సంపాదించ చూస్తున్నారు.

తిండి దొంగలను ప్రభుత్వం యెందుకు పట్టుకోలేకపోతోంది? ఏ విషయంలోనైనా సరే, ప్రజల కనుకూలమయే ప్లాను ప్రకారం యే పనినైనా విదేశ ప్రభుత్వం నిర్వహించ లేదు. ఉత్పత్తిలోనైనాసరే, పంపకంలోనైనా సరే, ప్రజలు, ప్రభుత్వంలెక్కలోకి రారు. అందుకనే ప్రభుత్వం తిండి దొంగలమీదనే ఆధారపడవలసి వస్తుంది. ఈ సంగతి యీ దొంగలకుతెలుసు అందుకనే, దొంగ వ్యాపారం యెన్ని కొత్త శాసనాలు చేసినా, రోజు రోజూకూ అధికమౌతోంది.

అవకతవక కంట్రోలు విధానం

జీవితావసరమైన వస్తువులకు యీ విధంగా కృత్రిమంగా కరువు ఏర్పడుతుంటే, ప్రభుత్వం నిర్లక్ష్యభావాన్ని వహిస్తోంది దొంగవ్యాపారాన్ని అరికట్టుటకు గాని, ఆహారపదార్థాలనుకంట్రోలు ధరలకు అమ్ముటకుగాని, ఆహారపదార్థాలను అధికంగా ఉత్పత్తి చేయుటకు గాని, ప్రభుత్వం సరియైన మార్గాలను అనుసరించడం లేదు

రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సరుకులకు (కిరసనాయిలు, కాగితం, నిప్పుపెట్టె, పంచదార) కంట్రోలు పెట్టింది. స్థానికంగా మరికొన్ని వస్తువుల ధరలు అక్కడక్కడా స్థానికాధికారులు కంట్రోలు చేశారు. ఫలితం: కంట్రోలు చేయబడ్డ సరుకు మార్కెటునుండి అంతర్ధానమవుతోంది. కంట్రోలువల్ల బయలుదేరుతున్న ఈరహస్యవ్యాపారాన్ని యెందుకని ప్రభుత్వం అరికట్టలేదో యివరకే తెలుసుకున్నాం.

బెజవాడలో గోధుమల కంట్రోలు ధర రు 1కి 4 సేర్లయితే, ఇచ్చేది 2శేర్లే పంచదార వీశె 1 కి 0-8-6 అయితే 0-15-0 కి ఇస్తున్నారు. కిరసనాయిల్ 0-3-9 అయితే అమ్మకపుధర 0-4-3 (అదయినా దొరికితేనే). అగ్గిపెట్టెలు పూర్తిగా మాయమైనాయి కాగితం, 8 పౌనులవి దస్తా 1కి 0-3-9 కంట్రోలుదర. అమ్మకపు ధర 0-8-0. ప్రభుత్వం యొక్క కంట్రోలుదాడికి, షావుకార్ల తిరుగుదాడిఇది!

కాని షావుకార్లు, తమ పెద్దపెద్ద అధికారులకు, ఉద్యోగులకు కంట్రోలుధరలకే ఇస్తారు ఏ వస్తువునైనాసరే శిక్షలు తప్పించుకోటానికి అధికారులకిచ్చే లంచం యిది! వెలుగోటులో ఈమధ్య లైసెన్సులేకుండా రహస్యంగా కిరసనాయిలు అమ్ముతున్న ఒక షావుకారువద్ద 21 డబ్బాలు దొరికినయి. కాని కేసులేదు, ఏమీలేదు!

ఇదికాక

కంట్రోల్ గూడా తనయిష్టంవచ్చిన పదార్థాలకే వర్తింపచేసింది ప్రభుత్వం. దానివల్ల కలిగిన ఫలితం చూశాం. ఇక కంట్రోలుచేయబడని ధాన్యం విషయం ఏమిటి?

పరిష్కారబాధ్యత ప్రజలదే

ముఖ్యమైన బియ్యం, జొన్నలు, అపరాలు మొదలైన ధాన్యాలకు కంట్రోల్ లేకపోవుట వల్ల, వీటిధరలు విపరీతంగా పెరిగిపోయినయి. ఫలితం, రాయలసీమలో బియ్యం రు 1 కి $2\frac{1}{2}$ సేర్లుగూడా దొరుకుటలేదు. బెజవాడలోబియ్యం కాసులు 26—0—0 వరకూ పెరిగినయి మిర్చి మణుగు రు 4 నుంచి రు 11 వరకూ; జొన్నలు రు 1 కి 16 నుంచి 8 సేర్లకు వచ్చింది; కందులు బస్తా 1కి రు 12 నుంచి రు 23 కు పెరిగినయి. పప్పునూనె వీ 1 కి 0—10 0 నుంచి 1—4—0 కు, చింతపండు వీ 1 కి 0—3—0 నుంచి 0—8—0 కు బెల్లం 0—4—0 నుంచి 0—9—0 కు పెరిగినాయి. బట్టల విషయం చెప్పనక్కరలేదు. అందరికీ తెలిసినవిషయమే

సప్లయి డిపార్టుమెంటు జబర్దస్తీ

ఈ జబర్దస్తీ అనేకరకాలుగా జరుగుతోంది. ఆహారపదార్థాల సమస్యను ఎవరొక్కరి తృప్తికరంగా పరిష్కరించాలనే పంపకం; ధరల కంట్రోలు విధానాలు సరియైన పద్ధతులను నిర్ణయించుటయే గాక, సప్లయిలను ఎక్కువచేస్తూ, ఉన్న సప్లయిలను సరిగా పంపకమయే పద్ధతినిగూడా అమలు జరపాలి. సప్లయిలను అధికం చేయాలనే విషయాన్నిట్లా వాతచూద్దాం. ఉన్న సప్లయిలను ప్రభుత్వం ఎలా పంపకం చేస్తున్నదో చూడండి.

1 రైల్వేలను, రవాణా సౌకర్యాలన్నిటినీ ప్రభుత్వ స్థావరాలను రవాణాచేయుటకే ఉపయోగిస్తోంది ప్రజలకు కరువు పరిస్థితులు ఏర్పడినా లెక్కచేయుటలేదు

2. ప్రత్యేకంగా మిలిటరీ అధికారులు సరుకులు కొనుట జరుగుతోంది. సైన్యం కొరకు ఎంత సరుకు కొనబడుతున్నదో గోప్య

అన్నిచోట్ల సప్లయికమిటీలు అవసరం

మైన విషయం. ఈ కొనేటప్పుడు స్థానికంగా నివసిస్తున్న ప్రజల అవసరాలను గురించి ఏ మాత్రమూ ఆలోచించుట లేదని. ప్రభుత్వ అనుకూల పత్రిక యైన "టైమ్సుఆఫ్ ఇండియా" పత్రికయే వ్రాస్తోంది. పైగా మిలిటరీ అధికారులు, ప్రభుత్వం ఉచితధరలకు సరుకులను కొనుటవల్ల, సరుకులధరలు విపరీతంగా పెరుగుతాయి అనగా సివిల్, మిలిటరీ సప్లయిలకు మధ్య సహకారంలేకపోవుటయేగాక, సివిల్ అవసరాలే గుర్తింపబడుట లేదు ఫలితం ప్రజల పాలిట కరువే!

3. మనరాష్ట్రాన్నుంచి ధాన్యం బయటకు, లైసెన్సులు లేకుండా పంపగూడదని నిషేధించింది. బాగానేవుంది, కాని, సిలోనుకు, తిరువాన్కూరు, కొచ్చిన్ మొదలైన ప్రాంతాలకు ప్రభుత్వమే పంపుతోంది. ఈ పంపేముందు, వివిధ జిల్లాలలో ఉత్పత్తి అయ్యేధాన్యమెంతో, స్థానికంగాఆజిల్లాలోని ప్రజలకెంతఅవసరమో ఆలోచించకుండా, గుంటూరు, కృష్ణా, గోదావరి జిల్లాలనుండి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయుటకు కోటాలను నిర్ణయించి, ఈ సప్లయిలను నిర్వహించుటకు ఒక ధాన్యపుఆఫీసర్ను (Grain officer) నియమించిందిప్రభుత్వం.

ధాన్యంకొనే ఆఫీసరు

ఈ ధాన్యపు ఆఫీసరుగారిని గురించి ప్రతి రైతుకు తెలుసు. జిల్లా మొత్తపుఉత్పత్తిని గురించి గాని, ప్రజల కెంతఅవసరమో అనే విషయాన్ని గురించిగాని, ఒక ప్లాను లేకుండా ఇష్టాఇష్టాలమీద, ఇతర కారణాలమీద ఆధారపడి ఈ ఆఫీసరుగారు ప్రయారిటీ సర్టిఫికెట్లను ఇస్తూ సప్లయిలను చేస్తూంటారు ఒక ఉదాహరణను చూడండి!-

హాస్పెట్టు (రాయలసీమ) నుంచి బియ్యం సప్లయికై బెజవాడ ధాన్యపుఆఫీసరుగారివద్ద రు 7250/- లు హాస్పెట్టు కోఆపరేటివ్ స్టోర్సు తరపున డిపాజిట్చేయబడి ది దీనికి కారణం రాయలసీమలో బయలుదేరిన కరువే డిపాజిట్ చేసింది 12-11-42 తేదీన. నెలరోజులు గడిచినా సప్లయి జరుగలేదు. దీనివిషయం కనుక్కొనుటకు ప్రత్యేకంగా ఒకవ్యక్తివచ్చినా తయారులో లేదు. 18-12-42 తేదీన ఏలాగయితేనేం 1000 మణుగుల బియ్యం కొనుటకు గుడివాడలోరకు ప్రయారిటీ సర్టిఫికెట్ ఇవ్వబడింది. అక్కడికి వెళ్తే ముక్కిపోయిన బియ్యం చూపబడ్డాయి. కావలసిన బియ్యం ఇంతదిగోగాలు. మామూలు రేటుకు గాకుండా మణుగుకు 1 రూపాయి హెచ్చుఇస్తేనే ఆరకం బియ్యం సప్లయి చేయబడుననీ, దానికి 1 వారం రోజులుపడుతుందనీజవాబు ఇలాఉ ది ధాన్యపు ఆఫీసరుగారి సప్లయి. ఈ విషయాన్ని గురించి మాట్లాడుటకు కలెక్టరుగూడా నిరాకరించాడు. ఈలోపల రాయలసీమలో ప్రజలు మాడిపోతున్నా, సిలోనుకు మట్టుకు కావలసిన ధాన్యం కృష్ణాజిల్లా నుండి గూడా సప్లయిచేయబడుతోంది. ఇంతేగాక ధాన్యపు ఆఫీసరుగారి సప్లయి అంతా దళారీలమీద ఆధారపడి ఉందని చెప్పటానికి ఎన్నోకారణాలు ఉన్నాయి.

ఉత్పత్తి లోటు

పై కారణాలన్నీ గాక, కరువుకు, ఇంకో ముఖ్యకారణం ఉత్పత్తిలోపలోటు ఇంగ్లండులోని ఉత్పత్తి ఎక్కువగా జరుగుటకు, ప్లాను ప్రకారం సాగించుటకు 10 కోట్ల పౌనులు ప్రభుత్వమే సాయం ఇస్తోంది. అలాంటిది ఇక్కడలేదు. మామూలుగా జరిగే ఉత్పత్తియే ప్లాను ప్రకారం సాగుటలేదు. ఇక అధికంగా ఉత్పత్తి చేసేవిషయాన్ని గురించి చెప్పనక్కరలేదు. అధికోత్పత్తికి సహాయం, సౌకర్యాలు అలాఉంచి, ప్రభుత్వోద్యోగులే అనేక కష్టాలను కలిగిస్తున్నారు.

పైకారణాలతోపాటు, ప్రజాప్రతినిధులయొక్క సూచనలను ప్రభుత్వం నిరాకరించుట గూడా మరొక కారణం.

ప్రభుత్వ పాలసీ

ప్రభుత్వ పాలసీయొక్క సారాంశమంతా ఒక చిన్న సూత్రం మీద ఆధారపడియుంది. "ధరలు హెచ్చితే. డిమాండు తగ్గుతుంది. అప్పుడు సప్లయి డిమాండు సరిపుచ్చుకుంటయి —" ఇదే ఈ ప్రభుత్వం యొక్క ఆర్థిక సూత్రం. అందుకని ప్రభుత్వమే ఎక్కువ ధరలకు సరుకును కొనుట ప్రారంభించింది. దీనికి కావలసిన కరెన్సీ తయారు చేస్తోంది. ఫలితం ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతుంది గాని, డిమాండు సప్లయిలు సరిపుచ్చుకొనుట లేదు సప్లయిలు లేక ప్రతిచోట కరువు బయలు దేరుతోంది. ప్రజలను లెక్కలోకి తీసుకోకుండా పైవర్గాలవారి లాభాలను, ప్రభుత్వ అవసరాలను మాత్రం గుర్తించే బూర్జువా అర్థశాస్త్రవేత్తల సూత్రాలయొక్క ఫలితం— క్షామం, కరువు, సంక్షోభం, అరాజకం.

పరిష్కార మార్గం

ప్రభుత్వ ఆర్థిక విధానం, ధరల కంట్రోల్ పద్ధతులే కరువుకు ముఖ్యకారణమని తెలుసుకున్న తరువాత, ఆ ప్రభుత్వమే ఈసమస్యను పరిష్కరించలేదనే విషయం స్పష్టమే పైగా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రతిమార్గమూ పరిస్థితి ఇంకా విషమంచేస్తోంది

ఒక ఉదాహరణచూడండి: రవాణావిషయాలన్నీ లోపల పూర్తిగా రైల్వే డిపార్టుమెంటుకే వదలినప్పుడు, బుకింగుకు సంబంధించిన ప్రయారిటీ మొదలైన విషయాల్లో ఉండిన లంచగొండి తనం మొదలైన అత్యాచారాలు ఇప్పుడు, రైల్వే అధికారులకు బదులు ఏర్పడబడిన ధాన్యపు ఆఫీసర్లే చేస్తున్నారు. అధికారవర్గంలో ఎన్ని చేతులు మారినా, అన్యాయం అరికట్టబడ లేదు. కనుక ఈ సమస్యను వెంటనే ప్రజలు. తమ చేతులలోకి తీసుకోవాలి ప్రతిగ్రామంలో, ప్రతి పట్టణంలో ఆహార సప్లయి కమిటీలను ప్రజలే ఏర్పరచి, ఉత్పత్తి పంపకమునకు సంబంధించిన అన్ని విషయాలను తనిఖీచేసూ పనిని ప్రారంభించాలి. అమ్మకం, కొనుగోలు, నిలవ రవాణా అన్ని సమస్యలనూ ఈ కమిటీలే పరిష్కరించినపుడు, కరువు నివారణ తప్పదు. నివారణకు ఇదిఒక్కటే సరియైనమార్గం.

మనదేశ, మన ప్రజలు జీవించాలంటే, దేశరక్షణ జయప్రదంగా జరగాలంటే ఆహార సమస్య పరిష్కారం కావాలి. ప్రజాబలం, ఐక్యత, చైతన్యం, ఆహార కమిటీలద్వారా అభివృద్ధి అయినకొలదీ, ఈ ప్రభుత్వమునే నిర్బంధించి, కరువును నివారింప వచ్చును అందుకె ఈ క్రింది కార్యక్రమానికి వెంటనే పూనుకోవాలి

కార్యక్రమం

1. ప్రతిగ్రామంలో, పట్టణాలలో ప్రతి వార్డులోనూ వెంటనే ప్రజల ఆహార సప్లయి కమిటీలను ఏర్పరచి, ఆహార పదార్థాలఉత్పత్తి పంపకం, మొదలైన అన్నిసమస్యలను పరిష్కరించుటకు పూనుకోవాలి.

2 ఆహారసప్లయి కమిటీలు పనిచేయుటకై, అవసరమైన ప్రజల వలంటీరుదళాలను గూడా ఏర్పరచవలెను.

3 స్థానికంగా అక్కడి ప్రజలకు ఆహార పదార్థాలు ఎంతకావాలో నిర్ణయించి, సరిపోయినది పోగా మిగిలినదాన్నే ఎగుమతులకు వదలాలి.

4 స్పెక్యులేషన్ వ్యాపారాన్ని, దళారీల నిల్వలను అరికట్టుటకు వెంటనే తీవ్రమైన, ఎవరితెగినటువంటి ప్రజాందోళన ప్రారంభించి అట్టివారిపై చర్యతీసుకొనుటకు, రహస్యంగా నిల్వచేయబడ్డ స్టాకులను స్వాధీనపరుచుకొనుటకు ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలి.

5 ఒకే సారిగా ఉవ్వెత్తుగా పెరిగిపోయిన విపరీతపు ధరలను తగ్గించుట్లు ప్రభుత్వాన్ని నిర్బంధించాలి

6 మున్సిపాలిటీలచేతగాని, ప్రభుత్వంచే గాని చౌక డిపోలను విరివిగా ఏర్పాటుచేయించి, వాటివల్ల వచ్చే నష్టాన్ని ప్రభుత్వమే భరించేటు చేయాలి ప్రతివార్డుకు డిపోలను పెట్టి. రేషనింగ్ పద్ధతిమీద అవసర ప్రజలకు ఆహార పదార్థాలను సప్లయి చేయాలి

7 వ్యాపారస్థులు కొనే సరుకంతా బహిరంగంగా కొట్లలోగాని, ప్రభుత్వ గోదౌన్లలోగాని నిలవ చేయునట్లు నిర్బంధించి ఆహార కమిటీలు తనిఖీచేయాలి.

8. మిలటరీ అధికారులు సొంతంగాఇష్టం వచ్చిన ధరలకు కొనటం ఆపుచేయాలి. వారికి గూడా కంట్రోల్ రేట్లకే సరుకును సప్లయి చేస్తూ, సివిలియన్, మిలిటరీ అవసరాలను సమన్వయం చేయాలి.

9 రైల్వేరవాణాను, రహదారీ సదుపాయాలను సరిగా ఆర్గనైజు చేయాలి రైల్వే బోర్డుకు, సివిల్ అధికారులకు మధ్య సహకారం ఉండాలి.

10 అధికఉత్పత్తికి నేడు ప్రభుత్వం అవలంభిస్తున్న విధానం నిరుపయోగం. ఆ. భా. రైతు సంఘ సూచనలను అంగీకరించి, అమలు జరిపేట్లు చేయాలి

11. రాష్ట్రంలో నూతనప్రాజెక్టులు నిర్మించుటకు వెంటనే పూనుకోవాలి. ఉదాహరణకు తుంగభద్ర, భవాని, సంగమేశ్వరి ప్రాజెక్టులు రాయలసీమ ప్రాంతాల సమస్యను తీర్చగలవు.

పై కార్యక్రమాన్ని అనుసరిస్తూ, ప్రభుత్వ పాలసీని ఎదుర్కొని, అధికధరలకు వ్యతిరేకంగానూ, తిండి దొంగలను యాపుమాపుటకు, దళారీ, స్పెక్యులేటర్లకువ్యతిరేకంగానూ, ఆహార కమిటీలద్వారానూ వెనువెంట పోరాటాలు, అధికోత్పత్తికిచేసే ప్రయత్నాలు.- (మిగతా 8వ పేజీలో)

★ ఇదీ మార్గం

వరికోతల కూలీ సమస్యా పరిష్కారం

కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు

మంగళాపురం గ్రామంలో సుమారు 2500 యకరాల భూమి వుంది. 1000 మంది కూలీలు వున్నారు. కొంతమంది కూలీలు యితర గ్రామాలకు పోయి కోతలుకోయడం, యితర గ్రామాలనుండి కొంతమంది కూలీలు కూడ యిక్కడకు వచ్చి పనిజేయడం, అలవాటుగా వుండేది. పైగా కూలీలు 11 గంటలకు పనికి బయలుదేరడంవల్ల, యిక్కడనుండి బయటగ్రామాలకు వెళ్ళే కూలీలకన్నా ఇక్కడకు రైతులు చాల యెక్కువమంది కూలీలను తీసుకువచ్చేవారు. కూలి రేటు ఒక విధంగా వుండేదిగాదు. ప్రారంభములో పురుషునికి 0—4—0, స్త్రీకి 0—3—0; తరువాత 0—5—0, 0—4—0; చివరికి మరల 0—4—0, 0—3—0 ఇలావుండేది. ఇతరగ్రామాల కూలీలు తక్కువ కూలికిరావడం, ఉన్నభూమితోపోల్చితే కూలీల సంఖ్య యెక్కువగా ఉండటంవల్లనూ, కూలి రేటు తక్కువగా వుండేది.

పార్టీ సభ్యులు సానుభూతిపరులు, కూలి రేటు పెంచి యీ గ్రామ కూలీలు యితర గ్రామాలకు కూలికి పోకుండా చెయ్యాలని, ఇతర గ్రామాలనుండి కూలీలు వచ్చి పోటీ జేసి కూలి తగ్గించకుండా చూడాలని, కోతల సమయానికి 4 మాసాలపూర్వమే నిశ్చయించుకొన్నారు. అప్పటినుండి రైతుల్లోను, కూలీలలోను వ్యక్తిగతంగా తీవ్ర ప్రచారం జేశారు. కోతలసమయానికి కొద్ది రోజుల పూర్వం రైతులనుసమావేశపరిచారు. మన దేశానికి రానున్న జపానుదాడి ప్రమాదాన్ని గూర్చి, దేశాన్ని జపాను దాడినుండి రక్షించడానికి, జాతీయ ప్రభుత్వాన్ని సంపాదించడానికి జాతీయైక్యత సాధించాల్సిన అవసరాన్ని గూర్చి విపులంగా చెప్పారు. జాతీయైక్యతలో రైతుకూలీ సామరస్యం యెంత ప్రధానస్థానం వహిస్తుందో స్పష్టపరచారు. కూలి యెంత తక్కువగా వుందో నచ్చజెప్పి, కూలి యెక్కువ చెయ్యాలనీ, ఇక్కడ కూలీలే సరిపోతారనీ, యితర గ్రామ కూలీలను తీసుకురాకుండా యీ కూలీల చేతనే పని చేయించుకొమ్మని ఉద్బోధించారు. ఈ కూలీలు 11 గంటలకు పనిలోనికి బయలుదేరడంవల్ల కూలీలు చాలరనీ, అందుచేత బయటనుండి కూలీలను తీసుకురావలసి వస్తున్నదనీ రైతులు చెప్పారు కూలీలు 9 గంటలకే బయలుదేరేటట్లు చేస్తామని హామీ ఇచ్చాము. 9 గంటలకు ఇళ్ళవద్దనుండి బయలుదేరి 6 గంటలవరకు పనిచేయడానికి, మధ్య ఒక గంట విశ్రాంతికి యివ్వడానికి (అనగా 7 గంటల వికరమైనపని), పురుషులకు 0—10—0 స్త్రీకి 0—9—0 కూలి యివ్వడానికి పెద్ద రైతులతో సహా రైతులందరూ యేకగ్రీవంగా అంగీకరించారు. పొయిలోనికి పుల్లలు యీ సంవత్సరం జాగ్రత్త చెయ్యలేదనీ, వచ్చే సంవత్సరంనుండి యిస్తామని వాగ్దానము చేశారు. 11 గంటలకు బయలుదేరేవారికి పురుషునికి 0—6—0, స్త్రీకి 0—5—0 నిర్ణయించబడినది.

ఈ నిర్ణయాన్ని గ్రామంలో వున్న 6 కూలి పేటల్లో మీటింగులు పెట్టి ప్రచారం చేశాం. ఒక్క మాలపేటలోవారు తప్ప మిగతా కూలీలందరూ సంతోషంగా అంగీకరించారు. వారు మాత్రం తాము వరిపన తెచ్చుకునే వారమనీ, 11 గంటలకే బయలుదేరుతామనీ చెప్పారు. తరువాత కొన్ని రోజులకు వీరిలో చాలమంది 0—10.0, 0—9—0 పద్ధతిని స్వీకరించారు. 9 గంటలకు కూలీలను బయలుదేరదీయడానికి 6 కూలీ పేటలను పంచుకున్నాము. రోజూ 8 గంటలకే బయలుదేరి కూలీలను బయలుదేరదీసేవారం అయిదారు రోజులు గడిచిన తరువాత యీ టైముకు కూలీలే అలవాటుపడి మా అవుసరం లేకుండానే వారంతట వారే టైముకు వెళ్ళిపోయేవారు. కూలీలు యెవరు ఖాళీగా వున్నారో తెలుసుకొని అవుసరమైన రైతులకు కుదిర్చేవారం. కార్తీక మాసంలో రైతులవద్దనుండి కూలీలు గింజలు అప్పుగా తెచ్చుకొనుటచే, ఆ మొగమోటమి వలన కూలీలు ఎవరికి అవశ్యవసరమైతే వారికి పంపడానికి చిక్కులు వస్తూవుండేవి. ఈ కూలి నిర్ణయాన్ని భగ్నపరచడానికి కొన్ని ప్రయత్నాలు జరగకపోలేదు. అయితే రాజకీయంగా పార్టీకి సానుభూతిని చూపే రైతుల సహాయం వలన, యీ నిర్ణయానికి బద్ధులయి వుండి కూలి సంఘ గౌరవాన్ని కాపాడుకొమ్మని యీ విచ్ఛిన్న ప్రయత్నాలకు లొంగిపోవద్దనీ కూలీలను ఉద్బోధించడంవలన, ఆ ఆటంకాలను దాటగలిగాం. కూలి యివ్వడంలో కొంత మంది రైతులు తెచ్చిన కొన్ని పేచీలను సర్దగలిగాం. కోతలపని చాలవరకు అయిపోయినది. కూలి నిర్ణయాన్ని దరిజేర్చాం. బయట గ్రామాలనుండి చాల కొద్దిమంది కూలీలు వచ్చారు. వారుగూడ యీ నిర్ణయాన్నే అనుసరించారు.

ఫలితాలు

1. కూలీలలో ఆత్మ విశ్వాసం, ఆత్మగౌరవము హెచ్చింది కూలీ సంఘం పార్టీమొడల విశ్వాసం అనేకరెట్లు యెక్కువ అయింది. 15 రోజులలోనే బలమైన కూలీ సంఘానికి పునాది యేర్పడింది. కూలీలలో వారిలోవారికి పోటీ చాలవరకు పోయింది.

చుట్టుపట్ల గ్రామాలలో కూలీలమీదగూడ ఈ ప్రభావం పడింది. వారుగూడ ఆయాగ్రామాలలో కూలీ హెచ్చించుకొన్నారు. చుట్టుపట్ల గ్రామాలలో ఈ నిర్ణయాన్ని మనవర్కర్లు ప్రచారం చేయడంవలన మాగ్రామ కూలీలతో వారు పోటీచేయడం మానుకున్నారు. ఇటువంటి ప్రజాసమస్యలు తీసుకున్నప్పుడు కొద్ది రోజులలోనే బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించగలమని రూఢిఅయింది.

2. రైతులలో పార్టీ సభ్యులమొడల విశ్వాసము గౌరవము ఇనుమడించింది. మీరు తీసుకున్న బాధ్యతను నిర్వహించగలరనే నమ్మకం కుదిరింది. ఈ విధంగా బలమైన రైతుసంఘమునకుగూడ పునాది ఏర్పడింది.

3. రైతుల కూలీల మధ్య ఇదివరకుండే అవిశ్వాసము స్పర్ధ చాలవరకు తగ్గి, సామరస్యం కొంతవరకు ఏర్పడింది.

4. పార్టీ సభ్యులలోనూ సానుభూతిపరులలోనూ సమస్యలను పరిష్కరించగలమనే ఆత్మవిశ్వాసం గట్టితనం ఎక్కువ అయినవి.

గుణపాఠాలు

1. పనిసమయాన హడావుడి పడకుండా, ముందునుండి ప్రచారంజేసి రైతుయువకులను సానుభూతి పరులైన రైతులను కూడగట్టితే, సమ్మెల అవుసరం లేకుండానే కూలీసమస్యను పరిష్కరించవచ్చు.

2 కూలీలను అవుసరమయిన వారికి సర్దడానికి వారి నందరినీ దగ్గరదగ్గరగా ఉండేవారిని కలిపి ముఠాలుగా ఏర్పరచాలి. ఆఫీసుపెట్టి కూలీలు అవసరమైన రైతులు అక్కడికి వచ్చి తెలియపరచేటట్లు చెయ్యాలి. ఇందుకు పార్టీయే వడ్లు ప్రోగుజేసి తమ బాధ్యతమీద కూలీలకు కార్తీక మాసంలో అప్పులిచ్చి, రైతులకు వ్యక్తిగత మొగమోటములు పోగొట్టాలి.

3. ఈ వత్తిడిలో వర్తకులు బియ్యము ఖరీదు విపరీతంగా పెంచారు. అందువలన ఈ రోజులలో బియ్యపు కొట్లు పెట్టడం అవుసరం.

4. పార్టీ, బలమైన ప్రజాసంఘాలు నిర్మించడానికి అటువంటి ప్రజాసమస్యలను తీసుకొని పరిష్కరించాలి.

5. పార్టీ సభ్యులు ఆగ్రామములోని కూలీపేటలను విభజించుకొని, రోజూ ఆయా పేటలలోని కూలీలతో అవినాభావ సంబంధం ఏర్పరచుకొని, ప్రతి దినము వచ్చేసమస్యలను పరిష్కరిస్తూ, విచ్ఛిన్న ప్రయత్నాలను భగ్నం చెయ్యాలి.

6. ఒక గ్రామంలో కూలీసమస్య పరిష్కరించాలంటే ఆగ్రామ కూలీలను ఆర్గనైజుచేస్తే చాలదు. చుట్టుపట్ల గ్రామాల కూలీలతో ప్రచారంజేసి పోటీకి రాకుండా చెయ్యాలి.

అన్నా షుబ్యేనాక్

(4 వ పేజీ తరువాయి)యువతులు, తండ్రుల, సోదరుల భుజాలుకలిపి గెరిల్లా దళాలలో పోరాడుతున్నారు. వారుబయొనెట్లు, గ్రెనేడ్లు, దేశపటములు. వర్తుల లేఖినిని ఉపయోగించుట నేర్చుకున్నారు. గెరిల్లాపురుషులతోబాటు వంతెనలు బద్దలుచేయుట, జర్మన్ సైనిక కార్యాలయముల తగులబెట్టుట శత్రుటాంకులమీద ప్రమాదకరమై సీసాలు విసరుటయందు నేర్పరులయారు. వారు అడవులలో నివసిస్తారు. గాయపడ్డవారికి శుశ్రూషచేస్తారు. ఆహారం వండిపెడతారు. బట్ట లుతుకుతారు. సోవియట్ స్త్రీ చేయలేనిదేం?

మాస్కోనుంచి వచ్చే ప్రతిమాటను అతి శ్రద్ధతోవింటూ ఒక సాయంకాలం రేడియో సెట్టుముందు కూర్చున్నారు. అకస్మాత్తుగ అన్నా ముఖం వికసించింది. రేడియో ప్రచురణ కర్త ఇలా చెప్తున్నాడు

"సోవియట్ యూనియన్ వీరుడు, విమాన విధ్వంసకుడు, విక్టర్ తలాలిఖిన్, గెరిల్లా యువతి అన్నా షుబ్యేనాక్ కిచ్చే సందేశాన్ని వినండి"

"అన్నా ఇది నీకు చెప్ప బడుతున్నది. అన్నా........ "కామ్రేడ్సు అంతా గొల్లుమన్నారు. అయితే అన్నా ఇదివరకే ముందుకు ముందుకు జరిగి కూర్చుంది. నిశ్శబ్దంగాఉంది. చెట్ల ఆకుల కదలిక వినబడేంత నిశ్శబ్దం.

"ప్రియమైన కామ్రేడ్! అన్నా షుబ్యేనాక్! నేచెప్పేది వింటున్నావా? విక్టర్ తలాలిఖిన్ మాట్లాడేది." తలవనితలంపుగా అన్నా "ఔను వింటున్నాను"అని గొణిగిందినెమ్మదిగా. ఆమె హృదయంవేగంగాకొట్టుకోవటంమొదలెట్టింది.

"నీవు నన్నెప్పుడు చూడలేదు నేనుకూడ నిమ్ము చూడలేదు; యువక వైమానికుడను. నీవు గొరిల్లా యువతివి. మనిద్దరంబంధువులం. ఆయుధపాణులైన కామ్రేడ్సుం. అన్నా! నీ కరస్పర్శ చేస్తున్నాను నా స్నేహితులందరి తరపున సోవియట్ వైమానికులతరపున నీకు ధన్యవాదాలు—" షుబ్యేనాక్ సిగ్గువేందింది ఆమె హృదయం ఆనందంపొందింది ప్రజలు తనకు ధన్యవాదాలు చెప్తున్నారు. ఆమె ఎఱ్ఱ సైన్యమే కృతజ్ఞత తెల్పుతోంది!

"జర్మన్ ఫాసిస్టులను నాశనం చేయుటకు రెడ్ఆర్మీకి తోడ్పడే అందరి గెరిల్లాలకు, నీకు, ధన్యవాదాలు. గెరిల్లా యువతీయువకులారా! రెడ్ఆర్మీ సేనానాయకులం, యోధులం మీరు ధైర్యంగా పోరాడేయుద్ధగమనాన్ని తిలకిస్తున్నాం. ప్రతిసారి గెరిల్లాదళాలు ఫాసిస్టుల విమానాశ్రయాలను తగలబెట్టారనీ, సైనిక కార్యాలయాలను తగులబెట్టారనీ, పెద్ద పెద్ద గోతులలోకి హిట్లరు టాంకుల పడగొట్టారనీ, విని సంతసిస్తున్నాం. మీరంటే మాకుగర్వం. కాని ఇంకా మనం ఈకసాయివాళ్ళపై గట్టి దెబ్బతియ్యాలి."

"అన్నా షుబ్యేనాక్! నీవు అనేకమంది ఫాసిస్టులను తుపాకిగుండ్లకెరజేశావు. యువకులు, యువతులు నీ అడుగుజాడల ననుసరిస్తున్నారు. అందుకు నేను గర్వపడుతున్నాను. గెరిల్లాదళంచే నిర్ణయింపబడ్డ మిలిటరీపనిమీద నీవు కాలిబాటను పోయినా, గుఱ్ఱము మీద పోయినా, అడవిలో పోతున్నా, బురదనేలను పోతున్నా. నేను నా దేగవిమానంతో నీతో వుంటానని జ్ఞాపకముంచుకో. మనిద్దరిమీద ఒకే తారలు ప్రకాశిస్తున్నాయి. అన్నా! మన మీద ఒకే సోవియట్ ఆకాశముంది. నే చెప్పునది వింటున్నావా? అన్నా!"

"నేను వింటున్నాను" అందిఈసారిపెద్దగా. అయితే అకస్మాత్తుగ కీచుమని ధ్వని, ఈల వినబడింది. ప్రకటనకర్త మాటలు ఏమీ వినబడుటలేదు ఏమిటిది? ఏమిజరిగింది? ఎటువంటి అమర్యాద? ప్రతిమాట ఎంత హృదయంగమంగా ఉంది? మరల వినబడుతున్నది.

"అభివందనాలు! అన్నా! యువకులమ్యూనిస్టు కాంగ్రెసుకుమనప్రియరాజధానిమాస్కో వద్ద మనిద్దరం కలుసుకొందామని గట్టిగ నమ్ముతున్నాను అప్పుడు మనిద్దరం కరస్పర్శ చేసుకుందాం. ఒకవేళ మనం ప్రియమైన మాతృభూమికొరకు, విశ్వ మానవ సౌఖ్యం కోసం చావవలసియుంటే మన కామ్రేడ్సు, సోవియట్ యువకులు, యువతులు మనల జ్ఞప్తికి తెచ్చుకున్నప్పుడు మనలగూర్చి యిలా అంటారు

"విక్టర్ తలాలిఖిన్ ఆకాశంమీద వృధాగా యెగురలేదు! అన్నా భూమిమీద తినుటకు గాదు పుట్టింది! గెరిల్లా కామ్రేడ్సు! ముందుకు నడవండి, శత్రువుమీద దుముకండి. యుద్ధం చేయండి."

అన్నా షుబ్యేనాక్ ఒక్క గంతువేసింది. ఆమె నేత్రాలు ఆనందంతో ప్రకాశించాయి.

"కామ్రేడ్స్! యువతుల్లారా! క. యు. సం. సభ్యులారా! ఈ ప్రపంచంలో జీవించడం యెంత సుఖం! నేను జీవించాలని కోరుతున్నాను. జీవించు......జీవించు...... నాకోసంమీమీద దయచూపకు నీచులు......" స్నేహితుల కరస్పర్శ చేస్తూ అంది.

"షుబ్యేనాక్! మనం సేనానాయకుని వద్దకు పోదాం!" "గస్తీకిపదండి" అని యెవరో అన్నారు. అన్నా షుబ్యేనాక్ పరుగులు[illegible].

— "సోవియట్ హెరాయిన్స్"నుండి

రైల్వేకార్మికుల గోడు

నేటి పరిస్థితులలో రైల్వే కార్మికులెంత ప్రాముఖ్యమైన పాత్రను నిర్వహిస్తున్నారో ప్రజాశక్తి పాఠకులకు యిప్పటికి బాగా తెలిసివుంటుంది. దేశ రక్షణకు ఆయువుపట్టు యీ కార్మికుల చేతిలోవుంది. కలకత్తామీద బాంబులు నిత్యనైవేద్యంగా కురవడం ప్రారంభమైంది చిటగాంగ్ శత్రు దౌర్జన్యానికి గురి అయింది. ఎలాంటి ప్రమాదాన్నైనా యెదుర్కోడానికి దేశం సిద్ధంగా వుండవలసిన రోజులువచ్చాయి. ఇటువంటి పరిస్థితుల్లో గూడా కార్మికుల కష్ట గండ్లను గురించి వార్తలు కుప్పతిప్పలుగా వస్తున్నాయంటే బాధ్యతగల అధికారుల ప్రవర్తన యెంత ప్రమాదకరంగా వుందో స్పష్టమవుతుంది.

రైల్వే కార్మికుల గ్రేడు విషయములో 'రియార్గనైజేషన్ స్కీము' అమలు జరపడం కోసం సీనియారిటీ ప్రకారం పనివారల పట్టీలు తయారు చేయవలసిందని రైల్వే అధికారులు అన్ని జిల్లా అధికారులకు వుత్తరువులు పంపినారు. బెజవాడ జిల్లా అధికారి, యీ పని తానే చూడకుండా ఆ యా రన్నింగు షెడ్డులకు సంబంధించిన స్థానిక ఉద్యోగులకు విడిచిపెట్టాడు. ఈతాకీదును అందుకొని రాజమండ్రి లోకోషెడ్డు ఫోర్మన్, తనక్రింది అధికారులైన ఫిట్టింగు, బాయిలర్ డిపార్టుమెంట్ల సూపర్‌వైజర్లకు ఆ పని వప్పగించాడు.

వీరు తమకు అభిమానులైనవారిని - జూనియర్లయినాసరే - సీనియారిటీ లిస్టులలో వేశారు. ఇష్టంలేని వారి పేరూ,వూరూ యెత్తకుండా విడిచిపెట్టారు. వీళ్ళిచ్చిన పట్టీల ప్రకారము పై అధికారులు గ్రేడు ప్రమోషన్లిచ్చారు. ఇంతకన్నా అన్యాయం, అక్రమం మరొకటి వూహించలేము. ఈ అన్యాయాన్ని సరిచేయవలసిందని సీనియర్లు చీఫ్ మెకానికల్ ఇంజనీరుకి ఒక అర్జీ పంపారు. గ్రేడు ప్రమోషన్లు పొందని యితర జూనియర్లుకూడ యీ విషయంలో సీనియర్లకే సహాయం చేశారు. ఇంజనీరు దీనినొక ప్రధాన సమస్యగా తీసుకోకుండా వ్యక్తిగతంగా తీసుకొని అర్జీ మీద సంతకాలు పెట్టినవారు యెలా ప్రమోషనుకి అర్హులుకారో వివరించడం మొదలెట్టాడు.

ఈ విషయాలు బొంబాయి యూనియన్ ఆఫీసుకు తెలుపగా, వారు యూనియన్ ప్రెసిడెంటుకి వ్రాశారు. కాని యింతవరకు యూనియన్ యేమీ చర్య తీసుకోలేదు.

రాజమండ్రి షెడ్డులోనే పిట్టు క్లీనర్సు, షెడ్డు కూలీలు, సిండర్ పిక్కర్సు, 10 నుండి 15 సంవత్సరాలు సర్వీసు గలవారున్నారు పిట్టుకూలీల పనులు ఖాళీ వచ్చేటప్పుడు తమలో సీనియారిటీ ప్రకారం ఆ పని యిప్పించవలసిందని వీరు మహజర్లు పెట్టారు రియార్గనైజేషను స్కీమువలన కొన్ని పిట్టు, బాయిలరు మేకరు కూలీల స్థానాలు ఖాళీలు వచ్చాయి. కాని ఉద్యోగులు తమ అభిమానులకు, రెండు మూడు సంవత్సరాల సర్వీసు సబ్‌స్టిట్యూట్సు అయినా రికమండు చేశారు. ఎన్నో సంవత్సరాల సర్వీసుగల పర్మనెంటు పనివారిని వదలి సబ్‌స్టిట్యూట్సును పర్మనెంటు చేశారు. ఈ విషయమై యెన్ని పిటీషన్లు పెట్టుకొన్నా జవాబు లేదు. తన యెదుటికి వచ్చి - "ఏమిటీ అన్యాయమ"ని అడిగినవారిని వాౖర్దెరుకి బొగ్గు కూలీగా నెల రోజులు పంపుతున్నాడు లోకో ఫోర్మన్.

ఇలా వుంది స్థానికాధికారుల జులుం. ముఖ్యంగా వర్గచైతన్యం యింతో అంతోవున్న కార్మికులే జులుంకు యెక్కువగా బలి అవుతున్నారు. దీనిని అరికట్టడం అన్ని విధాల క్షేమకరమని అధికారులు గుర్తించాలి. యూనియన్‌వారు ఉపేక్ష మాని, వెంటనే యీ విషయమై తగిన చర్య తీసుకోవాలి. అన్నిటికన్న ముఖ్యం - యీ నిరంకుశాధికారుల్ని యెదుర్కోవడంలో కార్మికులందరూ ఒకటై యేకముఖంగా పనిచేయాలి.

అఖిలభారత రైల్వేపనివారల సమావేశం జరపాలి.

యం. యస్. యం. రైల్వేపనివారల సంఘ కేంద్ర కమిటీ సమావేశం డిశెంబరు 13, 14 తేదీలలో మద్రాసులో కామ్రేడ్ వి. వి. నరసింహం అధ్యక్షత క్రింద జరిగింది బ్రాంచీలనుంచి ప్రతినిధులు వచ్చారు. జపాను ఫాసిస్టు హంతకులను మన మాతృభూమిలో అడుగు పెట్టకుండాజేసి, మన దేశస్వాతంత్ర్యం సంపాదించుటలో ప్రధానపాత్ర నిర్వహించవలసిన రైల్వే కార్మికులను ఎదుర్కొనుచున్న ముఖ్య సమస్యలు— (1) రైల్వేలలో ఏర్పాటుజేసిన మిలిటరైజేషన్‌స్కీములోనిలోట్లు (2) రైల్వేబోర్డు 'జోనుల' పద్ధతి ప్రకారం ఇచ్చిన యుద్ధ అలవెన్సు, ఆహారపదార్థాల ధరలకు అనుగుణ్యంగా వుండకపోవటం. (3) రైల్వే కార్మికుల కష్టాలు రోజురోజుకు మితిమీరిపోవటం. (4) ఆహారపదార్థాలు అవసరమైనంత అందుబాటులో లేకపోవటం

ఈ ముఖ్యసమస్యలను కేంద్ర కమిటీ చర్చించి, ఈ క్రింది తీర్మానాలు జేసింది.

1. యుద్ధ అలవెన్సు :— రైల్వేబోర్డు 'జోనుల' పద్ధతి ప్రకారం యుద్ధ అలవెన్సు యివ్వటాన్ని ఖండించారు. ప్రస్తుతం యిస్తూన్న అలవెన్సు ప్రస్తుత ధరలకు అందుబాటులో లేదనితెలియజేస్తూ 200 రు. తీయు ఉద్యోగులందరికి నెలకు 20 రు చొప్పున యుద్ధ అలవెన్సుయివ్వాలని కోరారు. కార్మికులందర్ని ఈ కోర్కెకు సంఘటితపరుచుటకు 20 నుంచి 27 తేదీ వరకు యుద్ధ అలవెన్సు వారంగా నిర్ణయించి సభలు, ఊరేగింపులు జరపి ఆందోళన చేయాల్సిందిగా కోరారు. నెలరోజుల లోపల రైల్వే అధికారులు సరియైనసమాధానం యివ్వకపోతె, ట్రేడ్‌డిస్ప్యూట్ ఆక్టుక్రింద, సమ్మెనోటీసు ఇవ్వాలా, వద్దా అనేవిషయాన్ని గురించి రైల్వే కార్మికులలో బ్యాలెట్ పెట్టి వారి అభిప్రాయాలు తెలిసికొనమని అధ్యక్షుని కోరారు మన దేశం ప్రమాద పరిస్థితులలో ఉన్న ఈ సమయంలో రైల్వేబోర్డు అవలంబిస్తూన్న పంథా దేశరక్షణను భంగపరుస్తూన్నదని తెలియజేశారు. దేశాన్ని రక్షించటానికి కార్మికులలోవున్న అసంతృప్తిని తొలగించి వారు దేశభక్తి పూర్తితమైన పనికి ఉత్సాహపరచాలనీ కోరారు, టె.పరరీ పనివారలకు, సబ్‌స్టిట్యూటులకుకూడా యుద్ధ అలవెన్సు రేటు అమలు పరిచిన రోజునుండి, వారికి యుద్ధ అలవెన్సు ఇవ్వాలని తీర్మానించారు.

2. రైల్వే మిలిటరైజేషన్‌స్కీము :—దేశరక్షణకు రైల్వే కార్మికులు ఆయువుపట్టు. యిట్టి రైల్వేలలో మిలిటరైజేషన్ చేయు ఉద్దేశ్యం మంచిదయినా, ఫలితాలుమాత్రం సరిగా లేవు ఎందువలనంటే రైల్వే కార్మికులకు మిలిటరీ శిక్షణలేదు. జాతి వివక్షత చూపుతూ రేషన్ అలవెన్సు యిచ్చుటచేత కార్మికుల్లో అవసరమైన ఐక్యత కుంటుపడుతుంది. కార్మికుల కష్టాలుకూడ రోజురోజుకు అధికమౌతున్నాయి. జీతాలు స్వల్పం. గ్రేడ్లు ప్రమోషన్లు ఆగిపోటం. అందరికీ ప్రావిడెంటుఫండు వసతి లేకపోవటం, ఆహారపదార్థాల సప్లయి లేకపోవటంవల్ల రైల్వే కార్మికుల అసంతృప్తి హెచ్చవుతున్నది. హిందూదేశములో వున్న రైల్వే కార్మికులందరు ఒకే నిర్ణీతమైన పంథాతో దేశరక్షణకు వుత్సాహంగా పనిచేయటానికి కార్మికులనందర్ని సంఘటిత పరచుటకు రాజమండ్రిలో అఖిలభారత రైల్వే కార్మికుల సమావేశం జరపాలనీ తీర్మానించారు. అన్ని యూనియన్ల ప్రతినిధులను ఆహ్వానించాలని కార్యదర్శిని కోరారు.

3. రైల్వే కార్మికుల కష్టాలను గురించి అన్ని బ్రాంచీల ప్రతినిధులతో ఏజంటువద్దకు డిప్యుటేషన్ తీసుకొని వెళ్ళవలెనని అధ్యక్షుని కోరారు.

4. యన్. ఐ. రైల్వే కార్మికుల నాయకులను అరెస్టుజేసినందుకు ప్రభుత్వచర్యయెడల అసమ్మతి తెలియజేస్తూ, నిర్బంధ విధానం వెంటనే ఆపుజేసి, జాతీయ నాయకులను విడుదల జేయాలని కోరారు.

5. నైజాం రైల్వే కార్మికుల యెడల సానుభూతి ప్రకటించుచూ, వారి న్యాయమైన కోర్కెలను అంగీకరించాలని తీర్మానించారు.

యుద్ధఅలవెన్సు ఇంకెప్పుడు ?

తెనాలి మునిసిపల్ అండ్ లోకల్‌బోర్డు ఎంప్లాయీస్ బ్రాంచి యూనియన్ జనరల్ బాడీ మీటింగు ఇటీవల సమావేశమయింది.

అగస్టు నెలలోనే ప్రభుత్వంవారు 4-8-0 యుద్ధ అలవెన్సు శాంక్షన్ చేసినప్పటికీ, స్థానికాధికారులు మూడు రూపాయలే ఇవ్వడం నిరసిస్తూ మిగతా వెంటనే ఇప్పించాలని కోరారు. ఈ విషయమై అధికారులతో చర్చించడానికి ఒకకమిటీని ఎన్నుకొన్నారు. మునిసిపల్ అధికారులు వెంటనే మునిసిపల్ ఆఫీసులోనే చౌకడిపో స్థాపించాలని కోరారు. ఏలూరు మునిసిపల్ వర్కర్సు యూనియన్ కార్యదర్శి ఏ. వి. సుబ్బారావుగారిని డిటెయిన్ చేయడం ఫాసిస్టు వ్యతిరేక వుద్యమానికి అపకారం చేయడమే అని నిరసించారు.

ఏలూరు మునిసిపల్ వర్కర్సు యూనియన్ అధ్యక్షులైన కామ్రేడ్ అర్జి సత్తెయ్యగారి మరణానికి, కామ్రేడ్ ప్రభల కృష్ణమూర్తి మరణానికి సంతాపంతెలిపారు.

* * *

ఏలూరు మ్యునిసిపల్ యెంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ అర్జి సత్తెయ్యగారు 14—12—42 న కాలధర్మమొందారు. 15 వ తారీకున సోదర కార్మిక సంఘాలవారందరూ కలిసి యెర్ర జండాలతో ఊరేగింపు జరిపి, బాష్పాంజలి నర్పించారు.

* * *

నెల్లూరు మునిసిపల్ స్కావెంజర్సుయూనియన్ జనరలుబాడీ ఈ నెల 21 వ తేదీని సమావేశమై కొన్నిముఖ్యతీర్మానాలు చేసింది. యుద్ధఅలవెన్సు క్రిందప్రభుత్వం శాంక్షనుచేసిన 4-8-0 మునిసిపల్ అధికారులు ఇవ్వకుండా వుండడం నిరసిస్తూ, వెంటనే ఆగస్టు 1942 నుండి ఈ అలవెన్సు ఇప్పించాలని కోరారు. మనిషికి 15 రూపాయలు జీతం ఇప్పించాలని, నాలుగునెలల క్రిందట వాగ్దానం చేసిన సౌకర్యాలు వెంటనే ఇప్పించాలనీ, తాము నివసించే ప్రదేశంలో మంచి రోడ్డు వేయించాలనీ, కడుపునొప్పివచ్చి $\frac{1}{2}$ రోజు ఆగిపోయినందుకే ఒకపనివానిని పనిలోనుంచి తొలగించడం అన్యాయమనీ,వానిని మళ్ళీపనిలోకితీసుకోవాలనీ, నాయుడుపేట స్కావెంజర్సు న్యాయమైన కోర్కెలను నెరవేరుస్తూ, అచటి స్థానిక అధికారుల నిరంకుశచర్యలను అరికట్టాలనీ తీర్మానించారు. నెల్లూరు యూనియనుని, ఆంధ్ర రాష్ట్ర మునిసిపల్ అండు లోకల్‌బోర్డు వర్కర్సు యూనియన్‌లో చేర్చారు.

చేనేతపనివారు

ఏలూరులోని షుమారు 400 మంది చేనేత పనివారిస్థితి చాల విచారకరంగా వుంది. వీరు ఏరోజు తయారైన బట్టను ఆ సాయంకాలం అమ్మి ఆ సొమ్ముతో మరునాటికి నూలు, తినుటకు ఆహారం కొనుక్కుంటుంటారు. ఎవరు నేసినబట్ట వారు బజారుకు తీసుకువెళ్ళి అమ్మబోతే షావుకార్లు ఇష్టంవచ్చిన ధరకు అడుగుతారు. దానితో నూలు కొనుక్కోవాలి, తింటానికి తిండి సంపాదించుకోవాలి ధరలు రోజురోజుకి పెరుగుతూన్న ఈ రోజుల్లో వీరి స్థితి నానాటికి విషమిస్తూంది.

చేనేత పరిశ్రమను నేత పనివారికి లాభదాయకంగా నడిపించగల సంస్థ ఇప్పుడు చాల అవసరము. ఏలూరులో ప్రభుత్వం ఇలాంటి సంస్థను పెట్టింది. కాని, చేనేత విషయాల్లో అనుభవజ్ఞులు అందులో లేకపోవడంవల్ల పనివారి యిబ్బందులు హెచ్చుతున్నాయే గాని తగ్గడంలేదు. ఈ విషయమై ప్రభుత్వం తగినచర్య తీసుకొనేలా ఒత్తిడి తేవాలి.

అనంతపూర్
విద్యార్థుల విజయం

సెప్టెంబరు 10 వ తేదీన అనంతపూరు కాలేజి కెమిస్ట్రీ లేబరేటరీ తగులపెట్టారు. సుమారు లక్షరూపాయలు నష్టమయింది. ఇట్టి అరాచక చర్యలను గర్హించని కమ్యూనిస్టులుగాని, విద్యార్థులుగాని యుండరు. కాని పోలీసుల చల్లనిచూపుమాత్రం విద్యార్థి నాయకులపైననే బడింది.

సెప్టెంబరు 12 వ తేదీన, ఆ విమ్మట, ఇద్దరు కమ్యూనిస్టులను, ఇద్దరు కాంగ్రెసు వాదులను, 9 మంది విద్యార్థులను అరెస్టు చేశారు ఇందులో కమ్యూనిస్టు ప్రముఖులైన సదాశివన్, జిల్లా విద్యార్థి నాయకులైన రాజశేఖరరెడ్డి, ఆదినారాయణరెడ్డి, తిరుమలరెడ్డి మొదలగువారు వున్నారు.

వీరి నేరం ?

కలరా నిర్మూలనలోను, అధికధరల నరికట్టుటలోను ఇతర జిల్లాల విద్యార్థులకు మార్గదర్శకులగుటయే వీరినేరం. అనంతపూరు జిల్లాలో, ముఖ్యంగా అనంతపూర్‌లో విద్యార్థి ఉద్యమాన్ని ఒక ప్రధానశక్తిగా పెంపొందించుటయే వీరి అపరాధం. జాతీయ క్లిష్ట పరిస్థితులలో- సమ్మెదినాలలో- విద్యార్థుల ఐక్యతకాపాడి సంఘటితపరచుటయే వీరిదోషం.

విడుదలకోసం

అరెస్టు చేసిన వెంటనే, కాలేజీ విద్యార్థి సంఘ కార్యనిర్వాహకవర్గం సమావేశం అయింది. అరెస్టుల నిరసిస్తూ, విద్యార్థి నాయకులను విడుదలచేయాలంటూ తీర్మానించింది. ఆ తీర్మానాన్ని అంగీకరిస్తూ, సంతకాలు చేయండని విద్యార్థులలో ప్రచారంసాగించింది. కాని ఆరోజునగూడ విద్యార్థులను అరెస్టు చేయుటచేత, కొందరు విద్యార్థులు సంతకాలు చేయ భయపడ్డారు.

విద్యార్థిసంఘ తీర్మానాన్ని టి. నాగిరెడ్డి, మల్లయ్యగారలు కలెక్టరు వద్దకు తీసుకువెళ్ళారు. కలెక్టరు సరియైన సమాధానమీయ నిరాకరించాడు.

అక్టోబరు 6 వ తేదీ తిరిగి కాలేజీ తెరిచారు. మొదట ప్రారంభించిన, సంతకాల మహజర్లను, తిరిగి కొనసాగించారు. వివిధ హైస్కూల్సులోను, అనంతపూరులోను 1150 మంది విద్యార్థులు, పోలీసుల, విద్యాసంస్థనాయకుల బెదరింపులకు లొంగక సంతకాలు చేశారు.

డిఫెన్సు

పట్టణ డిఫెన్సు కౌన్సిల్ పెట్టాలని ప్రయత్నం జరిగింది. కాని విద్యాధికులే భయపడ్డారు. ప్రజలవద్ద డబ్బు వసూలుచేయ ప్రారంభించారు. 180 రూపాయలు వసూలైంది. మరో వంద రూపాయలు వాగ్దానాలున్నాయి గరల్సుహైస్కూలు విద్యార్థినులు కూడ ఉత్సాహంగా కొంతడబ్బు ఇచ్చారు. చాలీచాలని జీతంతో, తమ పొట్ట గడుపుకునే ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు సైతం తలా 0-8-0 ఇచ్చారు. ఇలా డిఫెన్సు కిచ్చిన ధనరూపేణ, తమ ఆదరణ చూపారు ప్రజలు.

విచారణ

మూడు నెలలు జైలులో మ్రగ్గిన తర్వాత డిశంబరు 14 న కేసు విచారణకు వచ్చింది. పోలీసులు, కాలేజీ ప్రిన్సిపాల్‌గార్ల బండారం ఈ విచారణలో బయటపడింది. ఒక హోటల్‌లో పనిచేసేవాడు, బీడిషాపుకీపర్, సినిమాగుమాస్తా, కొందరు విద్యార్థులూ సాక్ష్యానికి తీసుకురాబడ్డారు.

ఒక సాక్షి కోర్టులో భయంతో వణక మొదలు పెట్టాడు. జడ్జి ఎందుకని ప్రశ్నించాడు. నిజం చెబితే, తన ప్రాణానికి అపాయంవస్తుందని ఏడ్చాడు. జడ్జి ధైర్యం చెప్పిన మీదట నిజం చెప్పాడు. తక్కిన సాక్షులు కూడా ఇలా తిరిగి పోతారేమో అని భయం వల్ల, పోలీసులు, బయట సాక్షులపై ఒత్తిడి తేవడానికి ప్రయత్నించారు. డిఫెన్సు లాయర్ ఈ విషయం జడ్జికి తెలియజేశాడు. జడ్జి, సాక్షులను ఒక గదిలో వుంచి ఒక్కొక్కరినీ పిలిపించాడు. దీనితో పోలీసుల మోసకృత్యం బయటపడింది 14, 15, 16 తేదీలలో సాక్షుల విచారణ కొనసాగింది.

వాఙ్మూలం

యన్. యస్. గంగిరెడ్డి అను విద్యార్థి యిలా అన్నాడు : "ఇలాంటి రాక్షస కృత్యాలను నిరసించేవాళ్ళల్లో నేను మొదటివాణ్ణి. వీటివల్ల స్వాతంత్ర్యమెన్నటికీ రాదు." స్థానిక కాంగ్రెసు ప్రముఖుడైన కె యస్ రాఘవాచార్యులు యిలా అన్నారు : "కాంగ్రెసు యిటువంటి అరాచక చర్యలను ప్రోత్సహించిందనడం తప్పు. విద్యాలయాలకు నష్టం కలిగించేపని కాంగ్రెసు ఎన్నటూ తలపెట్టదు."

17 వ తేదీన అందరూ విడుదల చేయబడ్డారు.

ప్రిన్సిపాల్ అవినీతి

ప్రిన్సిపాల్ యీ కేసులో చాల నీచంగా ప్రవర్తించాడు. విద్యార్థుల క్షేమంకోసం పని చేయవలసిన యితడు పోలీసుల యేజంటుగా ప్రవర్తించాడు. విద్యార్థులు కాలేజీ చర్చలలో మాట్లాడిన విషయం మొదలుకొని పరీక్షపత్రికలలో యిచ్చిన సమాధానాలలో సైతం, విద్యార్థుల 'విప్లవ భావాలు' కన్పించాయట యీ మహానుభావుడికి.

ఇక పోలీసుల విషయం. సాక్ష్యంలోనే వారి బండారం బయటపడింది. సర్కిల్ ఇన్‌స్పెక్టరు క్రాస్‌లో యిచ్చిన సమాధానం మరింత గర్హ్యనీయంగా వుంది. రాజశేఖరరెడ్డి, సదాశివన్ మొదలగువారు "నిజమైన కమ్యూనిస్టులు కాదనీ, కమ్యూనిస్టు బురఖావేసుకున్న కాంగ్రెసువాదులనీ" అంటున్నాడు. యీ "నిజమైన" ఫాసిస్టు వ్యతిరేక యోధుడు కోతికి కొబ్బరికాయ దొరికినట్లు, అర్డినెన్సుల నవకాశంగా తీసుకొని, జిల్లాలోని విద్యార్థి వుద్యమాన్ని నిర్మూలింప ప్రయత్నించి వెల్లకిల పడ్డాడు ఇలాంటి పోలీసుల చర్యలే ఫాసిస్టు అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తాయి.

ప్రజల ఉత్సాహం

ప్రజాభిమానం, ఆదరణ, విద్యార్థినాయకులపై యెంతవుందీ, యిపుడు ప్రస్ఫుటమైంది. కేసు జరుగుచున్న నాల్గురోజులూ 600 మంది ప్రజలు కోర్టుకు రోజూ హాజరయ్యారు విద్యార్థులలో వీరి విడుదల మరింత ఉత్సాహాన్ని యిచ్చింది. ఈ ఉత్సాహాన్ని విద్యార్థి వుద్యమాన్ని మరింత బలపరచేటట్లు వినియోగించాలి విద్యార్థి వుద్యమం యీ క్రింది వినాదాల పైన పనిచేయాలి.

(1) కాలేజీ ప్రిన్సిపాల్‌ను ట్రాన్స్‌ఫర్ చేయాలి;

(2) విద్యార్థులపై నున్న నిషేధాలన్ని తొలగించి, కాలేజీలో చేర్చుకోవాలి;

(3) విద్యార్థి ఉద్యమ ఐక్యతను అభేద్యముగా చేయడానికి విద్యార్థి సంఘాలలో విరివిగా చేరాలి

సవరణ

గత సంచిక 8వ పేజీలో "పోలీసు దురుసుతనం" అనే శీర్షిక క్రింద "సామర్లకోటలో" అని వుంది అది "సామర్లకోటలో" కాదు; "పెద్దాపురంలో".

కొత్తరకం విషజ్వరం

పశ్చిమ గోదావరి జిల్లాలో ఇప్పుడొక విషజ్వరం చెలరేగి అనేకమందిని పొట్టబెట్టుకొంటూంది.

ప్రత్యేకంగా కొన్ని గ్రామాలు చూస్తే; వీరవాసరంలో రోజూ చచ్చిపోయేవారుకాక, ఒక్కరోజున 6 గురు చనిపోయారు. శెరవరంలో ఒక ఇంటిలోనే ముగ్గురు వరుసగా చనిపోయారు మారంపల్లిలో ఒక్కరోజునె నల్గురు చనిపోయారు. తణుకు మొదలగుచోట్ల రోజూ చస్తూనేఉన్నారు. ప్రజలు విపరీతంగా భయపడి పోతున్నారు.

ఈ జ్వరంగురించి వింతవింత సమాచారాలు తెలుస్తున్నాయి మొట్టమొదట సుమారు 102 డిగ్రీల జ్వరం తేలికగా వస్తుంది. మరునాడు నార్మల్‌గానే ఉంటుంది. కొంచెం, కాళ్లచేతులు నొప్పిగాఉంటాయి; ఈలోపుగా జ్వరం గుండె పడుతుంది మూడవనాడు మాట్లాడుతూనే చనిపోతాడు. దీనికి మందులుగాని, ఇంజక్షన్లుగాని వాడితె, ఎక్కువ అవుతుందంటున్నారు. క్వైనాకు తగ్గుతుంది అంటున్నారు. కాని క్వైనా గాలించినా దొరకుటలేదు, కారణంయుద్ధం మూలాన బర్మానుండి ప్రజలు మనదేశానికి వచ్చినప్పుడు, ఈ విషజ్వరం దిగుమతి అయిందని అనుకుంటున్నారు ఈమధ్య ఏలూరులో, ఇటువంటి జ్వరాలువచ్చి తగ్గినాయి; దానికి డాక్టర్లు ఏమి చికిత్సచేసినారో, దయచేసి పేపరులో ప్రకటించ కోరుతున్నాము.

మనకు గ్రామాలలో, అనుభవంలేని కొద్దిమంది ఆయుర్వేద వైద్యులు మాత్రం, ఉదరపోషణార్థమై ఉన్నారు. ఇంత కొద్దిగా, అక్కడక్కడ ఇంగ్లీషువైద్యులున్నారు ముందుముందు యుద్ధంవలన ఇంకా క్లిష్ట పరిస్థితులు వస్తాయని, తమ ఔషధాల నన్నిటిని దాచుకుంటూ, ప్రజలకు ఉపయోగపడకుండా, వీరు నిలువచేస్తున్నారు మనకు ధర్మవైద్యశాలలు చాలాతక్కువ. వాటిలోనైనా మందులు ఏమీ కనిపించవు యుద్ధంమూలాన ప్రభుత్వం, వాటికి సప్లయి చాల తక్కువచేస్తూంది.

యుద్ధం మూలాన జ్వరాలు, యుద్ధం మూలాన మందులులేవు; యుద్ధంమూలాన మందులుకొనే శక్తిలేదు. వీటిమూలాన ప్రజలలో యుద్ధం అంటే ఏవగింపు ఎక్కువవుతూ వుంది. ఈ విషయంలో, ప్రభుత్వం మీద బాధ్యత ఎంతేని వుంది; మనకూవుంది. ప్రభుత్వం ఈ జ్వరాలవిషయంలో ప్రజలకన్ని విధాల సహాయపడేలా చూడాలి. శానిటరీ డిపార్టుమెంటుద్వారా, పల్లెపల్లెకు సాధ్యమైనంత సహాయం, చేయవలసిందిగాను, మందులసప్లయి విరివిగా జరిగేలాగున చేయవలసిందిగాను, ప్రభుత్వాన్ని హెచ్చరించుచున్నాం.

— కామ్రేడ్ మీరా

కంట్రోల్ డిపోలో బియ్యానికి కరువు

ఈ నెలలో 25 వ తేదీన బెజవాడలోనే జరిగిన విషయం యిది.

చవుక డిపోల కమిటీవద్ద ఫండు నిల్వ వుంది. బజారులో బియ్యం వున్నాయి. కాని బెజవాడ స్టేషన్ ప్రక్క రామగోపాలస్వామి సత్రం వద్ద యేర్పరచబడిన చవుక డిపోలో బియ్యం లేవన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు పని అయిన తరవాత కూలిడబ్బులతో బియ్యాన్ని కొనుక్కోటానికి మామూలుగా వచ్చే అయిదు, ఆరు వందల కూలి జనం వచ్చారు. కాని బియ్యం లేవు. 4 గంటలకు పైగా వేచియున్నా లాభంలేక గర్భిణి స్త్రీలతో సహా జనం అంతా బయలుదేరి కమిటీ సెక్రటరీ యింటికి (గవర్నరుపేటలో) వచ్చారు. సెక్రటరీగారికి జబ్బుగా వుందని. గుమాస్తా పొరపాటువల్ల బియ్యం డిపోకు చేరలేదని తెలిసింది. కాని దావాపు ప్రతిరోజూ యిలాగే జరుగుతుందని కూలీలంతా చెప్పారు.

చివరికి యెలానైతేనేం పెద్ద గడబిడమీద యింకో డిపోనుంచి తాత్కాలికంగా 10 బస్తాల బియ్యం పంపితే రాత్రి 9 గంటలకు కూలీలకు బియ్యం చేరినాయి.

కాని అసలు సమస్య అలాగేవుంది. చౌక డిపోలు సరిగా నిర్వహించబడుట లేదని స్పష్టముగా కనబడుతోంది. ఫలితం ఆకలి దండులు లేస్తున్నాయి.

బెజవాడ టౌనులో వున్న ప్రజలంతా కళ్ళు తెరిచి, ఇది సామాన్యమైన సంగతి కాదని వెంటనే తెలుసుకొని, పేద జనాని కంతకూ గింజల సప్లయి సరిగా జరిగే పద్ధతికి పూనుకొని, ఆహార సప్లయి కమిటీలో చేరాలి.

కూలీ ప్రాణం అంటే ఎంత నిర్లక్ష్యం!

కలిచేడులో దువ్వూరు నారాయణరెడ్డిగారి బాట సోధన అనే మైకగనిలో అచ్చి వెంకడు అను ఒక మైకాకూలి ఈ నెల 14 వ తేదీ సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు, 4 నిచ్చెన్లుగల సొరంగం దిగుచుండగా ఒకటిన్నర నిచ్చెన్లు దిగునప్పటికి కాలుజారి క్రిందపడి తీవ్రమైన గాయాలకు గురిఅయినాడు తలకు కణతకు బలమైన గాయాలు తగిలినవి గాయాలు తగలినవానిని వెలుపలకి తీసికొని వచ్చి గని మేనేజరు "మీరే ఏదో మందూ మాకు చూచుకోండి, పొండ"ని హాస్పిటల్ మాటే ఎత్తకుండా నిర్లక్ష్యంగా త్రోసిపుచ్చాడు. ఆ దెబ్బ తగిలిన వానికుటుంబీకులు తమ ఇంటికి తీసుకువెళ్ళినారు. మరుసటిదినం మధ్యాహ్నంలోగా ఆ కూలి ప్రాణాలు విడిచాడు. వానిమీద పూర్తిగా ఆధారపడ్డ భార్య, 4 గురు పిల్లలు, ఒక ముసలామె నిరాధారులై యున్నారు.

(6వ పేజీ తరువాయి) యివన్నీ కరువు సమస్యను తీర్చి, ప్రజలకు తిండినేకాదు, ఈ రోజు మన దేశరక్షణకు ప్రధాన సాధనమైన జాతీయైక్యతనుకూడా సమకూర్చుతాయి. ఆహార సమస్యద్వారా అన్ని మతాలవారూ, కులాలవారూ, జాతులూ ఐక్యమయి జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పరచుకొని, మన శత్రువులైన ఫాసిస్టులను, సామ్రాజ్య వాదులను హతమార్చగలుగుతాం. తిండికొరకు, జాతీయ ప్రభుత్వం కొరకు, దేశరక్షణకొరకు ఐక్యమయి ప్రజలందరమూ పోరాడుదాం!

(3 పేజీ తరువాయి)

అంతర్జాతీయంగా ;

—ఫాసిస్టు పెనుభూతాలకు పరాజయం ప్రారంభమయింది.

—సామ్రాజ్యవాదుల పంథా ఎప్పటికప్పుడు భగ్నమవుతోంది.

—ప్రజలశక్తి నానాటికి వృద్ధి అవుతోంది.

—అంతకంతకు సోవియట్ ప్రభుత్వమే పౌరవతో ముందడుగువేస్తూంది.

అంతర్జాతీయంగా మనపక్షానికే విజయం లభిస్తోంది, మన దేశ విషయంలోగూడా ఇదే జరుగుతోంది. క్రియారంగంలో ప్రవేశిస్తే మనకుగూడా విజయం లభించి తీరుతుంది.

ఎటుచూచినా సోవియట్ విజయాలే !

★

కామ్రేడ్
తుమ్మల వెంకటరామయ్య

మధ్యడాన్ ప్రదేశంనుండి సాగించిన సోవియట్ దాడి విజయవంతంగా ముందుకు సాగుతోంది. 20 వ తేదీనాటికి-అనగా దాడి సాగించిన 11 వ రోజుకు—56 వేలమంది జర్మనులు ఖైదీయారు 812 గ్రామాలకు విముక్తి గల్గించింది. రోజుకు సగటున 10 మైళ్ళ చొప్పున శీతాకాలంలో ముందుకు సాగుతోంది. అప్పుడే రోస్టావ్‌కు 70 మైళ్ళదూరంలోకి సోవియట్ సైన్యాలు వచ్చాయి. వొరోనెజ్—రోస్టావ్ రైల్వేమార్గంలో కలిసే మరో రైల్వేలోని కాట్స్యాన్స్కయా అనే రైలుస్టేషన్‌ను సోవియట్ సైన్యాలు పట్టుకొన్నాయి. జర్మన్లు హడావిడిగా వదలి పారిపోవడంవల్ల 300 విమానాలు ఒక విమానాశ్రయంలో దొరికాయి. రైల్వేస్టేషన్‌లో, సరుకులతో నిండిన 50 వేగన్లను కూడ వదలి, జర్మన్లు కాళ్ళకు బుద్ధి చెప్పారు.

మిల్లిరోవోను దాదాపు చుట్టుముట్టారు. మిల్లిరోవోకు క్రిందుగా 15 మైళ్ళ దూరంలో నున్న ఒక స్టేషనువద్ద, వొరోనెజ్-రోస్టావ్ రైనులో గండి కొట్టబడింది యుక్రైనులో సోవియటు సైన్యాలు కాలుపెట్టాయి. మధ్యడాన్ నుండి సాగించిన దాడి ఎంత తీవ్రతతో ప్రారంభమయిందో, ఈ కొంది రోజులలోనే జర్మనీ పొందిన నష్టాలవల్ల తెలుస్తుంది. డిశంబరు 16 నుంచి 25 వరకు—అనగా 10 రోజులలో—సోవియటు సైన్యాలు ఈ క్రిందివాటిని పట్టుకొన్నాయి.

272 టాంకులు, 1877 ఫిరంగులు, 64000 రైఫిల్సు. ఇంతేగాక, 107 విమానాలను, 113 టాంకులను నాశనం చేశాయి.

ఈదాడి, రోస్టావ్ ఆక్రమణకు దారితీస్తే.- ఇదివరలోనే చెప్పినట్లు—ఉత్తరకాకాసస్‌లోని జర్మను సైన్యాలకు తక్కిన సేనలతో సంబంధం తెగిపోతుంది. డాన్ మలుపులో స్టాలిన్‌గ్రాడ్ ముందు వలయంలో చిక్కిన జర్మను సైన్యాల అంత్యక్రియలు పూర్తి అవుతాయి.

ఈ విధంగా, జర్మనీ నష్టాలు రోజురోజుకూ మహా పర్వతంలాగా పెరిగిపోతున్నాయి. ఈ నూతన దాడిలోని విజయాలనుగురించి జర్మనీ మాట్లాడటంలేదు. పైగా జర్మను ప్రజల దృష్టిని మరల్చడానికి, డార్లాన్ హత్యపై, కేంద్రీకరించుతోంది.

ఒక నెల క్రితం హిట్లరు, "ఇదిగో స్టాలిన్ గ్రాడును పట్టుకొంటున్నాం", అన్నాడు. కాని జరిగినదేమిటి ?

లెఫ్టినెంట్ జనరల్ వాసిలిచూయికావ్ (స్టాలిన్‌గ్రాడ్ సంరక్షణలో పాల్గొన్న సైన్యాధిపతులలో ఒకడు) ఇలా అన్నాడు:- "స్టాలిన్‌గ్రాడ్‌ను ఎంత నష్టపడినాసరే పట్టుకోమని ఆజ్ఞ ఇస్తూ హిట్లరు ఉపన్యసించాడు. ఆ ఉపన్యాసం తర్వాత, మహా ఘోరాతిఘోర యుద్ధం జరిగింది దానితోపోల్చదగినయుద్ధం. విజంగా-నే నెన్నడూ చూడలేదు. ప్రపంచంలో ఇలాంటిది ఎక్కడా జరుగుతుందని నే నెన్నడూ భావించలేదు." "నాల్గునెలలుజరిగిన స్టాలిన్‌గ్రాడ్ యుద్ధం, ఈ యుద్ధంలో కల్లా అతిభీకరమైన, మహాకఠినమైన యుద్ధం. మాస్కో-లెనిన్‌గ్రాడ్, సెబాస్టపోల్ యుద్ధాలను దానితో పోల్చటానికి వీలులేదు జర్మన్లు 3 లక్షలమంది చనిపోవడమేగాక, వేసవికాలంలో వారు గడించిన ఫలితాలనన్నిటినీ వమ్ము జేసింది."

హెన్రీషాపిరో ఇలా వ్రాశాడు, "రష్యన్లు తిరుగు దాడులు ప్రారంభించిన ప్రథమదశలో (నవంబరు 19-29) మొత్తం 4 లక్షలమందిని జర్మన్లు కోల్పోయారు. (చనిపోయినవారు, ఖైదీలు.)

జర్మనీ, రష్యాలో తన శ్రేణిని నిలబెట్టుకొందామన్న ఆశలు భగ్నమయ్యాయి జర్మన్లు సిద్ధంగావుంచుకొన్న రక్షణలు భేదించబడుతున్నాయి. రష్యన్‌దాడులు ఎడతెగకుండా ముందుకు సాగుతున్నాయి.

ఈవారం, కాకాససులో మరొక క్రొత్తదాడి ప్రారంభమయింది. నాల్చిక్‌కు దక్షిణను డి 24 వ తేదీన ఈదాడిని సోవియటు సైన్యాలు ప్రారంభించాయి. 40 దినాలలో అప్పుడే, సోవియట్ నాలుగుదాడులు ప్రారంభించింది.

సోవియట్ సైన్యాల పురోగమనానికి జర్మనులు తీవ్ర ప్రతిఘటన ఇవ్వలేకపోవడం లేదు.

ప్రపంచ యుద్ధసమీక్ష

స్టాలిన్‌గ్రాడ్ ఫ్యాక్టరీ ప్రదేశంలో, రోజుకు కొన్ని ఇండ్లను మాత్రమే రెడ్‌ఆర్మీ వశం చేసుకోవలసి వస్తోంది. స్టాలిన్‌గ్రాడ్ ముందు డాన్‌మలుపులో వలయంలో చిక్కిన జర్మను సైన్యాలను తప్పించడానికి తీవ్ర ప్రతిఘటన చేసింది జర్మనీ. కోటెల్నికోవ్‌కు ఉత్తరంగా 7 డివిజన్లను కేంద్రీకరించింది. ఇందులో 3 టాంకు డివిజన్లు. డిశంబరు 12 వ తేదీన సాగించిన ఈ జర్మనుదాడి ప్రాథమిక విజయాలను పొందినా. సోవియటు సైన్యాలు తిరగగొట్టి, శత్రువును అలిసిపోయేటట్లు జేసి, తామే ముందుకు నడువ ప్రారంభించాయి. కొటెల్నికోవ్‌కు ఈశాన్యంగా (గతవారం "కొటెల్నికోవ్‌ను దాటి ఆగ్నేయంగా ఇంకా 50 మైళ్ళవరకో పోయి"....అను వాక్యం పొరబాటు "కొటెల్నికోవ్‌కు ఈశాన్యంగా నున్న రష్యన్ల అడ్డుకట్టను భేదించుకొని, వలయంలోని తమ జర్మన్లను రక్షించుకోవాలని జర్మనీ ఆశించింది." అని వుండాలి.) సాగించిన జర్మన్ల ప్రయత్నం వ్యర్థమవడమే గాక, రష్యన్లు కొటెల్నికోవ్‌ను సమీపించారు ఇంతేగాక ఇపుడు మిల్లిరోవోకు ఆగ్నేయంగా 65 మైళ్ళదూరంలో వున్న కాట్సిన్‌స్కయా సోవియటు వశమవడంచేత, కొటెల్నికోవ్‌కు ఈశాన్యాన ఉన్న జర్మను సహాయసేనలకు ప్రమాదం హెచ్చింది.

ఇంకా, అసలు శీతాకాలం రానేలేదు అప్పుడే అన్ని రంగాలలోను జర్మనీ చావుదెబ్బకొట్టుకొంది స్టాలిన్‌గ్రాడ్ రంగంలో ఒక సైన్యాధిపతి యయిన క్రిస్టియంకోవ్ చెప్పినట్లు, శీతాకాలం బాగా ప్రవేశించిన పిదప, జర్మన్ల స్థితి మరింత అధ్వాన్నమవుతుంది. మరికొన్ని రంగాలలోకూడ, సోవియటు క్రొత్తదాడులు ప్రారంభింపవచ్చు, గత శీతాకాలంవలె, హిట్లరు తిరిగి కోలుకోవడం అనేది ఉండదు. స్టాలిన్‌గ్రాడ్ ముట్టడి పూర్తిగా రద్దయిందంటే, అదే, హిట్లరు అంతిమ పరాజయానికి ప్రారంభం అన్నమాట.

ఆఫ్రికా

ఆఫ్రికా యుద్ధరంగంలో చెప్పుకోదగ్గ విశేషాలు లేవు. రోమెలు ఇంకా తిరోగమించుతూనే వున్నాడు. సర్టీకి పశ్చిమంగా, బ్రిటిషు అష్టమ సైన్యం పురోగమించు తున్నది. బిజర్టా, ట్యూనిస్ ప్రదేశాలకి, జర్మనులు అదనము సైనిక సహాయం, సాధనసంపత్తిపంపుతున్నారని, జిబ్రాల్టరువద్ద ఇరువదిలు నౌకలను కేంద్రీకరించుతున్నారని. సిసిలీ సార్డీనియా, కార్సికా, రేవులలో 180 ఫ్రెంచినౌకలు కేంద్రీకరింపబడినవనీ వార్త. మెడిటరేనియన్‌లో గొప్ప నౌకా యుద్ధానికి తలపడుతున్నారని దానివల్ల స్పష్టమౌతుంది.

ఇక రాజకీయరంగం. డార్లాన్ హత్యచేయబడ్డాడు జనరల్ జీరో ఆతనిస్థానే నియమింపబడ్డాడు. దీనికి ఫ్రీఫ్రెంచిముఠా సమ్మతి తెలియజేస్తోంది. జనరల్ జీరో నియామకం, ప్రజాందోళనచే సామ్రాజ్యవాదులు క్రిందికి దిగవలసివచ్చిందని తెలియజేస్తుంది. జనరల్ జీరో నియామకతో సంతృప్తిపడక, బ్రిటిషు అమెరికా ప్రజలు, ఫ్రెంచి వలసరాజ్య ప్రజల భవిష్యత్తును గురించి ఆలోచించాలి వారికి విముక్తి గల్గించి, తద్వారా ఫ్రెంచి స్వాతంత్ర్యానికి దారితీయాలి. "ఒకటే ప్రథానం, అది పారిస్సు—ఫ్రెంచి సామ్రాజ్యమూ" - ఇలాంటి ధోరణి జీరో మానివేసి, ఫ్రెంచి వలసప్రజా విముక్తికి పాటుబడాలి.

బర్మా

దక్షిణపసిఫిక్‌లో చెప్పదగిన మార్పు లేమీ లేవు. అక్యాబ్‌ను లక్ష్యంగా పెట్టుకొని, బర్మాలో బ్రిటిషుసైన్యాలు ముందుకు కదిలిన మాట నిజమే. కాని, కొందరు చైనాప్రముఖులు చెప్పినట్లు, "బర్మారోడ్డును తిరిగి చేపట్టడానికి తగిన సాధనసంపత్తిగాని, విమానసహాయం గాని, మిత్రమండలికి ఇక్కడలేదు." డైలీటెలిగ్రాఫ్ చెప్పినట్లు, "అక్యాబ్ ఆక్రమణ బర్మాపై ఆధిపత్యాన్ని ఈయజాలదు" చైనా ప్రముఖులు చెబుతున్నట్లు ఒకవేళ అక్యాబ్ ఆక్రమణ జరిగినా, అది నేడు దినదినమూ బాంబులదాడికి గురి అవుతున్న కలకత్తాకు కొంత భద్రత నీయగలదు అక్యాబ్‌ను విమాన ఆశ్రయంగా చేసికొని, ఇండియాపైకి సన్నాహాలు చేస్తున్న శత్రువునుండి కాపాడుకొనడానికి ఉపయోగపడుతుంది.

"నిజమైన యుద్ధం ఇప్పుడే ప్రారంభమయింది" అంటూ టోజో గావించినహెచ్చరిక, కలకత్తా చిటగాంగ్‌లపై నిరంతరదాడి, మన దేశానికి ప్రమాదాన్ని మరింత హెచ్చవుతోందని స్పష్టపరుస్తున్నాయి మనకర్తవ్యం ఇనుమడింపతోంది.

మాతృదేశ రక్షణకు దేశభక్తులంతా ఐక్యమయి, జాతీయప్రభుత్వాన్ని సాధించు జవలసిన బాధ్యత మరింత హెచ్చింది

బెంగాల్ తుపాన్ బాధితులకు సహాయం

గుంటూరు పట్టణ విద్యార్థిసంఘం పట్టణ కమ్యూనిస్టు కమిటీల ఆధ్వర్యాన పట్టణంలోని వకీళ్లు డాక్టర్లు కాలేజీ ప్రొఫసర్లు, పెద్దపెద్ద షాహుకార్లు తదితర ప్రజాసంస్థలనుండి ఒక్కొక్కరు గాగల మొత్తం 23 సభ్యులతో ఒక సంఘం బెంగాలు తుపానుబాధితుల సహాయార్థము గత నెల 25 వ తేదీన ఏర్పాటు చేయబడినది విద్యార్థిసంఘము తరపున 10 జట్లు కమ్యూనిస్టు కమిటీ తరఫున 1 జట్టు మహిళాసంఘం తరఫున ఒక జట్టు పట్టణంలో ధనము, బట్టలు ధాన్యము వసూలు చేసిరి. ఇంతవరకు 150 రుపాయలు కలకత్తాలో ఏర్పడిన పీపుల్సు రిలీఫ్ కమిటీకి పంపబడినది. 3 గోనులు 67 బట్టలు కూడ పంపబడినవి

స్వీకారం

1 లెనిన్ జండాక్రింద 0-3-0
2 రెడ్‌ఆర్మీ 0-4-0
(విశ్వసాహిత్యమాల, ముంగండ)
3 విప్లవజ్వాల
4 సోవియట్ వీరవనితలు

అనువాదం :
చలసాని నిర్మలకుమారిరాయ్

Published by Katragadda Rajagopala Rao, and Printed by The Popular Printers, Governorpet, Bezwada.

END OF ISSUE